మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
05-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 185
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, శనివారం, తిథి : చవితి ఉ.09.40 వరకు, నక్షత్రం: ఉత్తరాభాద్ర, తె :04.44 వరకు, వర్జ్యం: మ.02.19-03.50 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.42-08.33 వరకు, రాహుకాలం: ఉ.09.11-10.46 వరకు

అకస్మిక వరద.. నలుగురి మృతి

కేదార్‌నాథ్ యాత్రకు బ్రేక్

రుద్రప్రయాగ, ఆగస్టు 4 : ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్ సమీపంలో దాట్‌పులియా వద్ద ఆకస్మిక వరదతో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. 9 మంది గల్లంతయ్యారు. మూడు దుకాణాలు వరద నీటిలో కొట్టుకు పోయాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్షధార జలపాతమార్గంలో పెద్ద ..మిగతా 2లో

రాహుల్‌కు సుప్రీంలో ఊరట

సుప్రీం తీర్పుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

ఇండియా ఐడియాలజీని రక్షించడమే లక్ష్యం

నా దారి రహదారి అంటూ రాహుల్ ట్వీట్

న్యూఢిల్లీ, ఆగస్టు 4 : పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి భారీ ఊరట లభించింది. ఆయన దోషి అని సూరత్ కోర్టు ఇచ్చిన ..మిగతా 2లో

బిల్లుకు బ్రేక్?

టీఎస్ఆర్టీసీ బిల్లు వ్యవహారం
గవర్నర్, గవర్నమెంట్
మధ్య మరోసారి వివాదం

గవర్నర్ వద్దే ఆర్టీసీ విలీనం బిల్లు

ఆమోదం తెలిపితేనే ముందుకు వెళ్లే ఛాన్స్

అసెంబ్లీలో బిల్లు పెట్టాలంటే అనుమతి తప్పనిసరి

ఆర్టీసీ విలీనం బిల్లు అనుమతికి సమయం కావాలి: గవర్నర్

గవర్నర్ తీరుతో ఆర్టీసీ కార్మికుల్లో ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 4 (మనం న్యూస్):

అసెంబ్లీలో ఆర్టీసీ విలీనం బిల్‌పై సస్పెన్స్ కొనసాగుతోంది. మనీ బిల్ కావడంతో.. గవర్నర్ ఆమోదానికి పంపించింది సర్కార్. బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపలేదు. దీంతో ప్రభుత్వం గవర్నర్ మధ్య మరోమారు వివాదం చెలరేగే అశాకం ఉంది. బిల్లు ఆమోదం కోసం తెలంగాణ అసెంబ్లీ ఎదురుచూస్తోంది. న్యాయసలహా తీసుకొని సమస్యలు రాకుండా చూసుకునేందుకు ఆర్టీసీ విలీనం బిల్లు అనుమతికి సమయం కావాలని గవర్నర్ తమిళిసై అన్నట్లు సమాచారం. కావాలనే గవర్నర్ ఈ బిల్లుపై స్పందించలేదన్న విమర్శలపై ఆమె స్పందించారు. తనకు బిల్లు మొన్న మధ్యాహ్నం అందిందని.. కొంత సమయం అవసరమని ఆమె స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలను శనివారంతో ముగించాలని సర్కార్ చూస్తోంది. ఆర్టీసీ విలీన బిల్‌ను శుక్రవారం కానీ శనివారం గానీ వస్తే.. ఆదివారం రోజు కూడా సభ నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఒక వేళ గవర్నర్ శనివారం వరకు ఆమోదించక పోతే ప్రభుత్వం ఏం చేస్తుందనే ఆసక్తిగా మారింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఇటీవల రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ఆసంస్థలో పనిచేస్తున్న 43 373 మంది ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు. టీఎస్ఆర్టీసీ బిల్లు వ్యవహారం గవర్నర్, గవర్నమెంట్ మధ్య మరోసారి వివాదం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో కీలకమైన బిల్లులు ఆమోదించుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్న టైంలో కొన్నింటికి గవర్నర్ నుంచి ఆమోదం లభించకపోవడంతో వివాదానికి కారణవుతోంది. టెక్నికల్‌గా ఇది ఆర్థిక బిల్లు అయినందున ముందు గవర్నర్ ..మిగతా 2లో

'సిటీ సెంటర్స్'గా స్టేషన్ల అభివృద్ధి

508 రైల్వేస్టేషన్ల ఆధునికరణ పనులకు ప్రధాని మోడీ శంకుస్థాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 4 : రేపు ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని 508 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టునున్నారు. రూ.24,470 కోట్ల వ్యయంతో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద కేంద్రం ఈ పనులకు చేపడుతోంది. నగరానికి ఇరువైపులా సరైన అనుసంధానం వుండేలా 'సిటీ సెంటర్స్'గా స్టేషన్లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అంతేకాకుండా రైల్వేస్టేషన్ చుట్టూ నగరం లేదా పట్టణ అభివృద్ధి కేంద్రీకృతమై వుండేలా ఈ నిర్మాణాలను చేపట్టనున్నారు. స్థానిక సంస్కృతి, వారసత్వం, వాస్తుకు ప్రాధాన్యత నిచ్చేలా స్టేషన్ భవనం రూపకల్పన చేయనున్నారు. మరోవైపు ఈ 508 స్టేషన్లు దేశంలోని 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కలిగి ఉన్నాయి. వీటిలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్లలో 55, బీహార్‌లో 49, మహారాష్ట్రలో 44, పశ్చిమ బెంగాల్లో 37, మధ్యప్రదేశ్‌లో 34, అస్సాంలో 32, ఒడిశాలో 25, పంజాబ్‌లో 22 ఉండగా.. గుజరాత్, తెలంగాణలో 21 ..మిగతా 2లో

రామమందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు

అతిథిగా ప్రధాని నరేంద్రమోదీ!

లఖ్‌నవూ, ఆగస్టు 4 : అయోధ్యలో నిర్మితమవుతున్న రామమందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభోత్సవం జరగనుందని రామమందిరం ట్రస్టు సభ్యులు వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీని ఈ వేడుకకు ఆహ్వానించనున్నారు. 'రామజన్మ భూమి ప్రారంభోత్సవం వచ్చే ఏడాది ..మిగతా 2లో

వాగ్వాదాల వరద!

అసెంబ్లీలో వాడివేడి

నష్టం అంచనాలపై సభలో రగడ

కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్ధం

కాంగ్రెస్ నేతల ప్రసంగాలను అడ్డుకున్న మంత్రులు

15 లక్షల ఎకరాల్లో నష్టానికి రూ.500 కోట్లా?: కాంగ్రెస్

అంచనాలు పూర్తికాకుండానే ఆరోపణలా?: బీఆర్ఎస్

రుణమాఫీ ప్రకటనతో కాంగ్రెస్ ఫ్యూజులు ఎగిరిపోయాయి: కేటీఆర్

ఉచిత విద్యుత్, చెక్‌డ్యాంలు వద్దనేది కాంగ్రెస్ విధానమా?: హరీష్‌రావు

ప్రభుత్వ సమాధానంపై నిరసనగా కాంగ్రెస్ వాకౌట్

2

ఆర్డీవో వ్యవస్థ రద్దు!

కేసీఆర్ సర్కార్ సంచలన నిర్ణయం..

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నియమించే యోచనలో ప్రభుత్వం

హైదరాబాద్, ఆగస్టు 4 (మనం న్యూస్): తెలంగాణలో కేసీఆర్ సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. తెలంగాణలో ఆర్డీవో(రెవెన్యూ డివిజన్ ఆఫీసర్స్) వ్యవస్థను రద్దు చేయబోతున్నట్టు తెలుస్తోంది. అయితే, తర్వాత వీరికి ఎలాంటి బాధ్యతలు అప్పగించబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. వివరాల ప్రకారం.. తెలంగాణలో త్వరలో ఆర్డీవో వ్యవస్థను రద్దు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. రెవెన్యూ వ్యవస్థలో కీలకమైన రెవెన్యూ డివిజన్ అధికారి పోస్ట్ కాలగర్భంలో కలిసిపోనుంది. ఇప్పటికే వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వం.. తాజాగా రెవెన్యూ డివిజన్ వ్యవస్థను రద్దు చేసే యోచనలో ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 74 రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. ఇటీవల కొంత మందికి ప్రమోషన్ల కూడా ఇచ్చారు. దాదాపు 90 మంది వరకు ఆర్డీవోలు పనిచేస్తున్నారు. వీరందరికి కొత్త పోస్టులు ఇవ్వాలని ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోంది. త్వరలో ఆర్డీవో వ్యవస్థను తీసివేసి వీరిని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ..మిగతా 2లో

కొత్త జిల్లాలకు కేబినెట్ ఆమోదం

19 కొత్త జిల్లాలు, మూడు డివిజన్లకు రాజస్థాన్ కేబినెట్ ఆమోదం

జైపూర్, ఆగస్టు 4 : రాజస్థాన్ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా 19 జిల్లాలు, మూడు డివిజన్ల ఏర్పాటుపై ఉన్నత స్థాయి కమిటీ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. దీంతో రాజస్థాన్‌లో మొత్తం జిల్లాల సంఖ్య 50కి చేరుతుందని అదనపు చీఫ్ సెక్రటరీ (రెవెన్యూ) అపర్ణా అరోడా తెలిపారు. కొత్త జిల్లాలను త్వరలోనే నోటిఫై చేయనున్నట్టు ..మిగతా 2లో

బండికి కొత్త బాధ్యతలు

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్ బాధ్యతలు

ఇంత పెద్ద బాధ్యతను నాకు అప్పగించినందుకు మోడీ, అమిత్ షా, నడ్డలకి హృదయ పూర్వక కృతజ్ఞతలు

బండి సంజయ్‌కు బీజేపీ కార్యకర్తలు, నేతలు ఘన స్వాగతం

గోల్కొండ ఖిల్లా మీద కాషాయ జండా ఎగురవేద్దాం : బండి

2

బీజేపీ కుట్రలు చిత్తయ్యాయి

2

రాహుల్‌కు సుప్రీంలో ఊరట

న్యాయం గెలిచిందని... ప్రజల్లో చట్టం, న్యాయం పట్ల మళ్లీ విశ్వాసం పెరిగింది : టీపీసీసీ చీఫ్ రేవంత్

ప్రధాని మోదీతో ఎంపీ కోమటిరెడ్డి భేటీ

యూనివర్శిటీలకు హోదా లేకున్న లక్షల్లో ఫీజులు వసూలు

వెంటనే ఈడీ, సీబీఐలతో ఫిర్యాదు చేయించాలి: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2



నేడు చంద్రుడి కక్ష్యలోకి!

చందమామకు చేరువగా చంద్రయాన్-3

మూడింట రెండొంతుల ప్రయాణం పూర్తి.. 'ఇస్రో' వెల్లడి

బెంగళూరు, ఆగస్టు 4 : చంద్రుడిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన చంద్రయాన్-3 మిషన్.. మరో కీలక ఘట్టానికి చేరువైంది. ఇప్పటికే భూమి చుట్టూ కక్ష్యలను పూర్తిచేసుకుని జాబిల్లివైపు దూసుకెళ్తోన్న ఈ వ్యోమనౌక.. నేడు చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించనుంది. 'చంద్రయాన్-3'ని చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశపెట్టే ప్రక్రియను ఇస్రో శాస్త్రవేత్తలు ఈ నెల 5న (నేడు) రాత్రి 7 గంటల సమయంలో చేపట్టనున్నారు. మరోవైపు.. ఈ వ్యోమనౌక తన ప్రయాణంలో ఇప్పటివరకు మూడింట రెండొంతులు పూర్తి ..మిగతా 2లో

వీఆర్ఏల సర్దుబాటు కోసం కొత్తపోస్టులు

- వివిధ శాఖల్లో కొత్తగా 14,954 పోస్టులు

హైదరాబాద్, ఆగస్టు 4 (మనం న్యూస్): రాష్ట్రంలోని వీఆర్ఏల సర్దుబాటు కోసం కేసీఆర్ సర్కార్ మార్గం సుగమం చేసింది. వివిధ శాఖల్లో కొత్తగా 14,954 పోస్టులను ప్రభుత్వం ..మిగతా 2లో

మంచిమాట

మనిషి నోటిని రెండుచోట్లా అదుపులో పెట్టుకోవాలి
ఒకటి తినే చోట ఇంకొకటి
మాట్లాడే చోట ఒక్కటి
ఆరోగ్యాన్ని కాపాడుతుంది
మరొకటి బంధాల్ని
కాపాడుతుంది.

శుభోదయం

అకస్మిక వరద.. నలుగురి మృతి

(మొదటిపేజీ తరువాయి)

మొత్తంలో వరద నీరు ప్రవహించడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. గల్లంతైన వారి ఆచూకీ కోసం అత్యవసర విపత్తు దళాలు గాలిస్తున్నాయి. సీఎం పుష్కర్ సింగ్ ధామి సెక్రటేరియేట్‌లోని విపత్తు నిర్వహణ కంట్రోల్ రూంకు చేరుకొని పరిస్థితిపై ఆరా తీశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. నదీ ప్రవాహాలు, కొండచరియలు విరిగిపడే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అవసరమైతే వాళ్లను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

విరిగిపడిన కొండ చరియలు

మరో ఘటనలో.. కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రానికి వెళ్లే మార్గంలో గౌరీకుండ్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 19 మంది గల్లంతయ్యారు. భారీ శకలాలు కొండ దిగువన ఉన్న దుకాణాలపై పడటంతో అవి మందాకిని నదిలోకి పడ్డాయి. అక్కడ ఉన్నవారంతా నదిలో పడిపోయారు. అయితే, వీళ్లంతా నదీ ప్రవాహంలో కొట్టుకుపోయారా? శిథిలాల కిందే చిక్కుకున్నారా? అనే దానిపై అధికారులు స్పష్టత ఇవ్వలేదు. తాజా పరిస్థితుల నేపథ్యంలో కేదార్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటికే ఆ మార్గంలో వెళ్తున్న వారిని వెనక్కి రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ సంఘటన స్థలికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

రామమందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

జనవరి మూడో వారంలో నిర్వహిస్తాం. జనవరి 21 నుంచి 23 వరకు కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రధాని నరేంద్రమోదీని ప్రారంభో త్సవానికి ఆహ్వానిస్తాం. సాధువులు, ప్రముఖులను సైతం ఈ వేడుకకు ఆహ్వానిస్తామని' రామమందిర ట్రస్టు కార్యదర్శి చంపత్ రాయ్ పేర్కొన్నారు. ఆలయ ప్రారంభోత్సవంలోని ప్రధాన ఘట్టాన్ని రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తామన్నారు. వివిధ పార్టీల రాజకీయ నేతలను ఆహ్వానిస్తామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఎలాంటి వేదిక, బహిరంగ సభ ఉండబోదని స్పష్టం చేశారు. ఈ వేడుకకు 136 సనాతన సంప్రదాయాలకు చెందిన 25వేల మంది హిందూ మత పెద్దలను ఆహ్వానించాలని యోచిస్తున్నట్లు రాయ్ తెలిపారు. ఆ జాబితా సిద్ధమైన తరువాత ట్రస్టు అధ్యక్షుడు మహంత్ నిత్య గోపాల్దాస్ సంతకంతో వారికి ఆహ్వాన పత్రాలు పంపిస్తామన్నారు. వచ్చిన సాధువులకు మఠాల్లో ఆతిథ్యం ఇస్తామని చెప్పారు. 10వేల మంది సాధువులు ఆలయ పరిసరాల లోపల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు.

కొత్త జిల్లాలకు కేబినెట్ ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయంతో జైపూర్ జిల్లా జైపూర్, జైపూర్ రూరల్గా; అలాగే, జోధ్‌పూర్ జిల్లా జోధ్‌పూర్, జోధ్‌పూర్ రూరల్ జిల్లాలుగా ఏర్పాటు కానున్నాయి. అలాగే, కొత్తగా బన్సవారా, పాలి, సికర్లను డివిజన్లుగా ఏర్పాటు చేయడంతో మొత్తం డివిజన్ల సంఖ్య 10కి చేరింది. రాష్ట్రంలో కొత్తగా 19 జిల్లాలు, మూడు రెవెన్యూ డివిజన్లను ఏర్పాటుపై రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ మార్చి నెలలోనే అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. దీనిపై అధ్యయనానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ తాజాగా ఇచ్చిన నివేదికపై చర్చించిన మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. కేబినెట్ భేటీ అనంతరం సీఎం గహ్లోత్ మీడియాతో మాట్లాడారు. కొత్త జిల్లాల ఇంఛార్జి మంత్రులు ఆగస్టు 7న అధికారికంగా ప్రారంభిస్తారని తెలిపారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో పరిపాలన మెరుగుపడటంతో పాటు వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రాలకు వెళ్లే ప్రజలకు ఉపశమనం కలుగుతుందన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా ఇది రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న మరో అడుగన్నారు. అలాగే, ఉన్నత స్థాయి కమిటీ గడువును మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్టు ప్రకటించిన సీఎం.. ప్రజలు తమ సలహాలు, సూచనల్ని ఆ కమిటీకి పంపించవచ్చని తెలిపారు.

రాహుల్‌కు సుప్రీంలో ఊరట

(మొదటిపేజీ తరువాయి)

తీర్పును సుప్రీంకోర్టు నిలిపివేసింది. తన దారిలో అడ్డం కులు ఏమొచ్చినా.. తన కర్తవ్యం ఎప్పటికీ మారదని, ఇండియా ఐడియా లజీని రక్షించడమే తన ధ్యేయమని ట్విటర్ వేదికగా రాహుల్ చెప్పుకొచ్చారు. మరోవైపు.. సుప్రీంకోర్టు తీర్పుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. ఈ కేసులో సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది కాబట్టి.. రాహుల్‌పై ఎంపీగా పడిన అనర్హత వేటు తొలగిపోయే అవకాశం ఉంది. ఒకవేళ ఈ వేటు వెంటనే తొలగిపోతే.. ఈ వర్షాకాలం పార్లమెంట్ సమావేశాల్లోనే రాహుల్ పాల్గొనే అవకాశం ఉంది. కాగా.. 2019లో కర్ణాటకలో జరిగిన ఒక ఎన్నికల సభలో మోదీ ఇంటిపేరుపై రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'దొంగలందరి ఇంటి పేరు మోదీ ఎలా అవుతోంది?' అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై పూర్ణేశ్ మోదీ అనే వ్యక్తి పరువు నష్టం దావా వేశారు. దీనిని విచారించిన సూరత్ కోర్టు.. రాహుల్‌ని దోషిగా తేలుస్తూ, రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఫలితంగా.. ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద రాహుల్‌పై అనర్హత వేటు పడగా, ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయారు. అప్పుడు రాహుల్ తనకు విధించిన శిక్షపై స్టే విధించాలని కోరగా.. గుజరాత్ హైకోర్టు దాన్ని కొట్టివేసింది. దీన్ని సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఆశ్రయించారు. ఈ క్రమంలో.. ఈ కేసుని సుప్రీం విచారించి, వాదోపవాదనల అనంతరం రాహుల్ గాంధీకి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. రెండేళ్ల జైలుశిక్షపై స్టే విధించింది. పరువు నష్టం దావా కేసులో రాహుల్ గాంధీకి ఊరటనిచ్చింది. సత్యమే గెలిచింది అంటూ రాహుల్‌కి మద్దతుగా ట్వీట్‌లు చేస్తున్నారు కాంగ్రెస్ సీనియర్ నేతలు. ఈ తీర్పు రాహుల్ స్పందించారు. ఆసక్తికర ట్వీట్ చేశారు. తన దారిలో ఏది అడ్డొచ్చినా పట్టించుకోనని తేల్చి చెప్పారు. 'నా దారిలో ఏదైనా రానివ్వండి. నా విధి మాత్రం ఒక్కటే. ఇండియాను రక్షించడం. ఆ ఐడియాలజీని కాపాడడం' అంటూ ట్వీట్ చేశారు.

నేడు చంద్రుడి కక్ష్యలోకి!

(మొదటిపేజీ తరువాయి)

చేసుకున్నట్లు 'ఇస్రో' వె ల్లడించింది. 'చంద్రయాన్-3'ని జులై 14న ఎల్వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా విజయవంతంగా భూకక్ష్యలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. మరుసటిరోజు తొలిసారిగా దీని కక్ష్యను పెంచారు. ఇలా 18 రోజుల వ్యవధిలో దశలవారీగా అయిదు సార్లు కక్ష్యను పెంచారు. అయిదో భూకక్ష్య పూర్తయిన అనంతరం.. ఆగస్టు 1న 'ట్రాన్స్ లూనార్ కక్ష్య'లోకి విజయవంతంగా ప్రవేశపెట్టారు. దీంతో ఆ వ్యోమనౌక ప్రస్తుతం చంద్రుడి దిశగా ప్రయాణిస్తోంది. ఈ క్రమంలోనే శనివారం చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించనుంది. అనుకున్నట్లుగానే అంతా సజావుగా సాగితే ఆగస్టు 23న సాయంత్రం చంద్రుడిపై ల్యాండర్ అడుగుపెట్టనుంది.

వాగ్వాదాల 'వరద'!

బాధితులకు సాయం అందించండి: శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఆగస్టు 4 (మనం న్యూస్): భారీ వర్షాలు-నష్టాలు -ప్రభుత్వ సాయంపై శుక్రవారం శాసనసభలో జరిగిన చర్చ బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదానికి దారితీసింది. నష్టాల అంచనాలు, చెక్డ్యాంల నిర్మాణం తీరుపై ఇటు మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ప్రశాంత్‌రె డ్డి.. అటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఉపనేత శ్రీధర్‌బాబుల మధ్య మాటలయుద్ధం సాగింది. రాష్ట్రంలో రుణమాఫీ ప్రకటన చేయగానే కాంగ్రెస్ పార్టీ ప్యూజులు ఎగిరిపోయాయని పురపాలక, ఐటీ శాఖల మంత్రి కేటీ రామారావు అన్నారు. 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని.. ఎకరానికి రూ.10 వేల సాయం అందించినా రూ.1500 కోట్లు పంట సాయానికే కావాల్సి ఉంటుందని, ప్రభుత్వం రూ.500 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించిందని శ్రీధర్‌బాబు చేసిన వ్యాఖ్యలపై మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

మీరా.. రైతుల గురించి మాట్లాడేది?

రుణమాఫీ అమలు ప్రకటన చేయగానే కాంగ్రెస్ వాళ్ల ప్యూజులు ఎగిరిపోయాయని మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ చాలన్నవారు.. రైతుల గురించి మాట్లాడతారా అని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ రెండుసార్లు రుణమాఫీ చేసి.. రూ.73 వేల కోట్ల రైతుబంధు డబ్బులిచ్చారని అన్నారు. రైతుబీమా తెలంగాణలో తప్ప దేశంలో ఎక్కడా అమలు కావడంలేదన్నారు. అంచనాలు పూర్తికాకుండానే వరద నష్టం లెక్కలెలా చెబుతారని ప్రశ్నించారు. వరి పంటలో రెండు రోజులు నీళ్లున్నా నష్టం జరగదని, సోయా, పత్తి చేలల్లో నీళ్లుంటే నష్టం జరుగుతుందన్నారు.

ఇవేవీ పట్టించుకోకుండా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందంటూ మాట్లాడటమేమిటని ప్రశ్నించారు. రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందని పీసీసీ అధ్యక్షుడు బహిరంగంగానే వ్యాఖ్యానించారని అన్నారు. 'గతలో ఆరుగంటలే కరెంటు ఇచ్చి రైతుల్ని చావగొట్టాం, అవకాశం ఇస్తే మూడుగంటల కరెంట్ ఇస్తాం, 24 గంటల కరెంటు ఇచ్చే ప్రసక్తేలేద'ని పీసీసీ అధ్యక్షుడు కెమెరాల ముందే చెప్పారని.. ఇది వాళ్ల పార్టీ విధానమా అనేది చెప్పాలని డిమాండ్ చేశారు. ధరణిని రద్దు చేసి మళ్లీ దళారీ ప్రభుత్వం తెస్తారా? అని ప్రశ్నించారు.

కరెంటు అంశాన్ని ప్రత్యేకంగా చర్చిద్దాం: భట్టి

వ్యవసాయానికి మూడుగంటల కరెంటు చాలని పీసీసీ అధ్యక్షుడు అనలేదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఖండించారు. ఉచిత కరెంట్ ఎవరు తీసుకువచ్చారు అనే అంశం సహా అన్ని విషయాలను ప్రత్యేకంగా చర్చిద్దామని సూచించారు. వరద ముంపును దృష్టిలో ఉంచుకుని చెక్డ్యాంల నిర్మాణం శాస్త్రీయంగా ఉందో లేదో పరిశీలించాలని శ్రీధర్బాబు సూచిస్తే మంత్రులు ఇలా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని అన్నారు.

ఉచితవిద్యుత్, ధరణివద్దా? హరీష్‌రావు

చెక్‌డ్యాంలు నిర్మించవద్దనేది కాంగ్రెస్ విధానమా? అని మంత్రి టి.హరీష్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల్లో ఒకరు ధరణి వద్దంటారు, మరొకరేమో రైతులకు 24 గంటల కరెంట్ వద్దంటారు, ఇంకొకరేమో చెక్డ్యాంలు వద్దంటారు ఇదేం పద్ధతి అని ప్రశ్నించారు. పంటల నష్టంపై నిరాధారమైన మాటలతో ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే ప్రయత్నం సరికాదని ఆర్అండ్బీశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఇలాగే మాట్లాడితే కాంగ్రెస్ పార్టీకి ఉన్న నలుగురు సభ్యుల బలాన్ని కూడా కోల్పోతారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. అత్యధిక వర్షపాతంతోనే తీవ్రనష్టం జరిగిందని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సత్వరం బాధితులకు అండగా నిలిచినట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోనే 132 చెరువులు దెబ్బతిన్నాయన్నారు. రోడ్లు, ఇళ్లు ధ్వంసమయ్యాయన్నారు.

ముఖ్యమంత్రి లేరంటూ కాంగ్రెస్ వాకౌట్

శాసనసభ సమావేశాల్లో రెండో రోజు కాంగ్రెస్ వాకౌట్ చేసింది. 'రాష్ట్రంలో అతివృష్టి వల్ల సంభవించిన పరిణామాలు.. ప్రభుత్వం తీసుకున్న చర్యలు' అంశంపై లఘుచర్చ సందర్భంగా ఈ పరిణామం చోటుచేసుకొంది. ఈ అంశంపై భట్టి మాట్లాడుతూ.. ఇళ్లు, పంటలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరద నష్టం పెరగడం వెనక ప్రభుత్వ తప్పిదమూ ఉందన్నారు. ఈ క్రమంలో మంత్రి ప్రశాంత్రెడ్డితోపాటు బాల్క సుమన్ అడ్డు తగిలారు. ప్రసంగం కొనసాగించిన భట్టి.. కీలకచర్చ సమయంలో సభానాయకుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ సభలో లేనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామంటూ.. శ్రీధర్‌బాబు, సీతక్కతో కలిసి బయటికి వెళ్లిపోయారు. అనంతరం ప్రశాంత్రెడ్డి మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ పాలనలో వరదలొచ్చినప్పుడు ఇవ్వని పరిహారాన్ని కేసీఆర్ వచ్చాక ఇచ్చారని పేర్కొన్నారు. అది బయటపడుతుందనే వాకౌట్ పేరిట బయటికి వెళ్లారని ఎద్దేవా చేశారు. అతివృష్టి కారణంగా మృతిచెందిన పశువులు, దెబ్బతిన్న షాపులకు సంబంధించిన పరిహారంపై ముఖ్యమంత్రి త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. చెక్డ్యాంల నిర్మాణం అశాస్త్రీయంగా లేదని.. వరద ఉద్ధృతి అధికం కావడంతోనే ఇబ్బందులు తలెత్తాయన్నారు. అవసరమైన చోట రక్షణగోడల నిర్మాణంపై పునరాలోచిస్తామని స్పష్టం చేశారు.

బాధితులకు తక్షణమే పరిహారం ప్రకటించండి: సీతక్క

అంతకుముందు చర్చలో ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో మరణించిన కుటుంబాలకు తక్షణమే పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొండాయి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు వరదల్లో కొట్టుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పశుసంపద, పంట, ఇళ్లు, చిరుదుకాణాలకు వాటిల్లిన నష్టంపై పరిహారం ఇవ్వాలని కోరారు. ఇప్పటికీ బాధితులు పునరావాస కేంద్రాల్లో ఉన్నారని.. దెబ్బతిన్న ఇళ్లలోకి వెళితే పాములు, తేళ్లు కరుస్తున్నాయన్నారు. గోదావరి, జంపన్నవాగు వరదల్లో నష్టపోయిన బాధిత కుటుంబాలను లోతట్టు ప్రాంతాల నుంచి ఎత్తయిన ప్రదేశాలకు తరలించి ఆశ్రయం కల్పించే విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

బిల్లుకు బ్రేక్?

(మొదటిపేజీ తరువాయి)

పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే ఇప్పుడు ఈ బిల్లు అనుమతి కోసం గవర్నర్ తమిళిసై వద్దకు పంపించి ప్రభుత్వం. ఈ సమావేశాల్లో కచ్చితంగా ఆర్టీసీ విలీనం బిల్లును ఆమోదించుకోవాలని భావిస్తోంది ప్రభుత్వం. శాసన సభ వర్షాకాల సమావేశాలను మూడు రోజుల్లో ముగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించుకుంది. అయితే ఇప్పటికే రెండు రోజులు సమావేశాలు పూర్తయ్యాయి. ఇంకొక రోజు మాత్రమే మిగిలి ఉంది. అయితే ఇంత వరకు గవర్నర్ నుంచి ఆర్టీసీ విలీనం బిల్లుపై ఎలాంటి కదలిక లేదు. దీనిపై బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఆగ్రహంతో ఉన్నారు. చాలా మంది పేదలకు న్యాయం చేద్దామని చూస్తుంటే రాజ్‌భవన్ నుంచి సానుకూల స్పందన రాలేదంటున్నారు. మొదటి నుంచి గవర్నర్ ఇదే తీరున వ్యవహరిస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. బిల్లును ఆమోదించాలా లేదా అన్నది గవర్నర్ ఇష్టం. ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు సమయం తీసుకునే అవకాశం ఉంది. ఆర్టీసీ బిల్లు విషయంలో గవర్నర్ అభ్యంతరం చెప్పడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఆర్టీసీలో కేంద్ర ప్రభుత్వ వాటా కూడా ఉంది. ఇలాంటి సమయంలో.. బిల్లు విషయంలో న్యాయపరమైన సలహా తీసుకోవడానికి తమిళిసై ప్రయత్నిస్తున్నారు. ఈ పక్రియ వారం రోజులపైగా సాగితే.. ప్రభుత్వ ప్రయత్నాలకు ఇబ్బంది ఎదురయినట్లే అనుకోవచ్చు. మరో వైపు గవర్నర్ బిల్లును పెండింగ్‌లో పెట్టడంపై ఆర్టీసీ ఉద్యోగులు మండిపడుతున్నారు. శనివారం 'చలో రాజ్ భవన్' కార్యక్రమం చేపట్టాలని ఆర్టీసీ ఉద్యోగులు నిర్ణయించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం పంపిన బిల్లుకు ఆమోదం తెలుపని తెలంగాణ గవర్నర్ తమిళిసై.. దీంతో ఆర్టీసీ ఉద్యోగులు శనివారం చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. తెలంగాణలోని ఆర్టీసీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఇటీవల జరిగిన కేబినెట్ సమా వేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బిల్లు రూపొందించింది. ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆర్టీసీ విలీనం బిల్లుపాస్ చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. రాష్ట్ర సర్కారుపై వ్యతిరేక వైఖరితోనే ఆర్టీసీ బిల్లును గవర్నర్ ఆపుతున్నారని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికుల్లో అధిక శాతం బడుగు, బలహీన వర్గాలు, పేదలే ఉన్నారు. అలాంటి వారిని ఇబ్బంది పెట్టేలా గవర్నర్ వ్యవస్థ వ్యవహరించడంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది.

బండికి కొత్త బాధ్యతలు

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 4 (మనం న్యూస్): బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన స్థానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ నియామకం జరిగింది. ప్రతిగా బండి సంజయ్ను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. తన కొత్త బాధ్యతలను ఉత్సాహంగా స్వీకరించిన బండి సంజయ్ అధికారికంగా జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించే ముందు బిజెపి కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దీనికి ముందు బండి సంజయ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీని అంతకుముందు రోజు కలిసిన విషయం తెలిసిందే. త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మక ప్రణాళిక రచించడంపై పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. ఈ లక్ష్యంలో భాగంగా, పార్టీలో సంస్థాగత మార్పులు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇది అనేక రాష్ట్రాలలో అధ్యక్షుల భర్తీకి దారితీసింది.

బండికి ఘన స్వాగతం

ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్న బండి సంజయ్‌కు బీజేపీ కార్యకర్తలు, నేతలు ఘన స్వాగతం పలికారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్‌కు రావడంతో వేలాది మంది వచ్చి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ ఆఫీస్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద బాధ్యతను నాకు అప్పగించినందుకు మోడీ, అమిత్ షా, నడ్డలకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పదవితో సంబంధం లేకుండా కార్యకర్తలు చూపిస్తున్న అభిమానం, నా మీద నమ్మకం ఉంచినందుకు తెలంగాణ ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను అని బండి సంజయ్ చెప్పారు. ఇంత అదృష్టం ఎవరికి ఉండదు.. నాకు ఈ అవకాశం పార్టీ పెద్దలు కల్పించారు అని బండి సంజయ్ అన్నారు. కార్యకర్తలు పడ్డ కష్టాన్ని ఎప్పుడు మర్చిపోను.. గోల్కొండ ఖిల్లా మీద కాషాయ జండా ఎగురవేద్దాం.. బీజేపీ గ్రాఫ్ తగిందని, ఆ పార్టీలో గ్రూపులు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ రాజ్యం, రామ రాజ్యం స్థాపిస్తామని ఆయన వెల్లడించారు. చిన్న చిన్న వాటిని బూతద్దంలో చూపి ఏదో ప్రచారం చేస్తున్నారు.. బీజేపీ కార్యకర్తలు పార్టీ సిద్ధాంతం కోసం పని చేస్తారు.. వ్యక్తి కోసమో, ఇమేజ్ పెంచుకోవడం కోసమో పని చేసే వారు కాదు అని బండి సంజయ్ పేర్కొన్నారు. నా పైన తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించిన ఈ రాష్ట్ర ప్రభుత్వం నీ తెలంగాణ సమాజం, యువత మర్చి పోదు అని బండి సంజయ్ పేర్కొన్నారు. పచ్చటి ఇంట్లో పాము జోర్రి కాటు వేసినట్టు.. ఈ రోజు ఒక కుటుంబము జోర్రి తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. కేసీఆర్ రాజకీయాలు తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదు.. రైతులు నిలదీస్తారనీ కేసీఆర్ వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్ళలేదు.. కేసీఆర్ కొత్త డ్రామాలతో తెలంగాణ ప్రజల్ని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ ఎన్నికల తరవాత పత్తా లేకుండా పోతాడు.. ఆర్టీసీ కార్మికులను మోసం చేసేందుకు, ఆర్టీసీ ఆస్తులు అమ్ముకోవడానికి కేసీఆర్ కుట్ర చేస్తున్నాడు.. ఆర్టీసీ కార్మికుల మరణానికి కారణం అయిన మూర్ఖుడు కేసీఆర్ అంటూ బండి సంజయ్ విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల కోసం మేము జైలుకు పోయాము.. ఫస్ట్ నాడు జీతాలు ఇస్తా అని మాత్రం కేసీఆర్ చెప్పడం లేదు.. ఎక్కడికక్కడ ప్రభుత్వ భూములు అమ్ముతున్నారు.. మద్యం ద్వారా 75 వేల కోట్లు సంపాదించుకావాలని కేసీఆర్ చూస్తున్నాడు.. నువ్వు ఉండేది మూడు నెలలు రెండు ఏళ్లకు టెండర్లు ఎలా పిలుస్తావు.. మేము అంత కలిసిమెలిసి పని చేసి తెలంగాణలో అధికారంలోకి రావడానికి కృషి చేస్తాం.. ఎంఐఎంతో కలిసి ఎందుకు అవిశ్వాసం ప్రవేశ పెట్టారో పార్లమెంట్లో ఎండ కడుతామని బండి సంజయ్ అన్నారు.

ఆర్డీవో వ్యవస్థ రద్దు!

(మొదటిపేజీ తరువాయి)

అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నియమించే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌తో పాటు అడ్మినిస్ట్రేషన్ విషయంలో ఆర్డీవోల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారు. వాటికి అనుబంధంగా ఉన్న ఆస్పత్రుల్లో 300 బెడ్స్ ఉన్నాయి. కాగా, ఆస్పత్రికి వచ్చే రోగికి వైద్య సేవలు ఎక్కడ అందుతున్నాయి?. వైద్య సేవలు అందని పక్షంలో ఎవరిని సంప్రదించాలో తెలియక రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఆస్పత్రిలో అడ్మినిస్ట్రేషన్ సమస్యల పరిష్కారానికి ఆర్డీవోలను నియమించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు తెలంగాణ శాసన మండలిలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు క్లారిటీ ఇచ్చారు. కాగా, రాష్ట్రంలో సర్కారు దవాఖానాలకు పట్టిన నిర్లక్ష్యం జబ్బుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కొత్త ట్రీట్మెంట్ ఎంత మేరకు ఉపయోగపడుతుందో చూడాలి.

'సిటీ సెంటర్స్'గా స్టేషన్ల అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. జార్ఖండ్‌లో 20, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 18, హర్యానాలో 15, కర్నాటకలో 13 ఉన్నాయి. దీంతో పునరుద్ధరణ పనుల ద్వారా రైల్వే ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలను అందించనున్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ సర్క్యులేషన్, ఇంటర్ మోడల్ ఇంటిగ్రేషన్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. దేశంలో అత్యాధునిక ప్రజా రవాణా సదుపాయాలపై ప్రధాని మోడీ స్పెషల్ ఫోకస్ పెట్టారు. దేశవ్యాప్తంగా ప్రజా రవాణాకు రైల్వేలు ప్రాధాన్యతనిస్తున్నాయని.. అందుకు రైల్వేస్టేషన్లలో ప్రపంచస్థాయి సౌకర్యాలను అందించాల్సి అవసరం వుందని మోడీ తెలిపారు. దీంతో దేశంలోని 1309 స్టేషన్లను ఆధునికీకరణ చేసేందుకు ''అమృత్ భారత్ స్టేషన్ పథకం'' ప్రారంభించారు.

వీఆర్ఏల సర్దుబాటు కోసం కొత్తపోస్టులు

(మొదటిపేజీ తరువాయి)

మంజూరు చేసింది. ఈ పోస్టుల మంజూరుకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. రెవెన్యూ శాఖలో 2,451 జూనియర్ అసిస్టెంట్, పురపాలక శాఖలో 1,266 వార్డు ఆఫీసర్ పోస్టులు, రెవెన్యూ శాఖలో 679 సబార్డినేట్ పోస్టులు, నీటిపారుదల శాఖలో 5063 లష్కర్, హెల్పర్ పోస్టులు, మిషన్ భగీరథ శాఖలో 3,372 పోస్టులు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో 2,113 రికార్డ్ అసిస్టెంట్ పోస్టులను కొత్తగా సృష్టించింది. వీఆర్ఏల డిమాండ్లకు తలొగ్గిన ప్రభుత్వం వారి డిమాండ్లను నెరవేర్చాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వారిని సర్దుబాటు చేయడానికి నూతన పోస్టులను మంజూరు చేసింది. కొత్త పోస్టులకు రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతులు కూడా ఇప్పటికే ఇచ్చేసింది.

బీజేపీ కుట్రలు చిత్తయ్యాయి

హైదరాబాద్, ఆగ

రక్తదానాన్ని మించిన దానం లేదు

- అవయవదానంతో పునర్జన్మ

ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వి.పి. రాజు

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 04, మనం న్యూస్: రక్తదానానికి మించిన దానం మరొకటి లేదని, మనిషి ప్రాణాన్ని కాపాడేందుకు రక్తదానం ఎంతో దోహదపడుతుందని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.పి. రాజు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల ఇందూర్ కళాశాలలో శుక్రవారం రోటరీ క్లబ్, కంటోన్మెంట్ సికింద్రాబాద్, ఎన్ఎస్ఎస్, ఇందూర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. వి.పి. రాజు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు 40 మంది రక్తదానంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని, రక్తదానంతో ఒక వ్యక్తి జీవితాన్ని కాపాడిన వారి మవుతామన్నారు. అనంతరం అవయవదానంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎన్.వి. లక్ష్మి ఫౌండేషన్ మోహన్ నిచ్చల, శ్రీవిద్య మోహన్ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ మరణించినా జీవించడం ఒక్క అవయవదానంతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఒక వ్యక్తి మరణించినా ఈ ప్రపంచంలో మరికొంత కాలం జీవించి ఉండే అవకాశం అవయవదానం వల్ల మాత్రమే సాధ్యమని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు సేవాభావాన్ని దాన గుణాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి రామచంద్రం, పిఆర్ఓ బొడ్డు రఘు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు రోటరీ క్లబ్ రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

డయల్ 100 అదుర్స్

- ఆపదలో అండగా...ప్రజల్లో ఆదరణ
- భద్రతకు గట్టి భరోసా
- పోలీసుల పనితీరు పై పెరుగుతున్న నమ్మకం
- ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో సత్ఫలితాలు

హుస్నాబాద్, ఆగస్టు 4, (మనం న్యూస్): ఆపత్కాల సమయంలో టక్కున గుర్తొచ్చేది డయల్ 100 టోల్ ఫ్రీ నెంబర్. ఆపద, కష్ట సమయంలో ఈ టోల్ ఫ్రీ నెంబర్ పాత్ర కీలకంగా మారింది. బాధితులకు భరోసానిచ్చేందుకు ఎంతో దోహదపడుతుంది. కంటి ముందు ప్రమాదం జరిగితే ఒకప్పుడు పోలీసులకు ఫోన్ చేయడానికి ఆలోచించే పరిస్థితి ఉండేది. వారు ఎప్పుడు వస్తారో?ఎలా ప్రవర్తిస్తారో?ఏం ప్రశ్నలు వేసి వేధిస్తారో? అనే భావన ప్రజల్లో ఉండేది. ఫ్రెండ్లీ పోలీసింగ్, జవాబుదారీతనం తదితర విధానాల తర్వాత పోలీసుల తీరు, స్పందనలో వచ్చిన మార్పుతో ప్రజల నుంచి సహకారం కూడా పెరుగుతోంది. పోలీసులు సర్వకాల సర్వావస్థల్లోనూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, వాని పనితీరు జనం మెచ్చేలా ఉండాలనే ఉద్దేశంతో పోలీసు విభాగం కొన్ని వ్యవస్థల్ని ఏర్పాటు చేసింది. అందులో 'ఫ్రెండ్లీ పోలీసింగ్'' తోపాటు 100 నెంబర్‌తో కంట్రోల్ రూమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆపద, కష్టం, ఫిర్యాదు సమస్య ఏదైనా మనకు టక్కున గుర్తొచ్చేది డయల్ టోల్ ఫ్రీ నెంబర్ 100. పరిష్కారంలో ఈ టోల్ ఫ్రీ నెంబర్ పాత్ర కీలకంగా మారింది. ఆపత్కాలంలో అండగా నిలిచి బాధితులకు భరోసానిచ్చేందుకు ఎంతో దోహదపడుతోంది. కాల్ రాగానే స్పందించి ఆ ఏరియా సిబ్బందిని అప్రమత్తం చేయడం ద్వారా నిమిషాల్లో అనర్థాలను ఆపుతోంది. గత నెలలో ఫిర్యాదులు నమోదు అవ్వడం ప్రజానీకం నిర్భయంగా ఈ టోల్ ఫ్రీ నెంబర్ సద్వినియోగం చేసుకొంటోందనడానికి నిదర్శనం. హుస్నాబాద్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో గత నెలలో సుమారు 150 మంది ప్రజలు డయల్ 100 కు కాల్ చేసినట్లు సమాచారం. ఈ ఫిర్యాదులను 100 శాతం అక్కడికక్కడే పరిష్కరించారు. దీంతో ప్రజలకు పోలీసులపై మరింత విశ్వాసం పెరిగింది. రానున్న రోజుల్లో ఫిర్యాదుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు చెప్తున్నారు.

నిమిషాల వ్యవధిలో పోలీసుల స్పందన

హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్, అక్కనపేట, కోహెడ మండలాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కృషి చేస్తున్నారు. పోలీసు శాఖకు ప్రభుత్వం ఆధునాతన టెక్నాలజీతో కూడిన వాహనాలను అందుబాటులోకి తీసుకురావడంతో నేరాలను నివారిస్తున్నారు. డయల్ 100 కు, పోలీసులకు సమాచారం వచ్చిన వెంటనే 5 నిమిషాల్లోనే ఘటన స్థలానికి చేరుకొని నేరాల తీవ్రతను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి బాధితులకు అండగా ఉంటున్నారు. ప్రజలు అందించే ఫిర్యాదులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి ఫిర్యాదును పరిష్కరించి ప్రజలకు పోలీసులు అండగా నిలవాలని సీపీ శ్వేత ఆదేశాలను హుస్నాబాద్ సర్కిల్ పోలీసులు పాటిస్తున్నారు. ఆపదలో ఉన్న ప్రజలందరూ డయల్ 100 సేవల పై విస్తృత అవగాహన కల్పిస్తుండటంతో ప్రజలు పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు. పోలీసుల సేవలను పొందే ప్రజలు నిర్భయంగా తన సమస్యలకు డయల్ 100 కు ఫిర్యాదు చేయవచ్చు. డయల్ 100కు సమాచారం అందించే వారి వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచుతారు. తన వివరాలు ఇతరుల వ్యక్తులకు తెలిసే అవకాశం ఎక్కడ ఉంటుందోనని కొంతమంది సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లడానికి జంకుతున్నారు. అలాంటి ఇబ్బందులు పోలీసుల నుండి ఎదురుకావని, ఫిర్యాదు దారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

డయల్ 100 ను సద్వినియోగపరుచుకోవాలి

హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎర్రల కిరణ్

డయల్ 100 ను ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎర్రల కిరణ్ తెలిపారు. ఏ కష్టమొచ్చినా, ఏ ప్రమాదం జరిగినా ప్రజలు వెంటనే డయల్ 100 కి కాల్ చేస్తే నిమిషాల్లోనే పోలీసులు అక్కడికి చేరుకొని సమస్యను పరిష్కరిస్తారు. డయల్ 100 ప్రజలకు ఎంతో భరోసాగా ఉంటుందన్నారు. ప్రజల భద్రతకు డయల్ 100 తోడ్పడుతుందన్నారు. అసాంఘీక కార్యాకలాపాలు నిర్వహిస్తే వెంటనే డయల్ 100 కి కాల్ చేసి సమాచారం అందివ్వాలని ఆయన కోరారు. సమాచారాన్ని అందజేసిన వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

చెత్తను తొలగిద్దాం... ఆరోగ్యంగా ఉందాం

- ఫ్రైడే డ్రైడేలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్
- పట్టణ పాలకవర్గానికి కితాబు

సిద్దిపేట రూరల్, ఆగస్టు 04, మనం న్యూస్: పట్టణ ప్రజల సంపూర్ణ ఆరోగ్యాన్ని కోరుతూ సిద్దిపేట మున్సిపాలిటీ చేస్తున్న కార్యక్రమం ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శమని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 3వ వార్డులో మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, మాజీ చైర్మన్ రాజనర్సు, వార్డు కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్‌రెడ్డితో కలిసి వార్డులోని ప్రజలకు చెత్తపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు అన్న సమయాలలో నియోజకవర్గానికి అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ చేస్తున్న ప్రతి కార్యక్రమం ఇతర జిల్లాలకు ఆదర్శమన్నారు. నడుస్తూ చెత్త వేరు చేయుట అనే కార్యక్రమం ద్వారా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా ఆరుబయట చెత్త వేయడం తగ్గుతుందన్నారు. మూడు రకాల చెత్తను ఏరివేసి వాహనాలకు అందజేయడం శుభ సంకల్పమన్నారు. పట్టణ పాలకవర్గం ఉదయం 6 గంటల నుండి పట్టణంలో నడుచుకుంటూ వార్డులలో ఉన్న ఆరుబయట చెత్తను తొలగిస్తూ పాల్గొనడం అభినందనీయమన్నారు. పాలకవర్గం సభ్యులు, అధికారుల పనితీరును ఆమె అభినందించారు. ఫ్రైడే డ్రైడేలో భాగంగా వార్డులో నీరు నిల్వ ఉన్న ఖాళీ టైర్లు, చెట్ల తొట్టిలలో నీటిని తొలగించారు. రోడ్డు పక్కన ఖాళీ స్థలాలలో మురుగు నీటి కాలువలో ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లను, చెత్తను తొలగించి ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి, ఆగస్టు 04, మనం ప్రతినిధి : ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం ప్రగతిభవన్ లో సమావేశ మందిరంలో సెక్టోరల్, జోనల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ భూపాల్ పల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న 317 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల విధులు పర్యవేక్షణకు 38 రూట్లలో 21 సెక్టార్ అధికారులను నియమించామని, వీరికి అదనంగా మరో 2 సెక్టార్ అధికారులను రిజర్వ్ కింద ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని, వీటిలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ నిర్వహణకు ముందు సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పన పరిశీలించాలని, నూతన పోలింగ్ కేంద్రాలపై విస్తత ప్రచారం కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు రెండు వందల మీటర్ల పరిధిలో పార్టీ ఆఫీసులో పరిశీలించాలని, అనుమతి లేని ప్రచార వాహనాలు, ప్రభుత్వ భవనాలు ఉద్యోగుల వాహనాల వినియోగం, ఎంసిసి నిబంధన ఉల్లంఘన పై నిఘా ఉంచాలని, ఫారం 12డీ పంపిణీను సూపర్ చేయాలని, వ్యక్తిగతంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించకుండా రూట్ మ్యాప్ ఫైనల్ చేయవద్దని, రిపోర్ట్ చేయడం మర్చిపోవద్దని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కు ముందు నిర్వహించే ఓటరు సవరషెడ్యూల్ పై ప్రస్తుత ప్రచారం నిర్వహించాలని, అధికారి వద్ద ఉన్న ఓటర్ జాబితాలో పేర్లు చూసుకునే విధంగా ఓటర్లకు సమాచారం అందించాలని, ఈవిఎం వినియోగంపై విస్తత ప్రచారం కల్పించాలని, పోలింగ్కు ఐదు రోజుల ముందు ఓటరు స్లిప్పుల పంపిణీ జరిగేలా బూత్ స్థాయి అధికారులను పర్యవేక్షించాలని, ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తులు స్వతంత్ర అభ్యరులతో ఎటువంటి సంబంధాలు పెట్టుకోవద్దని కలెక్టర్ తెలిపారు.

ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు ప్రకారం ఎన్నికలను ఎటువంటి పొర పాట్లు జరుగకుండా చూసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి ప్రతి అం శంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలి, ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ వెంకటేశ్వర్లు ఆర్డీవో రమాదేవి సెక్టోరియల్ మ రియు జోనల్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 04, మనం న్యూస్: సిద్దిపేట జిల్లా ముదిరాజ్ మహాసభ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు ధర్మా ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం సిద్దిపేట పెద్దమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఆధ్వర్యంలో మహాసభ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని, గౌరవ అధ్యక్షులుగా ఇట్టబోయిన శ్రీనివాస్, అధ్యక్షులుగా యామ ధర్మ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా బర్ల మల్లికార్జున్, కార్యదర్శిగా కీసరి పాపయ్య, జీకురు వెంకటసావమి, గౌరవ సలహాదారులుగా దుర్గం పరశురాములు, కార్యవర్గ సభ్యులుగా తోట్ల పరశురాములు, నాయిని శేఖర్, నియోజకవర్గ యువత అధ్యక్షులుగా గాడిచర్ల సతీష్, కార్యదర్శిగా కొంతం శ్రవణ్‌కుమార్‌లతో పాటు మరికొంతమందిని కమిటీ సభ్యులుగా నియమిస్తూ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ముదిరాజ్ మహాసభ మరింత ముందుకు తీసుకువెళ్తామని ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో తమకు ఈ బాధ్యతలను అప్పగించి జిల్లా కమిటీలో స్థానం కల్పించినందుకు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జగ్గు మల్లారెడ్డిని సన్మానించిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 04, మనం న్యూస్: సిద్దిపేట జిల్లా ట్రస్మా నూతన అధ్యక్షులుగా ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన జగ్గు మల్లారెడ్డిని సిద్దిపేట ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిమి మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు తెలంగాణ పునర్నిర్మాణంలో పాలుపంచుకుంటన్నాయని, రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేస్తున్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలలు పేద విద్యార్థులకు అందుబాటులో విద్యను అందించాలని ఆయన కోరారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రైవేటు పాఠశాలలు కృషి చేస్తున్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎంఆర్‌పిఎస్ నాయకులు బయ్యారం యాదగిరి, రాజనాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీతో పండుగ వాతావరణం

- టిఎస్‌హెచ్‌డిసి చైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, ఆగస్టు 04, మనం న్యూస్: రైతు రుణమాఫీతో రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొన్నదని రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. పంట రుణాల మాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో జరుగుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కరోనా విపత్కర పరిస్థితిలో దేశం అతలాకుతలమవుతున్నప్పటికీ రాష్ట్రంలో ఎవరికి ఇబ్బంది కలగకుండా సంక్షేమ పాలన అందించిన వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. ఇతర రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ వంటి సీఎం కావాలని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉన్నారని, రాష్ట్రంలో రైతు రుణమాఫీతో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభూ గౌడ్, జెడ్పిటిసి కొండల్‌రెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రైతులను గోసపెట్టి పాలాభిషేకాలా..?

- నాలగున్నరేళ్లు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, ఆగస్టు 04, మనం న్యూస్: రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి నాలుగున్నరేళ్లుగా రైతులను అరిగోస పెట్టి నేడు ఎన్నికలున్నాయని రుణమాఫీ చస్తామని మాయమాటలు చెప్పగానే సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా లక్ష వరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేయకపోవడం వల్ల రైతులు వడ్డీ కట్టలేక అప్పులు చేయాల్సి వచ్చిందని, బ్యాంకు అధికారులు పంట రుణం కట్టాలని రైతులపై ఒత్తిడి చేయడంతో వారు బ్యాంకు లకు వెళ్లడమే మానేశారని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసున్న రుణ మాఫీ రైతులు కట్టే వడ్డీలకు సరిపోదని ఎద్దేవా చేశారు. పంట రుణాలు మాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం కాకుండా నేడు సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనలకే పాలాభిషేకాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంతకాలం కాలయాపన చేసిన సీఎంకు నేడు రైతులు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రైతులకు రుణమాఫీ ప్రకటన చేసి, రైతుల పట్ల కపట ప్రేమను చూపిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మోసపూరిత వాగ్దానాలు చేసినా రైతులు నమ్మే స్థితిలో లేరని, తెలంగాణ రైతులు కాంగ్రెస్ పక్షాన నిలుస్తారని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాదన్న సంకేతాలు రావడంతోనే కేసీఆర్ రైతుల ను మచ్చిక చేసుకోవడం కోసం రుణమాఫీ డ్రామా చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ డ్రామాలు సాగవని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల కు రూ. 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామన్నారు.

బిఆర్ఎస్‌లో అందరికీ సముచిత స్థానం

- బిఆర్ఎస్‌లోకి బీజేపి నుండి పలువురి చేరిక
- పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన చింతా ప్రభాకర్

సంగారెడ్డి, ఆగస్టు 04, మనం న్యూస్: అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న బిఆర్ఎస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణ 2వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీరామ్ వెంకట్ బీజేపి నుండి బిఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో సుమారు 50 మంది బీజేపి కార్యకర్తలతో ఆయనచింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి చింతాప్రభాకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి పార్టీలోకి చేరుతున్నారన్నారు. పార్టీలో చేరినవారందరికీ సముచిత స్థానం కల్పించబడుతుందన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి పితామహుడని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడని పేర్కొన్నారు. ప్రతి పల్లెకు అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ బీజేపిలో సరైన గుర్తింపు లేదని, అందుకే బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. సంగారెడ్డిలో బిఆర్ఎస్ పార్టీ కోసం ఎల్లప్పుడూ శ్రమిస్తానన్నారు. నిరంతరం పార్టీ కోసం , ప్రజల కోసం పాటుపడుతూ అందరినీ ఆప్యాయంగా పలకరించే చింతా ప్రభాకర్ నాయకత్వంలో పని చేసి బిఆర్ఎస్ జెండా ఎగురవేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ విజేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, ఏఎంసి చైర్మన్ ప్రభు గౌడ్, విష్ణు, శ్రావణ్‌రెడ్డి, జలేందర్ తదితరులు ఉన్నారు.

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎఎన్ఎం-2లను ఉద్యోగులను,

అర్బన్ హెల్త్ ఎఎన్ఎంలను అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం

హనుమకొండ, ఆగస్టు 04, మనం ప్రతినధి : మహిళలు అని చూడకుండా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎన్ఎం-2 లను ఉద్యోగులను, అర్బన్ హెల్త్ ఎఎన్ఎం లను అసెంబ్లీ ముట్టడికి వీరికి సంభందం లేకుండా ఉదయం 3 గంటలకు కాజిపేట పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్లో ఉంచడం జరిగింది. ఈ విషయం తెలుసు కున్న హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అక్రమ అరెస్ట్ లను ఖండిస్తున్నాం. కమూనిస్ట్ పార్టీ ఇచ్చిన అసెంబ్లీ ముట్టడికి వైద్య ఉద్యోగ సంఘాలకు ఎటువంటి సంభందం లేదు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎన్ఎం-2 లను ఉద్యోగులను, అర్బన్ హెల్త్ ఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలంటూ అసెంబ్లీ ముట్టడికి కమ్యూనిస్ట్ పార్టీ సిఐటి యుసి సమ్మెకు పిలుపు నివ్వడం జరిగింది. హైదరాబాద్ మెడికల్ హెడ్ ఆఫీస్ నుండి ఉద్యోగుల పేర్లు ఫోన్ నంబర్లు తీసుకొని అన్ని జిల్లాలకు సమాచారం అందించి అన్ని సంఘాల వారు పాల్గొంటారని ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. జిల్లలో ఉన్న అన్నిక్యాడర్ల సంఘాల లీడర్లను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసారు. ఈ సమ్మెకు వీరికి ఇన్వాల్వ్ మెంట్ లేకున్న అక్రమంగా అరెస్ట్ చేసారు. ప్రభుత్వానికి భయం పట్టుకుంది. మేము పిలుపిస్తే వేల మంది వస్తరు. మహిళలు అని చూడకుండా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. కరోన సమయంలో వైద్య ఉద్యోగులు ఎంతో కష్ట పడ్డారు. అలాంటి వారిని ఉదయం 4 గంటలకు దొంగల

తీరుగా వారిని తీసుకు వచ్చి అరెస్ట్ చేసినారు. అరెస్ట్ చేసిన వారిలో హెల్త్ ప్రాబ్లమ్స్ ఉన్నవారు ఉన్నావారు. చిన్న పిల్లలు ఉన్న తల్లులు ఉన్నారు. వారు మొఖాలు కడగలేదు మెడిసిన్ వేసుకోలేదు. వారికీ కూడా ఫ్యామిలీ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 1520 ఏ.ఎన్.ఎం పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తూ రాత పరీక్ష రాయాలని ఇంగ్లీష్ లో పరీక్ష ఉంటుందని, 49 ఏండ్లు నిండిన వారికి అవకాశం కల్పించకుండా నిబందనలు పెట్టారని , రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ కాకుండా సమాన పనికి సమాన వేతనం అమలు కాకుండా పని చేస్తున్నారని అన్నారు. ఈ సమస్య గురించి సిఎల్.పి. నేత మల్లు భట్టి విక్రమార్క గారిని కలిసి వివరించి అసెంబ్లీలో చర్చించాలని కోరుతానని వారికీ హామీ ఇవ్వడం జరిగంది. వైద్య ఉద్యోగ నాయకులు సుదర్శన్, ఓ సందీప్ కుమార్, ఎస్. విజయ, రజిని, ఎన్. స్వరోఒప, జి.సౌజన్య, బి. మని, బి.స్వరూప, డి. సుదర్శన్, ఎస్, సుజాత, బి.లలిత, రజియ సుల్తన, పి. సంగీత, పి. జ్యోతి, పి. కిరణ్, క్రాంతి, కే. రాకేశ్, ఎస్. రమాదేవి, టి. మాధవి లత, పి. నవీన్ తదితరులను అరెస్ట్ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహమ్మద్ అంకుష్, ఇప్ప శ్రీకాంత్, సంగాల ప్రశాంత్, క్రాంతి భరత్, కొండా శివ, డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల ఆంజనేయులు, కే. సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి చండీ హోమం

వరంగల్ కల్చరల్, ఆగస్టు 04, మనం న్యూస్ : వరంగల్ నగరంలోని ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవాలయంలో అమ్మ వారికి చండీ హోమం నిర్వహించారు గోవాకి చెందిన ఆరోగ్యశాఖ పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు విశ్వజిత్ ప్రతాప్ సింగ్ రానే ఎమ్మెల్యే దేవికారా అమ్మ వారికి దర్శనం చేసుకోవడానికి శుక్రవారం దేవాలయానికి వచ్చారు ఆలయంలో నిర్వహించే పూర్ణాభిషేకంలో పాల్గొని చండీ హోమం నిర్వహించారు అమ్మ వారికి నాలుగు శ్రావణ శుక్ర వారం పూల అలంకరణకు 48,000 ప్రసాద విరతనికి 24000 చెల్లించినారు ఒక సంవత్సరం పాటుగా అమ్మవారికి ప్రతి శుక్రవారం రోజున పూలదండల అలంకరణకు 12000 చెల్లించుటకు అంగీకరించారు, ఈగ మల్లేశం 16 వేల రూపాయలు అమ్మవారికి విరాళంగా అంద జేశారు. అమ్మవారి పూజా కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్య వినయ్ భాస్కర్ పాల్గొన్నారు.

కాటారం రైతు వేదికలో ఘనంగా తల్లిపాల వారోత్సవం

కాటారం, ఆగస్టు 04, మనం న్యూస్ : కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తల్లిపాల వారోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ రాధికా రెడ్డి హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రిపాలు తాగించాలని అన్నారు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టాలని అందులో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని వివరించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి బిడ్డకు తల్లులు పాలు ఇవ్వాలని చెప్పారు. రాత్రిపూట కూడా బిడ్డకు పాలు పట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిటిసి జాడి మహేశ్వరి, అంగన్వాడీ టీచర్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఐటీయూ జేఏసీ నాయకుల అరెస్టు

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 04, మనం న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె రోజు రోజుకు పెరగడంతోటి కేవలం పాలకుర్తి మండలంలో ఎర్రబెల్లి దయాకర్ రావు అక్కడి గ్రామ పంచాయతీ కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూ మభ్య పెడుతూ సమ్మెను నిలుపుదల చేశారని దీనికి నిరసనగా జనగామ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం చేపట్టారు అయితే ముందు జాగ్రత్త చర్యగా జనగామ జిల్లా వ్యాప్తంగా పోలీసులు గ్రామపంచాయతీ కార్మికులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో తరలించారు. అందులో సిఐటియు నాయకులు జేఏసీ నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా కోడెపాక యాకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ధమనకాండకు నిదర్శనంగా కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనలో చేపట్టారని వినతి పత్రాలు అందజేశారు అయినప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం చలించడం లేదని ముఖ్యంగా పంచాయతీ కార్మికుల సమస్యలను తీర్చాల్సిన ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా పాలకుర్తి మండలం లోని కార్మికులను భయభ్రాంతులకు గురిచేసి వారిని మభ్యపెట్టి ధర్నాలో పాల్గొనకుండా చూస్తున్నాడని వారు తీవ్రంగా విమర్శించారు ఉదయం పూట పోలీసుల నాయకులను గ్రామపంచాయ సిబ్బందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం దీన్ని తీవ్రంగా సిఐటి షక్షాన వ్యతిరేకిస్తున్నామని ప్రభు త్వాన్ని నిలదీయడం ప్రభు

త్వాన్ని హక్కులను అడగడం తప్ప అని వారు తీవ్రంగా విమర్శించారు. దొంగల్లాగా రౌడీ మూకలాగా మమ్మల్ని అరెస్టు చేయడం ఏంటని ఆయన అన్నారు పోలీసులు ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారా మేమేమైనా దాడులు దౌర్జన్యాలు చేశామా ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యాలయాన్ని ముట్టడించి మా సమస్యలు ఆయనకు తెలియజేస్తామని పిలుపునిస్తే ఇదెక్కడి న్యాయం అని వారన్నారు.కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ మండలం సిఐటియు కార్యదర్శి కొడపాక యాకయ్య,జేఏసీ నాయకులు కందాలోజు రాజు, రావుల జగన్నాథం, గుర్రం లాజర్, సింగపురం చంద్రమౌళి, బోసు రాజు, కుంభం రాజు, ఎడ్ల రాజు, ఇస్లావత్ రాజశేఖర్, చేపూరి లక్ష్మి, పట్ల రమ. పాల్గొన్నారు.

విద్యార్థులకు లాంగ్ నోట్‌బుక్స్, స్టేషనరీ అందజేసిన డా.అనితా రెడ్డి

కాజీపేట, ఆగస్టు 04, మనం న్యూస్ : అనురాగ్ హెల్పింగ్ సొసైటీ, రీవాక్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్, మాజీ సిడబ్ల్యుసి చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి ఆద్వర్యంలో హన్మకొండ జిల్లా రాంపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పిల్లలకు లాంగ్ నోట్ బుక్స్, స్టేషనరీ ఉచితముగా డాక్టర్ అనితా రెడ్డి, రీవాక్ సంస్థ సభ్యులు పిల్లలకు అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పేదరికము పిల్లల చదువుకు ఆటంకము కారాదని, వీరికి ఏ ఇబ్బంది కలుగకుండా పుస్తకాలు ఏర్పాటు చేసామని పిల్లలు వినియోగించుకోవాలని చక్కగా చదువుకొని వద్ధి లోకి రావాలని, ఒక లక్ష్యము పెట్టుకొని కష్టపడి చదువుకోవాలని, చదువుని ఎప్పుడు నిర్లక్ష్యము చేయకూడదని తెలిపారు. మధ్యాహ్న భోజనము బాగుంటుందా కూరలు బాగుంటున్నాయ, సన్న బియ్యం తో వండుతున్నారా, వంటశాల శుభ్రంగా ఉందా లేద అని పరిశీలించి, పిల్లలను కూడా అడిగి సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి తెలుసుకున్నారు. రీవాక్ చైర్మన్ మోహన మురళి మాట్లాడుతూ విద్యతోనే అభివద్ధి సాధ్యం అని, చదువుతోపాటు మంచి నడవడికతో ఎదగాలని అన్నారు. అనాధ పిల్లల సేవ విశ్వమానవ సేవ అని, విద్యా దానం మహాదానం అన్నారు వీరికి ఏ అవసరమున్న తోచినమేర సహాయసహకారాలు అందించడానికి తాను ఎప్పుడు సిద్ధమేనని మిగతా అతిదులు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి తోపాటు రీవాక్ సంస్థ సభ్యులు మోహన మురళీ, సిద్దర్ద రెడ్డి, శాంసుందర్, స్కూల్ హెచ్ఎం సమ్మయ్య, టీచర్స్ రవీందర్ రెడ్డి, లక్ష్మీ, స్వర్ణలత, అరుణ, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

రానున్నది బీజేపీ ప్రభుత్వమే

నర్మెట్ట, ఆగస్టు 04, మనం న్యూస్ : కేంద్ర రాష్ట్రాలలో రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపు తధ్యమని మోడీ ప్రధానమంత్రిగా హ్యాట్రిక్ సాధిస్తారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిరికొండ విద్యాసాగర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బీరప్ప అన్నారు. మహాజన సంపర్కు అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ఇంటింటి పాదయాత్ర నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆర్ఎంపీలు వ్యాపారస్తులు రైతులను కలిసి మోడీ ప్రభుత్వ విధానాలు చేసిన అభివృద్ధి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు బీజెపి గెలుపు ఆవశ్యకత ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక దేశంగా భారత్ ఎదుగుదల అను వివరించి పలువురిని సాలువాలతో సత్కరించారు.

పార్లమెంట్ కోకన్వీనర్ శ్రీనివాస్ నియోజకవర్గ కన్వీనర్ బల్లా శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి సుక్కం అనిల్ కుమార్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అష్ఫల్ మండల జేఏసీ కన్వీనర్ పాతూరు మల్లారెడ్డి సీనియర్ నాయకులు మల్లాడి నిరంజన్ రెడ్డి శ్రీధర్ రెడ్డి కొన్ని రాజు సిద్దులు, మధు విద్యా సత్యనారాయణ బూత్ అధ్యక్షుడు చెవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

జీపీ జేఏసీ నాయకులు ముందస్తు అరెస్ట్

నర్మెట్ట, ఆగస్టు 04, మనం న్యూస్ : తమ డిమాండ్ల సాధన కోసం గ్రామపంచాయతీ సిబ్బంది తలపెట్టిన నిరవేదిక సమ్మె శుక్రవారం 29వ రోజుకు చేరుకుంది ప్రభుత్వం స్పందించకపోవడంతో పంచ రాజశేఖర్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి క్యాంపు కార్యాలయ ముట్టడికి సిబ్బంది పిలుపునివ్వడంతో పోలీసులు ముందస్తు చర్యగా శుక్రవారం ఉదయం 4 గంటలకు జిపి జేఏసీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌కు 100 పడకల ఆసుపత్రి మంజూరు.. కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 04, మనం న్యూస్ : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్య మంత్రి కె.సి.ఆర్ మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రత్యేక కతజ్ఞతలు. తెలియజేస్తున్నట్టు మాజీ ఉపముఖ్యమంత్రి శాసన మండలి సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల వైద్య అవసరాల నిమిత్తం, ప్రజల అభ్యర్థనను మన్నించి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఐ.టి, మున్సిపల్ శాఖ మాత్యులు కె.టి.రామారావు పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సొడశపల్లి గ్రామములో జరిగిన సభలో నియోజకవర్గ ప్రజల తరుపున 100 పడకల ఆసుపత్రి కావాలని కోరడం జరిగింది. కె.టి.ఆర్ చొరవతో ప్రజల అవసరాన్ని గుర్తించి 100 పడకల ఆసుపత్రిని మంజూరిని ఇచ్చిన ముఖ్య మంత్రి కె.సి.ఆర్ కు స్టేషన్గన్పూర్ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని ఆయన అన్నారు. అదేవిధంగా లక్ష రూపాయల రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నారని వారన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చెప్పడమే కాకుండా ఆచరణలో చూడ చూపిస్తాడని తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలంటే రానున్న రోజులలో స్టేషన్ ఘనపూర్ ప్రాంతంలో గులాబీ జెండా ఎగరవలసిన అవసరం లేదు ఎంతైనా ఉందని వారన్నారు పలువురు టిఆర్ఎస్ నాయకులు సిహెచ్ నరేందర్ రెడ్డి. లత శంకర్ . వెంకన్న సారంగపాణి .నీలకట్టయ్య. రాపోలు మధుసూదన్ రెడ్డి. ప్రభాకర్ కతజ్ఞతలు తెలియజేశారు.

నక్కల పిట్టల కులస్తులకు కూడ రూ.10 లక్షల రుణం ఇవ్వాలి

- కలియా చిట్టీబాబు

బచ్చన్నపేట, ఆగస్టు 04, మనం న్యూస్ : రాష్ట్రంలో అనేక జిల్లాలో ఆయా గ్రామాల సమీపంలో గుడిసెలు వేసుకొని దుర్భర జీవితం గసుపుతున్న నక్కల పిట్టల కులస్తులకు కూడ దళిత బందు పథకం మాదిరి 10 లక్షల ఋణం ఇవ్వాలని నక్కల పిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాలియా చిట్టిబాబు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఆయా గ్రామాల చివరలో వుంటూ కాయకష్టం చేసుకొని బ్రతుతున్న మమ్మల్ని ఈ ప్రభుత్వం గుర్తిస్తలేదని ఆవేదన చెందారు. కేవలం ఎలక్షన్ల ఓట్లప్పుడూ మాత్రమే మేము గుర్తొస్తామని అన్నారు. అడవిలో జీవం గడుపుతున్న మా పిల్లలు చదువులకు కూడ దూరమైతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆవేదనను అర్థం చేసుకొని మా పిట్టల కులస్తుల ప్రతి కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం అందించి చేయూతనివ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామని అన్నారు.

నర్మెట్ట తహసీల్దారుగా వెంకన్న

నర్మెట్ట, ఆగస్టు 04, మనం న్యూస్ : నర్మెట్ట నూతన తహసిల్దారుగా ఎం వెంకన్న శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఎన్నికల బదిలీల ప్రక్రియలు భాగంగా నర్మెట్ట తాహసిల్దార్ పార్నంది శ్రీనివాస్ నల్గొండ జిల్లా తిప్పర్తికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో సూర్యాపేటలో తహసిల్దారుగా విధులు నిర్వహించిన వెంకన్న నర్మెట్ట కు వచ్చారు కాగా కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా ఆయనకు స్వాగతం పలికారు.

జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన సఖి కేంద్ర నిర్వాహకులు

భూపాలపల్లి, ఆగస్టు 04, మనం ప్రతినిధి : సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పుల్ల కరుణాకర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సఖి కేంద్ర నిర్వాహకులు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సఖీ కేంద్ర నిర్వహణ తీరుపై ఆయనకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్ర పరిధిలో జరిగే 5 రకాల సేవలపై నిర్వాహకులు ఈ సందర్భంగా ఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్ర నిర్వాహకురాలు క్యాతం గాయత్రి, కౌన్సిలర్ పోత మాధవి తదితరులు ఉన్నారు..

ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుండాలి

- మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి
- ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎంపీపీ బాలేశ్వర గుప్తా

యాలాల్, ఆగస్టు 4, మనం న్యూస్: : మహిళలు అన్ని రంగాల్లో ముందుండి నప్పుడే మహిళా సాధికారత సాధ్యమవడంతో పాటు దేశం అభివృద్ధి దిశలో ముందుకు సాగుతుందని ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా అన్నారు. శుక్రవారం యాలాల మండలం కోకట్ గ్రామంలో పీఎంఎఫ్ ఎమ్ఈ క్రింద మంజూరైన రూ.9 లక్షల విలువ గల పాపడ్, పికిల్స్ తయారీ యంత్రాన్ని ఏపీఎమ్ ప్రమీలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రోప్రేటర్ రాణిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాలాల మండల వ్యాప్తంగా 45 మంది లబ్ధిదారులు లోన్ల కోసం అప్లై చేయడం జరిగిందన్నారు. 15 లోన్లు ప్రాసెస్లో ఉండడం జరిగిందన్నారు. 5 లోన్లు సాంక్షన్ కావడం జరిగిందన్నారు. యాలాల మండలంలో మరిన్ని లోన్లు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకొని తమ కాళ్ళ మీద తాము నిలబడి అందరికీ మార్గదర్శకంగా నిల వాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సుధాకర్,

నాయకులు మధు, సిసి వెంకటయ్య, బి ఓ ఏ పుష్పలత తదితరులు ఉన్నారు.

గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలి

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్, ఆగస్టు 4, మనం న్యూస్: తెలంగాణ వర్షాకాల అసెంబ్లీ సమావేశాలలో వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని బంట్వారం మండలం రొంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మంగ్రాస్ పల్లి, కోట్ పల్లి మండలం పరిధిలోని కంకణాలపల్లి గ్రామపంచాయతీ నుండి కంకణాలపల్లి తండా బార్వాద్ తాండ గ్రామపంచాయతి నుండి మద్గుల్ తాండా,నాగ్ సాన్ పల్లి గ్రామపంచాయతీ నుండి నాగ్ సాన్ పల్లి తండా మోమిన్ పేట్ మండలం కోల్కుంద గ్రామపంచాయతీ నుండి రావులపల్లి మర్పల్లి మండల పరిధిలోని ఘనపూర్ గ్రామపంచాయతీ నుండి రాంపూర్ పెద్దాపూర్ గ్రామపంచాయతీ నుండి కూడుగుంటా ధారూర్ మండలం పరిధిలోని ధారూర్ గ్రామపంచాయతీ నుండి లక్ష్మీ నగర్ తండా, తిమ్మనగర్, మైలారం గ్రామపంచాయతీ నుండి కొత్త తండా స్టేషన్ ధారూర్ గ్రామపంచాయతి నుండి డికే తండా కేరెల్లి గ్రామ పంచాయతీ

నుండి కొండాపూర్ కుర్దు గ్రామాలను మరియు తండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలని, అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కోరారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

యాలాల్, ఆగస్టు 4, మనం న్యూస్ : పంట రుణం మాఫీకి సీఎం ఆదేశంపై కర్షకుల హర్షాతిరేకాలు పల్లెపల్లెనా పండుగ వాతావరణంలో సంబురాలు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పొలాల వద్ద వేడుకలు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు రైతు బాంధవుడు కేసీఆర్ రుణమాఫీ చేస్తానని రైతులకు ఇచ్చిన మాట సీఎం కేసీఆర్ నిలబెట్టుకున్నారని కోకట్ సర్పంచ్ కృష్ణ తెలిపారు. శుక్రవారం యాలాల మండలం కోకటి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా తో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సహాయం దేశంలోని మరే రాష్ట్రంలో అందించ లేదని తెలిపారు. రైతులకు గతంలో ఇచ్చిన వరభద్రుడు మాట ప్రకారం రుణమాఫీ చేస్తానని చెప్పడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మధు, సుధన్ రెడ్డి మాణిక్యం రైతులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి లక్ష్యం

మైనారిటీ సంక్షేమ ప్రభుత్వం మన ప్రభుత్వం

- అభివృద్ధికి నిధులను అందించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ధన్యవాదాలు
- సర్పంచ్ శ్రీనివాస్

యాలాల్, ఆగస్టు 4, మనం న్యూస్ : మైనార్టీ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఐదు లక్షల ఎస్డిఎఫ్ నిధులతో నిర్మించ తలపెట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తాండూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి యాలాల్ మండల కేంద్రానికి మైనార్టీ సంక్షేమం కొరకు రు.2 కోట్లు మంజూరు చేశారన్నారు. అందులో భాగంగా ఐదు లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో కాంపౌండ్ వాల్ ఏర్పాటు కొరకై ఈరోజు పనులను ప్రారంభించామన్నారు. గ్రామంలో కుల

మతాలకతీతంగా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్లే దిశగా కృషి చేస్తున్నానన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ ముందుకు సాగుతున్నానన్నారు. రాజకీయపరంగా తనకు ఇంత మంచి గుర్తింపు లభించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాన న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు అక్బర్ బాబా, మైనార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

- సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బషీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్)

బషీరాబాద్, ఆగష్టు 4, మనం న్యూస్: బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు శుక్రవారం రోజు రైతు రుణ మాఫీ ప్రకటన చేయడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంలో బషీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్) సొసైటీ చైర్మన్ వెంకట రామి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు రైతు బంధువుడుగా రుణమాఫీ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు రైతు బీమా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ ఎన్నో సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో చేయడం జరిగింది కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత చర్యల వల్ల రైతులకు రుణమాఫీలో కొంత జాప్యం జరిగిందని అన్నారు రైతులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలుగా ఉండాలని కెసిఆర్ ఆకాంక్షాన్ని అన్నారు. గ్రామ గ్రామాలలో రైతుల రుణమాఫీ కావడంతో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రాములు నాయక్ డైరెక్టర్ నర్సిరెడ్డి మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రవీందర్ సింగ్ పవన్ ఠాకూర్ నరేష్ చౌహాన్ నర్సింలు సాయిలు గౌడ్ జగదీష్ రాజన్న సిద్దు అబ్దుల్ రజాక్ సునీల్ ప్రసాద్ శంకర్ శరణప్ప బసప్ప రత్నప్ప నరసి ంహులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసీలు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టులో రాహుల్ గాంధీకి ఊరట

- బీజేపీ ప్రభుత్వానికి చెంపపెట్టు
- తాండూర్ డివిజన్ యూత్ అధ్యక్షులు బోయ అశోక్ కుమార్

తాండూర్, ఆగస్టు 4, మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ ఎదుగుదలను చూడలేక పార్లమెంటులో ఆయన వేసే ప్రశ్నలకు జవాబు చెప్పలేక ఎలాగైనా రాహుల్ గాంధీని పార్లమెంటులోకి కాలు పెట్టకుండా చేయాలనే ఉద్దేశంతో పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేస్తు, సూరత్ కోర్టులో తీర్పు వెళ్ళబడింది, దానికి సవాల్ గ సుప్రీంకోర్టుకు వెళ్లడంతో రాహుల్ గాంధీ శిక్షపై సుప్రీం స్టే విధించడం పై హర్షం వ్యక్తం చేసిన తాండూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ అశోక్ కుమార్ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ విధానాలకు వ్యతరేకంగా పోరాడుతున్న రాహుల్ గాంధీ అక్రమ కేసులతో భాజపా వేసిన పరువు నష్టం దావా పై సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వడం తాండూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ అశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాడు తూ ప్రభుత్వాన్నీ ప్రశ్నిస్తున్నారనే అక్కసుతో కేసు బనాయించి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో వరం

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ఎల్బీనగర్, ఆగస్టు 4, (మనం న్యూస్): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో వరం లాంటిదని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఫేస్ 3 కి చెందిన వినోద్ అనే వ్యక్తి కాలి ఆపరేషన్ చేయించుకోగా ఆర్థిక ఇబ్బందులతో స్థానిక నాయకులను సంప్రదించగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయానిధి నుండి రూ 60,000 చెక్కు మంజూరు చేయించి గురువారం లబ్ధిదారులకు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం లోనే ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయ న్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, బీడీ కార్మికులకు , నేతన్న లకు పింఛన్లు అందించిన ఘనత కెసిఆర్కి దక్కుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, ప్రధాన కార్యదర్శి సిద్దగోని వెంకటేష్ గౌడ్, మురళీధర్ రెడ్డి, పబ్బు శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ కాలనీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్, ఆగస్టు 4, (మనం న్యూస్): అష్టలక్ష్మి దేవాలయం ఫౌండర్ చైర్మన్, వాసవి కాలనీ అధ్యక్షుడు, ఆధ్యాత్మిక వేత్త, సేవ తత్పరుడు గొరిశెట్టి చంద్ర శేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయ కులు, అష్టలక్ష్మి దేవాలయం సభ్యులు చిలుక ఉపేందర్ రెడ్డి చంద్ర శేఖర్ గుప్త శాలువా కప్పి దేవత మూర్తుల విగ్రహాలను అందజేశారు. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్ర మాలు నిర్వహించాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయిత అంజయ్య, గొరిశెట్టి అరుణ్, మాలే అనిల్ తదితరులు ఉన్నారు.

ఘనంగా రితేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

- తాండూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు
- అనిల్ బాండ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో

తాండూరు, ఆగస్టు 4, మనం న్యూస్: ఆలయాల్లో ప్రత్యేక పూజ లు, కేక్ కటింగులు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తాండూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ, బస్టాండ్ రైల్వే స్టేషన్ ఇతర ప్రాంతాలలో అన్నదాన కార్యక్ర మం, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్లోళ్ల గంగాధర్, జావేద్ హుస్సేన్, కల్వరాజ వంశీ, రఫిక్, ఇలియాస్, రజక నరసింహ, అబ్రహార్ లాల, సందీప్ రెడ్డి, ఎబినేజర్, శేఖర్, అర్జున్, అశోక్, రాజు, దీపక్ టకుర్, ఇమ్ము, తదితరులు పాల్గొని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో రితేష్ రెడ్డికి వీడియో కాల్ చూపించుకుంటూ కేక్ను కట్ చేసి జన్మదిన శుభా కాంక్షలు తెలుపుతూ. హాజరైన, అభిమానులు ఒకరినొకరు కేక్ తినిపిం చుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపు కున్నారు. అనంతరం అనిల్ బాండ్, అభిమానులు మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులు, ప్రజల అండదండలతో నిండు నూరేళ్ళు సుఖ సంతషాలతో ఆయు రారోగ్యాలతో వర్ధిలాలని ఆకర్షించారు.

వనస్థలిపురం నూతన ఏసిపి యస్ భీంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ రాంప్రశాంత్ రెడ్డి.

– ఎల్బీనగర్ ఆగస్టు 4 (మనం న్యూస్)

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

- ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్

ఎల్బీనగర్, ఆగస్టు 4, (మనం న్యూస్): కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతులు తీసుకున్న పంట రుణాలను ఒక లక్ష రూపాయల వరకు మాఫీ చేస్తామని ప్రకటించడంతో ఈ రోజు ఉదయం బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం రైతు బజార్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్, సామ రమణా, జిన్నారం విటల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రైతు బజార్లోని రైతులతో కలిసి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తర్వాత రైతుబజార్లో కూరగాయలు అమ్ముకునే రైతులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ సియం రైతుల పక్షపాతి అని, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చంద్రయ్య, శ్రీనివాస రెడ్డి, ఉదయ్ రెడ్డి, లింగమ్మ, అనిత, ఉపేందర్ రెడ్డి, యాదమ్మ. నగేష్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నక్క వెంకట స్వామి యాదవ్, మెట్టు వెంకట్ రెడ్డి, మహ్మద్, నాగరాజు గౌడ్, చంద్రకాంత్ గౌడ్, సుదర్శన్ రెడ్డి సంతోష్ గౌడ్, కోటేష్, జువ్వగాని రాజు గౌడ్, కృష్ణ గుప్తా, రామ లక్ష్మణ్, సిలుమర్తి శేఖర్, రవి చందర్, అంజయ్య, శ్రీను, సామ సాయి, పార్వతి, స్వప్న, హరి ప్రసాద్, రమణ, నాగరాజు ముదిరాజ్, హరి గౌడ్, సన్నీ, విజయ, రామ లక్ష్మి, శశికళ, లీలావతి, ప్రసన్న, నాగలక్ష్మి, కళ్యాణి పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

- అధ్యక్షుడు పెండ్యాల నగేష్

ఎల్బీనగర్, ఆగస్టు 4, (మనం న్యూస్): ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పక్షపాతి అని ఆర్కే పురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. రైతులకు లక్ష రూపాయల వరకు రుణాలు మాఫీ చేసినందుకు గాని ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ లాంటి పథకాలతో రైతులను రాజును చేసిన ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్కి దక్కుతుంద న్నారు. ఈ పథకాలతో పాటు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ను అందజేస్తు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామాచారి, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, ముప్పిడి లింగస్వామి గౌడ్, కంచర్ల శేఖర్, వెంకటేష్ గౌడ్, దుబ్బాక శేఖర్, జగన్, శ్రీరాములు, రమేష్, దేవేందర్, మహిళా అధ్యక్షురాలు లిక్కీ ఊర్మిళా రెడ్డి, అను రాధ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సహాయనిధి సేకరణ

పరిగి ఆగస్టు 4 మనం న్యూస్ : పరిగి పట్టణంలో సిపిఎం నాయకులు అకాల వర్షాల వల నష్టపోయిన ప్రజల కోసం సహాయనిదినీ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య మాట్లాడుతూ నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని 100 కోట్లకు సహాయ నిధిని పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపాల్ హబీబ్ సత్తయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

పెన్‌పహాడ్, ఆగస్టు 04, మనం న్యూస్: తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ భాణాల శ్రీను మాటాడుతూ. తల్లిపాలు అప్పుడే పుట్టిన బిడ్డలకు శ్రేష్టమని పిల్లల ఎదుగుదలకు దోహదం చేస్తాయని తెలిపారు. భవిష్యత్‌లో వ్యాధినిరోదక శక్తిని పెంచుతుందనిసూచించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, ఎంపిఓ నరేష్, ఎపిఎం అజయ్, ఎపిఓ రవి, ఐసిడిఎస్ సిబ్బంది అనిఫా, అంగన్‌వాడీ సిబ్బంది ఊర్మిళ, విజయ సుజాత, విఓఎల్ మమత, సరిత, ఆశా కార్యకర్తలు కవిత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. సూర్యాపేటః మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, పురపాలక పరిపాలన శాఖ సంయుక్తంగా ఈ నెల 7 వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు నాగమణి, టీచర్లు ప్రభావతి, పద్మ, వసంత, శిరీష, ఆర్‌పిలు, విజయరాణి, రేణుక, ఆయాలు రాణి, శ శిరేఖ, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో రావణ కాష్టం సాగుతుంది

సూర్యాపేట టౌన్, ఆగస్టు 04, మనం న్యూస్: ఆదివాసీల భూములను కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పడానికే ప్రధాని మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, అందులో భాగంగానే మణిపూర్‌లో రావణ కాష్ఠం కొనసాగుతుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కూమార్ అన్నారు. శుక్రవారం పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని స్థానిక స్పందన డీగ్రీ కళాశాలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మణిపూర్‌లో కుకీ, నాగ ఆదివాసి మహిళలపై అత్యంత అమానుషమైన నగ్నంగా ఊరేంగిపు చేసి అత్యాచారం చేసిన నిందితులను బైరాన్ సింగ్, నరేంద్రమోడీ ప్రభుత్వాలు కఠినంగా శిక్షించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని దీనిని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. రెండు ఆదివాసి తెగలపై జరుగుతున్న హింసకాండను చేపట్టిన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, గోపినాథ్, సైదులు, జనార్ధన్, నర్సయ్య, మధు, వెంకట్, బాలస్వామి, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌లో ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

పెన్‌పహాడ్, ఆగస్టు 04, మనం న్యూస్: మండల కేంద్రంలోని తపాలకార్యాలయంలో ఆధార్‌కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధార్ సేవా కేంద్రం నందు వినియోదారుల తప్పులను సరిచేసుకునే వీలుంటుందని, దీంతోపాటుగా మోబైల్ లింక్ చేయడం, కొత్త ఆధార్‌కార్డులను తీయబడునని మండల బ్రాంచ్ పోస్టుమాస్టర్ కోటేశ్వర్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ గోవింద్, బిపిఎం మాధవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్మికుల ముందస్తు అరెస్టు

తిరుమలగిరి, ఆగస్టు 04, మనం న్యూస్: గత 30 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులు చలో అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పంచాయితీ కార్మికులను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అదుపులోకి తీసుకున్నవారిని అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తర్వాత విడిచిపెట్టారు. అరెస్టు అయిన వారిలో శ్యామల, నాగయ్య, భద్రు, మహేష్, ఉన్నారు.

నూతన తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి, ఆగస్టు 04, మనం న్యూస్: ఇటివల సాధారణ బదీలలో భాగంగా మండలానికి నూతనంగా వచ్చి, బాధ్యతలను స్వీకరించిన ఎమ్మార్వో యాదగిరి రెడ్డిని శుక్రవారం వెంపటి, సూర్యాతండా సర్పంచ్‌లు అబ్బగాని పద్మాసత్యనారాయణగౌడ్, లకావత్ యాకూనాయక్‌లు, బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు రచ్చనవీన్‌లు కలిసి శాలువాతో సత్కరించి పూలబోకేను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరుగు మురళీ, అంబేద్కర్, దినేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

సూర్యాపేట, ఆగస్టు 04, మనం ప్రతినిధి: వర్షాకాలం కావడంతో వచ్చే సీజనల్ వ్యాధులు, కండ్ల కలక ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం జిల్లా, మండల వైద్యాధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు వ్యక్తిగత, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తీసుకునే ఆహారంలో తాజా కూరగాయాలు, ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, దోమలు ప్రబలకుండా ఇళ్ల చూట్టు నీరు నిలువలేకుండా చూసుకోవాలని, జ్వరం వచ్చినట్లయితే వెంటనే సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకుని, తగు చికిత్సను పొందాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, హస్టళ్లలోని విద్యార్థులకు కండ్ల కలక వ్యాప్తి చెందకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, కళ్లకలక వచ్చినవారు తోటి విద్యార్థులతో జాగ్రత్తగా మెలగాలని, చేతి రుమాలు, టవాలు, దుప్పటి వంటివాటిని ఇతరులతో పంచుకో కూడదన్నారు. వైద్యుల సూచనలు తప్పక పాటించాలన్నారు. ప్రతి రోజు ఒక పాఠశాల, హస్టల్‌ను సందర్శించి కంటి పరీక్షలను చేపట్టాలని, ఆర్‌బిఎస్‌కె టీమ్‌లు కంటి పరీక్షలకు రెండు రోజులు నిర్వహించాలని పేర్కొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

పాలకీడు, ఆగస్టు4, మనంన్యూస్: మండ పరిధిలోని ముసిఒడ్డు సింగారం ప్రాథమిక పాఠశాల నందు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులక శుక్రవారం నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... లయన్స్‌క్లబ్ నేరేడచర్ల ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని విద్యార్థులందరూ చక్కగా చదువుకుని ఉన్నతస్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కేవి సత్యనారాయణ, ఎంజీఎప్ కట్ట శ్రీనివాస్‌రెడ్డి, జోనల్ చైర్మన్ బట్టు మధు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మాలోత్ బాలునాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోప, ఉపాధ్యాయులు యూసుప్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు వజ్రాయుధం లాంటిది

పాలకీడు, ఆగస్టు4, మనంన్యూస్: మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ప్రేమలత, కందగట్ల అనంతప్రకాష్‌లు మాట్లాడుతూ. ప్రపంచ దేశాలలో కూడా తల్లిపాలు శ్రేష్టమైనవని బిడ్డకు వజ్రాయుధం లాంటిదని ప్రకటించారని బిడ్డపుట్టగానే ముర్రుపాలు తాగించాలని తల్లిపాలు అమృతం లాంటివని తల్లిపాలను బిడ్డకు 3సంవత్సరాలు త్రాగించడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించుకోవాలని, అంగన్వాడీ కేంద్రాలందిస్తున్న పౌష్టిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 5సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలని బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీకార్యదర్శి ఉప్పెల్లి బాబు, అంగన్వాడీ టీచర్లు దేవరకొండ జానకమ్మ, ఆశవర్కర్లు పిన్నెల్లి జ్యోతి, నాగసుకన్య, మాధవి, సుజాత, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

18 వరకు టెండర్ దరఖాస్తు చేయవచ్చు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 04, మనం న్యూస్: సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న 99 మద్యం దుకాణాలకు ఈ నెల 18 వరకు టెండర్ల ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి కె అనిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టెండర్ ద్వారా వచ్చిన ధరఖాస్తులను ఈ నెల 21 తేదిన స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్‌లో డ్రా పద్ధతిలో మద్యందు కాణాలను కేటాయించడం జరుగుతుందని, ఎంపిక అయిన అభ్యర్థి 20 23-25 వరకు దుకాణాలను నడపడం జరుగుతుందని పేర్కొన్నారు. గౌడ సామాజిక వర్గానికి 27, ఎస్సీ 10, ఎస్టీ 03, జనరల్ 59 మొత్తం 99 దుకాణాలను కేటాయిస్తున్నట్లు తెలిపారు.

రైతు బీమా పథకానికి దరఖాస్తు చివరి రోజు నేడే

నడిగూడెం, ఆగస్టు 04, (మనం న్యూస్): 6వ విడత రైతు బీమా పథకానికి దరఖాస్తు తేది నేటితో ముగుస్తుందని రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎ. రాజగోపాల్ తెలిపారు. శుక్రవారం వ్యవసాయ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్త పట్టాదారు పాసుపుస్తుకం వచ్చిన రైతులు, పట్టా పుస్తకం కలిగి ఇంత వరకు దరఖాస్తు చేసుకొని రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. చివరి తేది ఆగస్ట్ 5వరకు మాత్రమే ఉన్నందున రైతుల ఉపయోగించుకోవాలన్నారు. 2023 పట్టాదారు పాసుపుస్తకం, దరణిలో డిజిటల్ సంతకం అయి 18 జూన్2023వ తేది పాస్‌బుక్ వచ్చిన రైతులు మాత్రమే అర్హులని తెలిపారు. కావాల్సిన పత్రాలు 1. దరఖాస్తు ఫాం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డ్, రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 18జూన్ 2023వ తేది వరకు డిజిటల్ సంతకం అయిన ఆన్‌లైన్ పేపర్ 18 సంవత్సరాలు నండి 59 సంత్సరాల లోపు ఉండాలన్నారు. 14ఆగస్టు 1964 నుండి 14 ఆగస్టు 2005తేది మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమాకి అర్హులని పూర్తి వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

కరోనాలో కష్టపడి పని చేస్తే అరెస్టులే
మాకు బహుమానమా

పెన్‌పహాడ్, ఆగస్టు 04, (మనం న్యూస్)ః కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలు నిలపటానికి మా ప్రాణాలను ఎదురు వడ్డీ కష్టపడిన మాకు తెలంగాణ ప్రభుత్వం అరెస్టులను బహుమనంగా ఇచ్చిందని మండలంలోని సెకండ్ ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ చలో అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తున్న తమను ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తుంటే తమ పోరాటాన్ని పట్టించుకోకపోగా జులై26న ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని వారు తెలియజేశారు. ఆనోటిఫికేషన్‌లో కూడా గతంలో 2018లో నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు 30 మార్కులు వెయిటేజ్ ఇచ్చి అప్పుడు 20 మార్కులు వెయిటేజ్ ఇచ్చి ఇప్పుడు 20 మార్కులకు కుందించారన్నారు. వాస్తవానికి ఇప్పుడు 40 మార్కులు వేయిటేజీ ఇవ్వాల్సి ఉండగా సగానికి సగం కుదించటమేందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నోటిఫికేషన్ రద్దుతో పాటు రెండవ ఏఎన్ఎంలందరిని బేషరతుగా రెగ్యురేషన్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేస్తున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న తమను తెల్లవారుజామునే అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం దారుణమైన చర్యన్నారు. ఈకార్యక్రమంలో దుర్గ భవాని, జాన్సీ, అనుష, ప్రవళిక, మనీషా తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నడిగుడెం, ఆగస్టు 04, మనం న్యూస్: అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రజా సంఘాల మండల కన్వీనర్ బెల్లం కొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయితీ కార్మికులు తమ సమస్యలను తీర్చాలని ముఖ్య మంత్రి కేసిఆర్‌కు విన్నవించేందుకు అసెంబ్లీకి బయలుదేరుతున్నారనే సమాచారంతో పంచాయితీ కార్మికులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా అరెస్టులు చేసి, ఇబ్బందులకు గురి చేయడం ప్రభుత్వానికి తగదని, తమ న్యాయమైన డిమాండ్లలు నేరవేరేవరకు పోరాటం ఆగదని నినదించారు. అరెస్టైయినవారిలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, కార్మికులు చిమ్మట నాగరాజు, సుభానీ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటమ్మ, ఉపేంద్ర, లక్ష్మీ, సైదమ్మ, సునీత తదితరులు ఉన్నారు.

సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట టౌన్, ఆగస్టు 04, మనం న్యూస్: ఈ నెల 24 వరకు వివిధ తేదిల లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సదరం క్యాంపుల ను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీ ణాభివృద్ధి అధికారి కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నే డు, 19 తారీఖులలో దగ్గరలోని మీసేవ కేంద్రాలలో ఆధార్ కార్డు, పాస్ ఫోటోను తీసుకుని వెళ్లి స్లాట్ బుక్ చేసుకోని నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో క్యాంపు హజరుకావాలన్నారు. ఆగస్టు నెలకు మొత్తంగా 3 45 స్లాట్ లు విడుదల చేయడం జరిగిందని, రూ. 35 స్లాట్ బుకింగ్ ఫీజును చెల్లించాలని, సర్టిఫికేట్‌లో 40 శాతం కన్నా తక్కువగా ఉంటే రిజక్ట్ అవుతుందని పేర్కొన్నారు. క్యాంపులను ఈనెల 10, 17, 24 తేదీ లలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్, ఆగస్టు4, మనంన్యూస్: హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివద్ధి ప్రదాత, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పలుసేవా కార్యక్రమాలలో భాగంగా పట్టణ మైనార్టీ నాయకులు మహమ్మద్ షఫీ సహకారంతో 500బాక్సుల పౌష్టికాహారాన్ని పేదల పంపీణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, సీనియర్ నాయకులు అట్లూరి హరిబాబు, గోల్డ్ పిచ్చయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, చిలకబత్తిని సౌజన్య ధనుంజయ, దొంగరి మంగమ్మ, గుండా ఫణికుమారి, యరగాని గురవయ్య, సోమగాని ప్రదీప్, చంద్రమౌళి, చంటి, కోలపూ డి.దయాకర్, రాము, కస్తాల రామకృష్ణ, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 04, మనం న్యూస్: స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని టిపిసిసి అధ్యక్షుడు పటేల్ రమేష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ 3వ రోజు స్థానిక 27వ వార్డు ప్రియాంక కాలనీలో ఆపార్టీ నాయకులు శనగాని రాంబాబు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నీళ్లు నిధులు, నియామకాల కోసం కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సిఎం కేసిఆర్ పాలనలో గత 9 సంవత్సరాలుగా యువత పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. స్థానికేతరుడు మంత్రి జగదీష్‌రెడ్డి హయంలో పేట నియోజకవర్గంలో సాండ్, ల్యాండ్, వైన్, మైన్‌ల మాఫియాదే ఇష్టారాజ్యంగా తయారైందనిపేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు చైతన్యవంతులని రానున్న ఎన్నికలలో మంత్రికి తగిన రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పార్టీ అని, ఓటర్లు కాంగ్రెస్‌వైపే మొగ్గు చూపుతారనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు షఫీ ఉల్లా, పెద్దిరెడ్డి రాజా, ఎస్‌కె ఫారూక్, నామ ప్రవీణ్, పిల్లల రమేష్‌నాయుడు, మధు, తదితరులు పాల్గొన్నారు.

మేయర్ గారూ.. మా బాధ తీర్చరా..?

- నడి రోడ్డుపై విద్యుత్ స్తంభాలు
- ప్రమాదకరంగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఛాంబర్
- కరీంనగర్ మేయర్ ఇంటి సమీపంలోనే ఈ దుస్థితి

కరీంనగర్, ఆగస్టు 4 (మనం న్యూస్): స్మార్ట్ సిటీ పథకం కింద నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నాం.. రాష్ట్రంలోనే కరీం నగర్‌ను రెండవ అతి పెద్ద నగరంగా ఆవిష్కరిస్తున్నామంటూ ప్రజాప్రతి నిధులు, అధికారులు ఇస్తున్న ప్రకటనలు ఆచరణంలో మాత్రం కానరావడం లేదు. నగరంలో నిర్వహిస్తోన్న పనుల్లో నిర్లక్ష్యం, పర్య వేక్షణా లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే నగర వ్యాప్తంగా చేపడుతోన్న వివిధ అభివృద్ధి పనుల పట్ల విపక్షాలు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నప్పటికీ జరిగిన లోపాలను సరిదిద్దే ప్రయత్నాలు మాత్రం కానరావడం లేదన్న అపవాదును నగర పాలక సంస్థ ఎదు ర్కొంటోంది. స్వయానా నగర మేయర్ సునీల్ రావు ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న రోడ్డు పరిస్థితే దీనికి అద్దం పడుతోంది. మేయర్ ఇంటి సమీపంలోని రోడ్డు పరిస్థితి చూస్తే, పనుల నిర్వహణ సందర్భంగా ప్రదర్శించిన నిర్లక్ష్యం, సంబంధిత అధికారుల పర్యవేక్షణా లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అక్కడ పరిస్థితి చూస్తే దశాబ్దాల కాలం క్రితం రోడ్డు నిర్మించినట్లుగా కనిపిస్తోంది. రోడ్డు మధ్యలో నిర్లక్ష్యంగా వదిలేసిన విద్యుత్ స్తంభాలు, శిథిలావస్థకు చేరుకుని ప్రమాద కరంగా పరిణమించిన అండర్ గ్రౌండ్ డ్రేనేజీ ఛాంబర్‌లు దర్శనమి స్తున్నాయి. నడి రోడ్డులో ఉన్న విద్యుత్ స్థంభాలతో పాటు వాటికి సమీపంలోనే అండర్ గ్రౌండ్ డ్రేనేజీ పూర్తిగా కుంగిపోయి పలు ప్రమా దాలకు కారణమవుతున్నాయి. కనీసం ముప్పయి ఫీట్లయినా లేని రోడ్డు మధ్యలో విద్యుత్ స్థంభంతో పాటు దాని పక్కనే పాత స్తంభాన్ని ఉంచడంతో ఆ ప్రాంతం నుంచి వాహనాలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందు లెదురవుతున్నాయి. రోడ్డు మధ్యలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కుంగి పోయి ఉండి అనేక ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ రోడ్డు వెంట వెళ్లే ద్విచక్రవాహన దారులు దీని బారిన పడి గాయాల పాలైన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా మేయర్ స్పందించి ఈ ప్రాంతం లో విద్యుత్ స్తంభాన్ని రోడ్డు మధ్యలోనుంచి తొలగింపజేసి, అండర్

గ్రౌండ్ డ్రైనేజీ ఛాంబర్‌లను సరిచేయించాలని స్థానికులు కోరుతున్నారు.

గురుకులాల్లో దళిత విద్యార్థులకు సీట్లు పెంచాలి

- అసెంబ్లీలో గళం వినిపించిన డా.రసమయి

తిమ్మాపూర్, ఆగస్టు 4, (మనం న్యూస్): దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో మెరుగైన విద్యను అందించాలనే సంకల్పంతో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్, మాన కొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమా వేశంలో ప్రస్థావించారు. గురుకుల పాఠశాలలో సీట్లు సరిపోవడం లేదని, ప్రభుత్వం సీట్ల సంఖ్య పెంచడంతో పాటు గురుకుల సీటు కోసం దరఖాస్తులు చేసుకున్న దళిత విద్యార్థులకు తప్పకుండా సీటు ఇవ్వాలని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. గురుకుల పాఠశాలలో సీటు వస్తే విద్యార్థుల తల్లిదండ్రులు పండుగ చేసుకుంటు న్నారని, ప్రభుత్వం సీట్ల సంఖ్య పెంచాలని కోరారు. గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మాణం చేయించాలని, మానకొండూర్ నియో జకవర్గంలో 6 గురుకుల పాఠశాలలు ఉన్నా యన్నారు. రాబోయే రోజుల్లో గురుకుల సీట్ల కోసం పోటీ పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం సీట్ల సంఖ్య పెంచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు చాలా మంది మెడికల్ కళాశాలల్లో, ఐఐటీలో సీట్లు సాధిస్తున్నారని, అమెరికా వంటి ఉన్న త దేశాలకు వెళ్తున్నారని, గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని ఎమ్మెల్యే రసమయి సభలో వివరించారు.

18 వరకు మద్యం దుకాణాల టెండర్ల గడువు

- జిల్లా మద్య నిషేధ, అబ్కారీ అధికారి శ్రీనివాసరావు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 4 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లాలో 2023-25 సంవత్సరాలకు గాను నిర్వహించనున్న మద్యం దుకాణాల నిర్వహణకు శుక్రవారం నుంచి ఈ నెల 18వ తేదీ వరకు టెండర్లు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా మద్యనిషేధ, అబ్కారీ అధికారి పి. శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కరీంనగర్ లోని అర్బన్ ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18న సాయంత్రం 5 గంటల వరకు కరీంనగర్ అర్బన్ స్టేషన్ లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 94 షాపులకు గాను కరీంనగర్ అర్బన్ స్టేషన్ పరిధిలో 21 షాపులు, రూరల్ స్టేషన్ పరిధిలో 26షాపులు, తిమ్మాపూర్ స్టేషన్ పరిధిలో 14 షాపులు, హుజూరాబాద్ స్టేషన్ పరిధిలో 17, జమ్మికుంట స్టేషన్ పరిధిలో 16 షాపులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 3 స్లాబులుగా 65 లక్షలు, 55 లక్షలు, 50 లక్షలుగా నిర్ణయించబడ్డాయని, జిల్లాలోని 94 షాపులకు గాను 17 గౌడ సామాజిక వర్గం, 9 షాపులు ఎస్సీలకు రిజర్వ్ చేయనున్నట్లు తెలిపారు. వీటికి సంబంధిచి కుల ధ్రువీకరణ పత్రం సర్టిఫికెట్ జత చేసి లేదంటే అండర్ టేకింగ్ సమర్పించాలని సూచించారు. ఈ షాపులకు 21వ తేదీన కలెక్టర్ అధ్వర్యంలో డ్రా తీయనున్నట్లు పేర్కొన్నారు. డ్రా లో ఎంపికైన దరఖాస్తుదారులు 22వ తేదీ లోగా మొదటి ఇన్‌స్టాల్ మెంట్ అమౌంట్ చెల్లించాలని సూచిం చారు. ఆసక్తి గల వారు రెండు లక్షల రూపాయల విలువైన డిమాండ్ డ్రాఫ్ట్, మూడు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్, పాన్ కార్డ్ జిరాక్స్ సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అసి స్టెంట్స్ ఎక్సైజ్ సూరింటెండెంట్ తాతాజీ, సిఐలు ఇంద్రప్రసాద్, నాగేశ్వర్ రావు, తిరుమలత, అక్బర్ హుస్సేన్, దుర్గాభవాని, ఎస్సైలు, రూప, స్వప్న, కబీర్, శ్రీనివాస్, శ్రీకాంత్, సింధు, తదితరులు పాల్గొన్నారు.

అడ్డదిడ్డంగా సాగుతోన్న స్మార్ట్ సిటీ

పనులపై బీజేపీ నాయకులు నోరు మెదపరా..?

- బీజేపీ కార్పొరేటర్లు కేంద్ర ప్రతినిధికి ఫిర్యాదు ఎందుకు చేయలేదు..?
- ఎంపీకి చిత్తశుద్ధి ఉంటే సమీక్ష నిర్వహించాలి
- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఆగస్టు 4, మనం న్యూస్: నగరంలో అడ్డదిడ్డంగా సాగు తోన్న స్మార్ట్ సిటీ పనులపై బిజెపి ప్రజాప్రతినిధులు, నాయకులు నోరెం దుకు మెదపడం లేదని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. పనుల నిర్వహణను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర ప్రతినిధి వద్ద లోపభూయిష్టంగా సాగుతోన్న పనుల గురించి బిజెపికి చెందిన కార్పొరేటర్లు ఎందుకు ఫిర్యాదు చేయలేదన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ స్థానిక ఎంపి బండి సంజయ్‌కు చిత్తశుద్ధి ఉంటే తక్షణ మే స్మార్ట్ సిటీ పనులపై సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. రెండు నెలల క్రితం టవర్ సర్కిల్ ప్రాంతంలో స్మార్ట్ సిటీ పనుల నాణ్యత లోపంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బండి సంజయ్ కుమార్ కేంద్ర స్మార్ట్ సిటీ అధికారుల దష్టికి ఎందుకు తీసుకెళ్ళలేద న్నారు. బిఆర్ఎస్‌కు బి టీమ్ కాబట్టేనా అని ఆయన ప్రశ్నించారు. స్మార్ట్ సిటీ పనులు నాణ్యత లోపంతో అశాస్త్రీయంగా జరుగుతున్నాయని ఎన్నో సార్లు నగర కాంగ్రెస్ క్షేత్ర స్థాయికి వెళ్లి పాలకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. వాటిని నిరూపించేందుకు తామిప్పుడు ఆధారాలతో సిద్ధంగా ఉన్నామ న్నారు. ఓవైపు పనులు అస్తవ్యస్తంగా జరుగు తున్నా, కేంద్ర స్మార్ట్ సిటీ ప్రతినిధి మాత్రం పనుల నిర్వహణ పట్ల కితాబునివ్వడం ఆశ్చర్యంగా ఉందని వ్యాఖ్యానించారు. బిజెపి కార్పొ రేటర్లు ఎలాంటి ఫిర్యాదునివ్వ కపోవడం, పనుల నిర్వహణను సమర్థించినట్లేనా..? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా టవర్ సర్కిల్ వద్ద దెబ్బ తిన్న ఫుట్ పాత్, విద్యా నగర్ లో కొన్ని ఇండ్ల మటుకు రోడ్డు వెడల్పు తగ్గించి ఫుట్ పాత్ వేయకుండా వదిలేసిన ఫోటోలు, ఎన్టీఆర్ ఆటోనగర్ లో మురికి కాలువకు అడ్డంగా డంప్ యార్డ్ వెళ్ళే రోడ్డు వేసిన ఫోటోలు నరేందర్ రెడ్డి ప్రదర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దన్న సింగ్,ఎండి చాంద్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జిలకర రమేష్,మామిడి సత్యనారాయణ రెడ్డి, కంకణాల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత దినోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి

రామకృష్ణాపూర్, ఆగష్టు 04, (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్వర్యంలో ఆగష్టు 7వ తేదీ సోమవారం రోజున జాతీయ చేనేత దినోత్సవం సం దర్భంగా నిర్వహించే ర్యాలీలో పట్టణ పద్మశాలి కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం అధ్యక్షులు వనం సత్యనారాయణ కోరారు. ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి అడెపు తిరుపతి, స్టీరింగ్ కమిటీ సభ్యులు బొద్దుల మల్లేష్, కృష్ణ, కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృతిక తల్లిదండ్రులను పరామర్శించిన మేయర్ సునీల్‌రావు

- బాధితులకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించిన మేయర్

కరీంనగర్, ఆగస్టు 4 (మనం న్యూస్): శ్రీహరినగర్ లో గత నెల 27న అదృశ్యమై మృతి చెందిన బాలిక కృతిక(3) తల్లి దండ్రులను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పరా మర్శించారు. చిన్నారి మృతి చెందిన తీరుపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత కొంత కాలం క్రితం మధ్యప్రదేశ్ నుండి బతుకుదెరువు కోసం వలస వచ్చి శ్రీహరినగర్‌లో జీవనం కొన సాగిస్తున్న చిన్నారి తల్లిదండ్రులు యశ్వంత్ రావు, సబీతలను టూ టౌన్ పోలీస్ అధికారులతో శుక్రవారం మేయర్ యాదగిరి సునీల్ రావు స్వయంగా కలిసి పరామర్శించారు. చిన్నారి అదృ శ్యమై మృతి చెందిన తీరును అడిగి తెలుసు కున్నారు. ఈ సంద ర్భంగా చిన్నారి తల్లిదండ్రులకు సొంతంగా 50 వేల రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కచ్చు రవి, టూ టౌన్ సీఐ రాంచందర్ రావు, బీఆర్ఎస్ నాయ కులు కర్రె అనిల్, స్తానికులు మనోహర్, మనోహర్ రావు తది తరులు పాల్గొన్నారు.

జైనుల కాలం నాటి విగ్రహాలకు రక్షణ కల్పించాలి

- నర్సింహులపల్లి గ్రామస్తులు

కరీంనగర్, ఆగస్టు 4 (మనం న్యూస్): జిల్లాలోని గంగాధర మండలం నర్సింహులపల్లి గ్రామంలో 2018, 2020 సంవత్స రాల్లో బయటపడ్డ జైనులకాలం నాటి పార్శ్వనాథుడు, వృషభ నాథుడు విగ్రహాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం విగ్రహాలను ఏర్పాటు చేసిన స్థలం వద్ద ఆందోళన నిర్వహించిన గ్రామస్తులు మాట్లాడుతూ విగ్రహా లు బయటపడ్డ సమయంలో అప్పటి కలెక్టర్, ఆర్కియా లజీ శాఖ అధికారులు వచ్చి వాటిని ఇక్కడి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామ పంచాయితీ ఆధీనంలో భద్ర పర చాలని తెలిపినా, ఇప్పటి వరకు వాటికి సరైన భద్రత కరవైందన్నారు. ఇదే అదనుగా భావించిన కొంతమంది వ్యక్తు లు వాటిని ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించే యత్నాలు సాగిస్తు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు తక్షణం స్పందించి గ్రామ పరిసరాల్లో ఉన్న ప్రభు త్వ భూమిలో ఆలయం నిర్మించి, భద్రత పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాచమల్ల భాస్కర్, ఒగ్గ శ్రీనివాస్, తోట వెంకటేష్, సుంకరి వెంకటేష్, దోమకొండ మల్లేష్, రాగం మహేష్, పురుమల్ల కరుణాకర్, కంది అరవింద్, కొత్త అంజి, గుంట అనిల్, శివరాత్రి చందు, గుంట మల్లేష్, పురుమల్ల రవి, ఇరుగురాళ్ల మహేష్, బైరి శేఖర్, మంద గణేష్, తడగొండ విజయ్, దూలం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సేవలో వీడీడీఏ కార్యదర్శి సమ్మయ్య

వేములవాడ, ఆగస్ట్ 4, (మనం న్యూస్): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కార్యదర్శి సమ్మయ్య దర్శించుకున్నారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వీడీడీఏ కార్యదర్శి సమ్మయ్యకు శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్, రాజేష్ ఈఈ, డీఈ శేఖర్ ఉన్నారు.

పెద్దపల్లి ఎస్సైపై దళిత మహిళ ఏసీపీకి ఫిర్యాదు

పెద్దపల్లి, ఆగష్టు 04, (మనం ప్రతినిధి): తనపట్ల అమర్యాదక రమైన భాషనువాడి, ఆత్మగౌరవానికి భంగం కలిగించాడని పేర్కొంటు పెద్దపల్లి ఎస్సై మహేందర్‌యాదవ్‌పై అంబేద్కర్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు దేవ భారతి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ పెద్దపల్లి ఎడ్ల మహేష్‌కు గురువారం పిర్యాదు చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో భారతి మాట్లాడుతూ మండలంలోని బోజన్నపేట గ్రామంలో ఇంటి స్థలం కొరకు ఇరు కుటుంబాల మధ్య జరుగుతున్న వివాదంలో పెద్దపల్లి ఎస్సైని సంప్రదించగా దళిత మహిళ అని చూడకుండా నోటికి వచ్చినట్లు తిట్టుకుంటు మాట్లాడటం జరిగిందని భారతి వాపోయింది. ఎస్సై వాఖ్యాలతో కలతచెంది ఆత్మహత్యా యత్నం చేసినట్లు ఆమే పేర్కొన్నారు. ఉన్నతాధికారులు న్యాయం చేయని పక్షంలో అంబేద్కర్ సంఘం ఉద్యమం చేపడుతామని స్పష్టం చేశారు. ఈసమావేశంలో మాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆలేటి ఎల్లమ్మ, మహిళా సంఘం నాయకురాలు బోశాల శాంత తదితరులు పాల్గొన్నారు.

8 లోగా అడిటర్లు దరఖాస్తు చేసుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లి, ఆగష్టు 04, (మనం ప్రతినిధి): జిల్లాలోని రామగుండం నగర పాలకసంస్థ, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటి లలో స్వయం సహాయక సంఘాలు, సమైక్యలు,పట్టణ సమైక్యల రికార్డులను అడిట్ చేయుటకు అసక్తి గల అడిటర్లు ఈనెల 8లోగా దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసక్తి, అర్హత అనుభవం కలిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అడిటర్లు పూర్తి వివరాలతో కూడిన బయే డేటాను తగిన ధృవీకరణ పత్రాలతో ఈనెల 8లోగా ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లోని మెప్మాకార్యాలయంలో అందజేయాలని, ఇతర వివరాల కొరకు 9908392577 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని అదనపు కలెక్టర్ ఆప్రకటనలో పేర్కొన్నారు.

వెంటనే జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం

తిమ్మాపూర్, ఆగస్టు 4, (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని బిఎస్పీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మానకొండూర్ అసెంబ్లీ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో గత కొన్ని రోజులు గా జరగుతున్న జిపి కార్మికులు సమ్మేను సందర్శించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రోజుల నుండి సమ్మే చేస్తున్నా పట్టించుకోకపోవడం సిగ్గు చేటని, వెంటనే ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలన్నారు. మునిసిపల్ కార్మికులకు ఇస్తున్న వేతనం తో పాటు మల్టీపర్పస్ విధానం రద్దు, అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో అసెంబ్లీ ఇంచార్జ్ జిల్లా కార్యదర్శి ఏగొల్ల వెంకన్న గౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాతంగి మల్ల య్య, మండల అధ్యక్షులు గుర్రం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అంబాల సతీష్, కార్యదర్శి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పథకాల ఇంటింటి ప్రచారం

రామకృష్ణాపూర్, ఆగష్టు 04, (మనం న్యూస్): క్యాతనపల్లి మున్సి పాలిటీ పరిధిలోని ఆంధ్రాబ్యాంక్ తిలక్ నగర్‌లో బిజెపి పట్టణ అధ్య క్షులు మహంకాళి శ్రీనివాస్ అధ్వర్యంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 9 సంవత్సరాల పరిపాలనలో సాధించిన విజయాలు, ప్రవేశపెట్టిన పథకాల గురించి గడప గడపకు ప్రచారం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రదానకార్యదర్శి అందుగుల శ్రీనువాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిజెపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు ఆరుముళ్ల పోశం, సోషల్ మీడియా ఇంచార్జి వేముల అశోక్, ఆవుల రమేష్, బంగారు ప్రసాద్, గోడిసెల తిరుపతి, దోంతమల్ల శ్యాం, నర్సింగ్, బాలాజీ, బాబు, శ్యామల, శ్రీదేవీ, కమల, రాణి తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి తహసీల్దారుగా ఆశాజ్యోతి

కోటపల్లి, ఆగష్టు 04, (మనం న్యూస్): కోటపల్లి తహసీల్దార్ గా ఆశాజ్యోతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇంతకుముందు సంగారెడ్డి తహసీల్దారుగా పని చేసారు. ఇక్కడ పని చేసిన ఆష్పాక్ రసూల్ గద్వాల జిల్లాకు బదిలీపై వెళ్ళినారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీక రించిన ఆశాజ్యోతి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానని చెప్పారు.

గెలుపు రావుదా?, రెడ్డిదా?

- పాలకుర్తి సింహం ఎవరు ?
- అధికార కార్యక్రమాలతో ప్రజల మధ్యకు ఒకరు
- సేవా కార్యక్రమాలతో ప్రజల చెంతకు మరొకరు
- ఒకరు రాజకీయ ఉద్దండులు
- మరొకరు సమాజ సేవకులు
- ఈసారి పాలకుర్తి స్థానికులదా?, స్థానికేతరులదేనా ?
- గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న బిఆర్ఎస్, కాంగ్రెస్
- రసకందాయంలో పాలకుర్తి రాజకీయం

పెద్దవంగర, ఆగస్టు 5, (మనం న్యూస్): రాష్ట్ర రాజకీయాలలోనే పాలకుర్తి నియోజకవర్గంలో ఒక రకమైన పోటీతత్వం, చాకలి ఐలమ్మ పౌరుషత్వంతో కూడిన రాజకీయం కనబడుతోంది, పోరాటాల పురిటి గడ్డ అయిన పాలకుర్తి సోమన్న బిడ్డలు రాజకీయంలో మాత్రం ఆచితూచి అడుగు వేస్తారని నియోజకవర్గంలోని విశ్లేషకుల ద్వారా మనం ప్రతినిధి ప్రత్యేక కథనం...

అధికార పార్టీ దయాకర్ రావు గెలిచేనా?

రాజకీయాలలో దాదాపు ఓటమి ఎరుగని నేతగా ఉన్న దయాకర్ రావు పాలకుర్తిలో మూడుసార్లు గెలిచి నాలుగోసారి గెలవాలని తహ తహలాడుతున్నారు. కానీ అది సాధ్యమేనా?, 2009, 2014 టిడిపి తరపున, 2018లో తెరాస తరపున స్థానిక నెమరుగొమ్ముల యతి రాజారావు వారసుడు ప్రవీణ్ రావు, సుధాకర్ రావు సహకారంతో గెలిచి మంత్రి అయ్యాడు.

ప్రజల్లో ఉన్న వ్యతిరేకత మంత్రిపైనా? ప్రభుత్వం పైనా?

రాష్ట్రంలో రెండు దఫాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను తీసుకొచ్చినా గాని ప్రభుత్వంపై వ్యతి రేకత బాగానే ఉందని, రుణమాఫీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు, కొత్త రేషన్ కార్డులు, సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవడం, యాద వులకు గొర్రెల పంపిణీ, బీసీ లోన్లు, ధాన్యం కొనుగోలులో అవక తవక లు లాంటి వాటితో ప్రజలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న దయాకర్ రావు నియోజ కవర్గంలో ఏమి చేయలేక కొత్తగా ఏర్పడిన పెద్దవంగర మండ లంలో కనీసం ఒక్క ప్రభుత్వ కార్యాలయమును కూడా నిర్మించక పోవడం సిగ్గుచేటని, ఇటు ప్రభుత్వంపై అటు దయాకర్ రావుపై ఉన్నటు వంటి వ్యతిరేకతను ప్రజల నుండి రూపుమాపే విధంగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దయాకర్ రావు యువతకు ఉచిత ఉద్యోగ శిక్షణ ఇప్పిం చడం, మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు నేర్పించడంతో పాటు మిషన్లను ఉచితంగా ఇవ్వడం, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం లాంటి కార్యక్రమాలతో ఇటు మహిళలకు, అటు యువతకు దగ్గరయ్యే పనిలో ఉన్నారని ప్రజలు భావిస్తున్నారు. మరి ఇలాంటి కార్యక్రమాలతో గెలుస్తారా? అనేది చూడాలి.

కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి నిలుస్తారా?, గెలుస్తారా?

నియోజకవర్గంలో 2004లో కాంగ్రెస్ పార్టీ గెలిచినా మరోసారి మాత్రం గెలవలేకపోయింది,. ఎందుకంటే యతి రాజారావు వారసులు కారణమని విశ్లేషకులు చెబుతున్న మాట. ఇప్పుడున్న పరిస్థితులలో 2023 సార్వత్రిక ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే వీరి అవసరం ఎంతైనా ఉందని ప్రజలతోపాటు విశ్లేషకులు భావిస్తున్నారు. రావులు రావులకే సపోర్ట్ చేస్తారా,! లేక రెడ్డిల (స్థాని కులు)కు తోడవుతారా,! అనే సందిగ్ధంలో ప్రజలు కొట్టుమిట్టాడు తున్నారని, పాలకుర్తిలో దయాకర్ రావు ఓటమే లక్ష్యంగా కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ఎన్నారై స్థానిక నాయకురాలు ప్రజా సేవకే అంకితమైన నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేయడానికి ముందుకు వచ్చిన తోరూర్ వాసి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అయితేనే దయాకర్ రావును ఢీకొట్టగలదనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆమెను నిలుపే ప్రయత్నంలో ఉన్నారని తెలుస్తోంది. అమెరికాలో స్థిరపడినా జన్మించిన ప్రాంతానికి మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయా ల్లోకి వచ్చానని చెబుతున్న ఝాన్సీ రెడ్డి, వివిధ గ్రామాలలో గ్రామ పంచాయతీల నిర్మాణం కోసం స్థలంను కొనివ్వడం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం రెండు ఎకరాల స్థలాన్ని ఇవ్వడం, తొర్రూర్ లో గవర్న మెంట్ హాస్పిటల్ హాస్పిటల్ నిర్మించడం, ఎంతోమంది పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయాన్ని చేయడం, అనాథాశ్రమాలను నిర్మించడం, ఆపదలో నేనున్న అనే ధైర్యాన్ని ఇచ్చే విధంగా సేవా మార్గాలతో ప్రజల్లోకి వెళుతున్నారు. ఝాన్సీ రెడ్డి దయాకర్ రావును ఢీ కొట్టి నిలిచి గెలుస్తారా అనే సందిగ్ధంలో ప్రజలు ఉన్నారని భావించవచ్చు.

పాలకుర్తిలో కాంగ్రెస్ గెలుపు నల్లేరుపై నడకే నా ?

రాష్ట్రంలో ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత అంతా ఇంత కాదు. ఆ వ్యతిరేకతను అందిపుచ్చుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని చెప్పుకోవచ్చు, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకోవాలంటే, ఈ అవినీతి నీతిమాలిన ప్రభుత్వం పోవా లంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తీరాలనే ఉద్దేశంలో ప్రజలు ఉన్నారని భావిస్తూ, అందుకోసం కాంగ్రెస్ పార్టీ బలమైన నాయకులను బరిలో దించుతున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. దయాకర్ రావును ఓడించాలంటే స్థానికులు అయితేనే ఓడించవచ్చని, ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను తమ వైపు మంచిగా మలుపుకోవడంలో ఇప్పటి వరకు విజయం సాధించిందని చెప్పవచ్చు అంటున్నారు. నియోజక వర్గంలో ఏ గ్రామంలోకి వెళ్లినా కాంగ్రెస్ పార్టీకే ఓటేస్తామని, అది ఝాన్సీ రెడ్డి అయితేనే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారని, దీన్ని బట్టి చూస్తే పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం కాయమేనని, రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతుందని విశ్లేషిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపును ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కె.శశాంక

మహబూబాబాద్, ఆగస్టు 4, (మనం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సాహించేందుకు వివిధ పంటలలో సబ్సిడీపై అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులతో ఆయిల్ ఫామ్, రైతుబంధు, రైతుబీమ ఎరువుల స్టాక్ పొజిషన్ వంటి అంశాలపై అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ రైతులకు వివిధ పంటతోటలలో సబ్సిడీ పై ఆయిల్ ఫామ్ పంటలపై, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహ కాలు, సబ్సిడీల ను అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు పంట తోటలపై ఆసక్తి కలిగేందుకు పంట మార్పిడి విధానంపై కలిగే లాభాలను తెలిపేందుకు తగు , సలహా, సూచనలు ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రోత్సహక చర్యలు చేపట్టాల న్నారు. ఇది పంటలు పండించే సమయం కావున ఫామా యిల్ పంటలపై రైతులు ఆసక్తి చూపే విధంగా వాటి ఉప యోగాన్ని రైతులకు తెలియజేసేలా జిల్లాలో 82 క్లస్టర్ లలో ప్రతి ఒక్క ఏఈఓలు చురుకుగా పాల్గొని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. ఏడిఎలు క్రింది స్థాయి సిబ్బందితో ఖచ్చి తంగా పనిచేపించేం దుకు మానిటరింగ్ చేయాలన్నారు. విధు లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఎటువంటి పెండింగ్ లేకుండా కొత్తగా పట్టాలు పొందిన రైతుల యొక్క రైతుబీమా దరఖాస్తులను క్లస్టర్ల వారీగా త్వరగా పూర్తి చేయాలన్నారు. రైతుబీమా కొరకు కావలసిన జిరాక్స్ ప్రతుల కొరకు రైతుల యొక్క వివరాలను జాబితాను రైతు వేదికలో పొందుపరచి త్వరగా ఆన్లైన్ చేయించాలన్నారు ఏదైనా కార ణంగా రైతు చనిపోతే రైతుబీమా అందించేందుకు నిర్ణీత సమ యంలో అవసరమైన డాక్యుమెంట్లను పూర్తి చేసి త్వరగా ఆన్లైన్ చేయాలన్నారు. నెల వారీగా మండలాలలో ఎరువుల కొరత లేకుండా ప్రస్తుతం ఉన్న స్టాక్ పొజిషన్ చూసి మిగతా అవ సరమైన ఎరువులను సొసైటీల ద్వారా రైతులకు అందించేం దుకు నివేదికలు తయారు చేసి వాటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, హార్టీ కల్చర్ అధికారి సూర్య నారాయణ, ఎడిఏలు, వివిధ మండలాల అగ్రికల్చర్ అధికారు లు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన సీహెచ్.నరేష్

కేసముద్రం, ఆగస్టు 4, (మనం న్యూస్): కేసముద్రం మండల తహశీల్దార్ కార్యాలయంలో నూతన తహశీల్దార్‌గా సిహెచ్ నరేష్ బాధ్యతలు శుక్రవారం రోజున స్వీకరించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు. నూతన తహశీల్దార్‌కు రెవెన్యూ ఉద్యోగులు ఘన స్వాగతం పలికినారు.

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత

మహబూబాబాద్, ఆగస్టు 04, (మనం న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ చేసి రైతుల పక్షపాతిగా నిలిచి తెలంగాణ ప్రజల విముక్తికి శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ అధ్యక్షురాలు మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. శుక్రవారం మహ బూబాబాద్ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కవిత మాట్లాడుతూ. తెలంగాణ లోని 37 లక్షల 91, వేల రైతులకు రైతు రుణమాఫీ ద్వారా ఎనిమిది వందల కోట్ల రూపాయలు వెచ్చించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల పరిపాలన సౌలభ్యం కొరకు జిల్లాల ఏర్పాటు చేసి మండలాలు తండాలను గ్రామపంచాయతీలు చేసి సులభతర పరిపాలన అందించే దిశగా ప్రభుత్వ పరిపాలన కొనసాగు తుందని అన్నారు. వెనుకబడిన మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి కొరకు పార్లమెంటు ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట మీద మహ బూబాబాద్ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం అదృష్టంగా భావించా లన్నారు. దాంతోపాటు నర్సింగ్ కళాశాల ఇటీవల వాగ్దానం ఇచ్చిన హార్టికల్చర్ కళాశాల ఏర్పాటు చేయడం మహబూబాబాద్ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రజ లను రైతులను ఆదుకునేందుకు తక్షణమే 500 కోట్లు కేటాయించి సహాయక చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి మనకు ఉండడం అదృష్టం అన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థను ఉద్యోగులను ఆదుకునేందుకు టి ఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం గొప్ప పరిణామం అన్నారు. ఆర్టీసీ విలీనం వలన 42 వేల మంది కార్మికులను రోడ్డున పడకుండా ఆదుకున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఆమె తెలిపారు. గవర్నర్ ఆర్టీసీ బిల్లును ఆమోదించకపోవడం సరైనది కాదని అన్నారు. గవర్నర్ పార్టీలకు అతీతంగా పనిచేయాలని ఆర్టీసీ బిల్లును ఆమోదిం చాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు మహబూబాబాద్ జిల్లా ప్రజలు రైతులు ఆర్టీసీ కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి. జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమూద్ భాష, ముత్యం వెంకన్న, నల్లని నవీన్ రావు పెద్ది వెంకన్న అసిఫ్ అలీ మనాలి రాజేష్ గుర్రాల సురేష్ గోడ లక్ష్మణ్ నాయక్ బానోతు రాము తదితరులు పాల్గొన్నారు.

కరోనాలో కష్టపడి పని చేస్తే అరెస్టులే మాకు బహుమానమా?

- అరెస్టయిన రెండో ఏఎన్ఎంల ఆవేదన

గార్ల, ఆగష్టు 4, (మనం న్యూస్): కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలు నిలపటానికి మా ప్రాణాలను ఎదురు వడ్డీ కష్టపడిన మాకు తెలంగాణ ప్రభుత్వం అరెస్టులను బహుమానంగా ఇచ్చిందని మండ లంలోని సెకండ్ ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్ లో పనిచేస్తున్న తమను ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తుంటే తమ పోరాటాన్ని పట్టించుకోకపోగా జులై 26న ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని వారు తెలియజేశారు. ఆ నోటిఫికేషన్ లో కూడా గతంలో 2018లో నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు 30 మార్కులు వెయిటేజ్ ఇచ్చి ఇప్పుడు 20 మార్కులకు కుదించారన్నారు. వాస్తవానికి ఇప్పుడు 40 మార్కులు వెయిటేజీ ఇవ్వాల్సి ఉండగా సగానికి సగం కుదిం చటమేందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నోటిఫికేషన్ రద్దు తో పాటు రెండవ ఏఎన్ఎం లందరినీ భేషరతుగా రెగ్యులేషన్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాంతి యుతంగా చేస్తున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న తమను తెల్లవారుజామునే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించటం దారుణమైన విషయం అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను నిలపటానికి తమ ప్రాణాలను ఎదురొడ్డి కష్టపడి పని చేసినందుకు తెలంగాణ ప్రభుత్వం తమకు అరెస్టులను బహుమతిగా ఇవ్వడం బాధాకరమైన విషయం అన్నారు. సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసే అంతవరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని, అధికారులు పోలీసులు బెదిరించిన భయ పడే ప్రసక్తే లేదని భవిష్యత్తులో ఏఐటీయూసీ నాయకత్వం ఇచ్చే కార్య క్రమాలను విజయవంతం చేస్తామని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. అరెస్టయినా ఏఎన్ఎం ను బేషరతుగా విడుదల చేయాలని వారిపై ఎటువంటి కేసులు నమోదు చేయవద్దని తెలంగాణ రాష్ట్ర రెండ వ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు తోట రామాంజనేయులు ప్రభుత్వానికి పోలీసులకు విజ్ఞప్తి చేశారు. మహిళలని చూడకుండా రాత్రి తెల్లవారు జామున అరెస్ట్ చేయటం ఏమిటని ఆయన ఈ సందర్భంగా పోలీసులను ప్రశ్నించారు. ఇటువంటి చర్యలకు దిగితే రాబోయే రోజుల్లో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారని ఆయన ఈ సందర్భంగా హెచ్చరిం చారు. ఏఎన్ఎం లో పోరాటానికి ఏఐటీయూసీ ఎల్లప్పుడూ మద్దతు ఉంటుందని ఆయన ఫోన్లో విలేకరులకు తెలియజేశారు. ఈరోజు అరెస్టు అయిన వారిలో ఏఎన్ఎంలు పార్వతీ, జయా తదితరులు ఉన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

గార్ల, ఆగస్టు 4 (మనం న్యూస్): డబ్బా పాలు వద్దు.. తల్లి పాలే ముద్దని సూపర్ వైజర్ గోపమ్మ అన్నారు. పుల్లూరు సెక్టార్ 1 . 2 ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని సూర్య తండా బోర్ర సక్రు తండా గ్రామంలో శుక్రవారం ఘనంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ గోపమ్మ మాట్లాడు తూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు అత్యంత ఉపయో గకరంగా నిలుస్తాయని తల్లిపాలను మించిన ఆహారం మరొకటి లేదన్నారు పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టించా లని బాలింతలకు గర్భిణీ స్త్రీలకు సూచించారు తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని తద్వారా బిడ్డ ఆరోగ్యంగా ఉంటూ భవిష్యత్తులో సంభవించే పలు రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే శక్తి లభిస్తుం దని అన్నారు తల్లిపాల విశిష్టతను తెలిపేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు నెల మొదటి వారం రోజులు తల్లిపాల వారో త్సవాలుగా నిర్వహించడం జరుగుతుందన్నారు నవజాత శిశువులకు తల్లిపాలు అమృత తుల్యమైనవని ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం తల్లిపాలేని సంపూర్ణ ఆరోగ్యంగా పుట్టిన పిల్లలకు వెంట నే తల్లిపాలు ఇవ్వడం తప్పనిసరి అని ఆమె అవగాహన కల్పించారు అనంతరం అంగన్వాడి కేంద్రాలలోని విద్యార్థులచే తల్లి పాల ప్రాము ఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. పౌష్టిక ఆహా రం ప్రాము ఖ్యత తెలిపేందుకు పాలు ఆకు కూరలతో పేర్చిన తల్లి బిడ్డ చిత్రం ఆకృతి ఎంతగానో ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నేతగాని ఎమ్మెల్యా రొయ్య విక్టోరియా గుగులోత్ ఝాన్సీ బాలింతలు గర్భిణీ స్త్రీలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలి

- గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్

కురవి, ఆగష్టు 04, (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని గిరి జన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్ పేర్కొన్నారు. కురవి మండల కేంద్రంలో కురవి మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు బానోత్ దేవానాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. మహబూబాద్, డోర్నకల్, ఇల్లందు, నియోజకవర్గాల్లో అత్యధిక గిరిజనులు ఉన్నారని, గిరిజన జనాభా దాదాపు జిల్లాలో లక్షల మంది ప్రజల సంక్షేమం, ఉపాధి, గిరిజన తండాల అభివృద్ధి కోసం ఐటిడిఏ అవసరం ఉందని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు ఐటీడీఏ ఏటూర్ నాగారం ఉందని, జిల్లా విభజన అనంతరం జిల్లా గిరిజను లకు ఎలాంటి ప్రయోజనం జరగటం లేదని అన్నారు. గిరిజన విద్య, ఆశ్రమ, గురుకుల పాఠశాలలో అనేక సమస్యలతో సతమతం అవు తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన సమగ్ర అభివృద్ధి కోసం ఐటిడిఏ ఏర్పాటు చేస్తామని గతంలో హామీ ఇచ్చి ఉన్నారని, దీనిని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు, బానోత్ దేవా నాయక్, తేజావత్ రాజా నాయక్, సాగర్ , రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

అక్రమ అరెస్టులను సహించేది లేదు

- జీపీ ఉద్యోగుల సంఘం మండల నాయకులు కసరబోయిన కుమారస్వామి

పెద్దవంగర, ఆగస్టు 4, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి సందర్భంగా ముందస్తుగా జీపి కార్మికులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని, ఉద్యోగుల సంఘం మండల నాయకులు కసరబోయిన కుమారస్వామి అన్నారు, శుక్రవారం రోజున మండలంలోని జీపీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వానికీ చిత్తశుద్ధి లేదని, వినతీ పత్రాలు అందజేసినా పరిష్కరించడం లేదని, ప్రభుత్వం కార్మికుల సేవలను గుర్తించలేదని, ఇకనైనా గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

గూడూరు, ఆగష్టు 4, (మనం న్యూస్): గూడూరు మండలం అయోధ్య పురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పూజారి శంకర్ తల్లి కోమురమ్మ ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత పరామర్శించారు. ఆమె వెంట సర్పంచ్ తులసీ రామ్, ఐలయ్య, జాను, అనపురపు యాకయ్య, మొలుగాని.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత లక్ష్యాల మేరకు ప్రగతి సాధించాలి

- ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

ఖమ్మం, ఆగస్టు 4 (మనం బ్యూరో): ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాల మేరకు అన్ని కార్యక్రమాల్లో ప్రగతిని సాధించాలని కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఇంజినీరింగ్ అధికారులతో పోడు పట్టాలు, గ్రామ పంచాయతీ భవనాలు, తెలంగాణకు హరితహారం, జీవో 58, 59 అమలు, గొర్రెల అభివృద్ధి పథకం, బిసి బంధు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వంద శాతం ప్రగతి సాధించాలన్నారు. జిల్లాలో 6509 పోడు పట్టా పాస్ బుక్కులు జారిచేసినట్లు, ఒకటి కంటే ఎక్కువ ప్యాచెస్ ఉన్నచోట సమస్యలు వస్తున్నట్లు, వీటిపై దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 66 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేయగా, 47 చోట్ల పనులు ప్రారంభం అయినట్లు, మిగతా చోట్ల సమస్యలు పరిష్కరించి, పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రఘునాథపాలెంలో నిర్మాణంలో ఉన్న స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్సీ, సింగరేణి బలో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 32.477 లక్షల మొక్కలు నాటుటకు లక్ష్యంకాగా, ఇప్పటికి 14 లక్షల ప్రగతి సాధించినట్లు ఆయన తెలిపారు. మొక్కలు డిస్ట్రిబ్యూషన్ రెండు రోజుల్లో, మొక్కలు నాటడం నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో బిపిఎల్ కుటుంబాలకు ఇంటి స్థలాల కొరకు 2895 ప్లాట్లకు గాను, 3928 దరఖాస్తులు వచ్చినట్లు, ఇప్పటికి 1100 లబ్దిదారుల జాబితా అందినట్లు, మిగతా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి, అర్హుల జాబితా సమర్పించాలన్నారు. జీవో 58 క్రింద 17000 దరఖాస్తులు రాగా, 8000 దరఖాస్తుల విచారణ పూర్తి అయిందని, మిగతా దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జీవో 59 క్రింద రెండో విడత డిమాండ్ నోటీసులు జారీచేయాలని, జారీ చేసిన డిమాండ్ వసూలుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. విఆర్ఏలకు సంబంధించి పూర్తి వివరాలు సమర్పించాలన్నారు. జిల్లాలో పెండింగ్ సీఎంఆర్ బియ్యానికి సంబంధించి, మిల్లర్లు త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గొర్రెల అభివృద్ధి పథకం క్రింద రెండో విడతలో 140 యూనిట్లు లబ్ధిదారులకు అందజేసినట్లు, వచ్చే 15 రోజుల్లోగా 520 యూనిట్లు పంపిణికి చర్యలు చేపట్టాలన్నారు. బిసి బంధు క్రింద వచ్చిన దరఖాస్తుల్లో స్క్రూటిని పిదప అర్హుల జాబితా సమర్పించాలన్నారు. జిల్లాలో సరిపడా యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఇఇ పీఆర్ కెవికె. శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ అజయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

- మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ బి.మల్లేశ్వరి

ఖమ్మం, ఆగష్టు 4 (మనం బ్యూరో) : శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ప్లాస్టిక్ వాడకం నియంత్రణపై తీసుకొవాల్సిన జాగ్రత్తలపై స్కూల్ చైర్ పర్సన్ హృదయ మీనాన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం పోలీస్ కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హజరైన మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణానికి పెనుముప్పుగా మారుతోందన్నారు. నగరంలో ప్లాస్టిక్ నిర్మూలన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. అందరూ సహకరిస్తే నగరాన్ని ఆదర్శ పట్టణంగా మార్చవచ్చని పేర్కొన్నారు. ఒక ఉద్యమంలా ప్లాస్టిక్ నివారణ చేపడతే పర్యావరణ పరిరక్షణకు మేలు జరుగుతుందని అన్నారు. మట్టిపాత్రలు, కాగితపు ప్లేట్లు, గుడ్డ సంచులు, స్టీలు ప్లేట్లు వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. స్కూల్ చైర్ పర్సన్ హృదయ మీనాన్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవాళి మనుగడకు, పర్యావరణానికి ప్లాస్టిక్ వ్యర్థాలు తీవ్ర హాని చేస్తున్నాయని, ప్లాస్టిక్ ప్రభావంతో భూమిపై నివసిస్తున్న ప్రాణులన్నింటికిపెను ప్రమాదం పొంచి ఉన్నదని అన్నారు. మనం వాడుతున్న అధిక శాతం ప్లాస్టిక్ ఉత్పత్తులు ఒక్కసారి మాత్రమే వాడదగినవని, రెండవ సారి పునర్వినియోగానికి అవకాశం లేకపోవటంతో వాటి వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయని, దీనివల్ల పర్యావరణం కలుషితమై విపరీత పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. అనంతరం ప్లాస్టిక్ నిర్మూలనలో భాగస్వామ్యం అవుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు,సిఐ అంజలి, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

మిషన్ ఇంద్రధనస్సు సూక్ష్మ ప్రణాళికా కార్యాచరణ చేపట్టాలి

- కలెక్టర్ విపి.గౌతమ్

ఖమ్మం, ఆగస్టు 4 (మనం బ్యూరో) : మిషన్ ఇంద్రధనుస్సు సూక్ష్మ ప్రణాళికా కార్యాచరణను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్‌హాల్లో అధికారులతో మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమ అమలుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాతాశిశు సంరక్షణలో భాగంగా ప్రాణాంతక వ్యాధుల నుండి గర్భిణులు, చిన్నారులను కాపాడేందుకు టీకాలు వేసే కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 0-5 సంవత్సరాల పిల్లలు 114802 మంది ఉన్నట్లు ఆయన అన్నారు. మిషన్ ఇంద్రధనుస్సు అమలుకు మొదటి విడతగా ఆగస్టు 7 నుండి 12 వరకు, రెండో విడత సెప్టెంబర్ 11 నుండి 16 వరకు, మూడో విడత అక్టోబర్ 9 నుండి 14 వరకు కార్యాచరణ చేసినట్లు ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల్లో 285, గ్రామీణ ప్రాంతాల్లో 1432 మొత్తంగా 1717 మంది డ్రాప్ అవుట్ పిల్లలు, గర్భిణులు ఉన్నట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో 61, గ్రామీణ ప్రాంతాల్లో 476 సెషన్స్ చేపట్టి, మిషన్ ఇంద్రధనుస్సు అమలు చేయనున్నట్లు ఆయన అన్నారు. లక్ష్యం మేరకు ప్రతి ఒక్కటి టీకాలు అందేట్లుచర్యలు తీసుకోవాలని, సంచార జాతులు, పరిశ్రమల్లో పని చేసే వలస కార్మికులకు టీకాలు వేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మీసెల్స్, రూబెల్లాను దేశం నుండి పారద్రోలడానికి రోడ్ మ్యాప్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ప్రాజెక్ట్ అధికారులు డా. ప్రమీల, డా. సైదులు, సర్వీలెన్స్ వైద్యాధికారి డా. ప్రశాంత్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు నిర్మాణా విషయంలో

- జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన మధిర బార్ అసోసియేషన్ సభ్యులు

మధిర, ఆగస్ట్ 4 (మనం న్యూస్): జిల్లా కోర్టునందు ఖమ్మం జిల్లా ప్రధాని న్యాయమూర్తి జగజ్జీవన్ కుమార్‌ని మధిర కోర్టు బిల్డింగ్ కమిటీ చైర్మన్ కట్ట పూర్ణచంద్రరావు, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజడ్ల పుల్లారావు, ఉపాధ్యక్షులు నెల్లూరి రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తికి నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. ప్రస్తుతం పశువుల హాస్పిటల్‌లో కోర్టు పని చేస్తుందని, కక్షి దారులకు న్యాయవాదులకు ఎంతో అసౌకర్యంగా ఉందని, త్వరగా పనులుపూర్తి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి సానుకూలంగా స్పందించి త్వరితగతిన పనులు ప్రారంభం అయ్యే విదంగా చెపడతానని హామీ ఇచ్చారు. అనంతరం న్యాయమూర్తిని పూల మాలలు వేసి శాలువాతో సత్కరించారు.

వామపక్షాల పోరాట ఫలితమే రైతు రుణమాఫీ

- ఆలస్యంగా చేసిన న్యాయమైనా అన్యాయంతో సమానమే
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, ఆగస్ట్ 4 (మనం బ్యూరో) : రైతులకు రుణమాఫీ చేయాలని అనేక దఫాలుగా వామపక్ష పార్టీలు ఆందోళన, పోరాట కార్యక్రమాలు నిర్వహించాయని, వాటి ఫలితంగానే రైతు రుణమాఫీ జరిగిందని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం అసెంబ్లీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, సిపిఎం పార్టీ మరియు ఇతర వామపక్ష పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులకు రుణమాఫీ చేయాలని పోరాటాలు నిర్వహించామని తెలియజేశారు. ఈ నెలలో కూడా రైతుల రుణమాఫీ కోసం పోరాట కార్యక్రమాన్ని రూపొందించామని అన్నారు. రైతు రుణమాఫీని ఆహ్వానిస్తున్నామన్నారు. కానీ ఈ రుణమాఫీ వల్ల పూర్తి స్థాయిలో రైతులకు న్యాయం జరగడం లేదని అన్నారు. రుణమాఫీ ఆలస్యం చేయడం వల్ల రైతులకు అసలుతో సమానంగా వడ్డీ కూడా పెరిగిందని అన్నారు. సకాలంలో రుణమాఫీ జరగకపోవడం వల్ల రైతులు కొత్త రుణాలు తీసుకోవడానికి అవకాశం కూడా లేకుండా పోయిందని, దానివల్ల ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద నుండి అధిక వడ్డీలకు రైతులు అప్పులు తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. దీనివల్ల రైతులు అప్పుల భారం మరింత పెరిగిందని తెలిపారు. ఆలస్యంగా చేసిన న్యాయమైనా అన్యాయంతో సమానమేనని వారు పేర్కొన్నారు. వ్యవసాయ అవసరాల కోసం బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, ఎస్. నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, ఆర్.ప్రకాష్, పిన్నిటి రమ్య, 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, నాయకులు గౌస్, పత్తిపాక నాగసులోచన, భాగం ఆజిత, గుగులోత్ కుమార్, కారుమంచి పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సిఐ అధికారులతో సమన్వయం చేసుకోవాలి

- మిల్లర్లకు అదనపు కలెక్టర్ ఆదేశం

ఖమ్మం, ఆగస్టు 4(మనం న్యూస్) : జిల్లాలో మిల్లర్లు ఎఫ్.సి.ఐ. అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన సీఎంఆర్ రైస్ డెలీవరి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో సీఎంఆర్ రైస్ డెలివరీపై అధికారులు, రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ చేయాలనీ అన్నారు. ఖరీఫ్, రబీ 2022-23 పంటకు సంబంధించిన పెండింగ్ ఉన్న సిఎంఆర్ రైస్ డెలీవరి దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. 2022-23 ఖరీఫ్ రైస్ డెలీవరి సంబంధించి 60.1 శాతం, రబీకి సంబంధించి 1.3 శాతం డెలివరీ జరిగిందని ఆయన తెలిపారు. రైస్ మిల్లర్లు నిబంధనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైస్ డెలీవరి చేయాలని ఆయన అన్నారు. ఎఫ్.సి.ఐ. గోదాం వద్ద అధిక సమయం వాహనాలు వేచి చూడకుండా త్వరితగతిన గోదాం స్పేస్ చూపించాలని, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారిణి పద్మజ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సోములు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, అధికారులు, పాల్గొన్నారు.

ఇసుక మేట వేసిన పొలాలు పరిశీలించిన రాయల

- పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కూసుమంచి, ఆగస్టు 4 (మనం న్యూస్) : పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు శుక్రవారం పర్యటించారు. పెరికిసింగారం, జక్కెపల్లి, తుమ్మలతండా గ్రామంలో వరదలతో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించారు. వేలల్లో పెట్టిబడి పెట్టి పంట సాగు చేస్తే వరదలకుపొలాల్లో ఇసుక మేట వేసిందని రైతులు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ , వరదలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వాగు ప్రక్కన ఇరువైపులా ఉన్న పొలాలు పంట నష్టంతో పాటు ఇసుక మేట వేయటం, పూర్తిగా మట్టి కొట్టుకుపోయి రాళ్ళు తేలాడం, రెండు పంటలు పండటానికి ఇబ్బందిగా ఉంటుంది, రైతుల మోటార్లు కోట్టుకుపోయాయి, అదేవిధంగా కరెంట్ స్తంభాలు 70 విరగడం, ఈవిధంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు, ఈనాటి వరకు కూడా అధికారులు అంచనా వేయడానికి రాలేదు, ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, పాలేరు అలుగు పక్కన నష్టం జరిగినా పొలాలను పరిశీలించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి, రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సుమారు నాలుగు వందల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. అధికారులు నామ మాత్రం లెక్కలు వేయకుండా నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

జింబాబ్వే పాస్టర్స్ మీటింగ్‌లో డాక్టర్ జాన్ వెస్లీ

- ఘనంగా ఇంటర్‌నేషనల్ క్రిస్టియన్ లీగ్

కాలనీ, ఆగస్టు 04, మనం న్యూస్ : జింబాబ్వే లో ముఖ్య నాయకులు, పాస్టర్స్‌తో జరిగిన సువార్త సభలో దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ పాల్గొన్నారు. ఆఫ్రికా దేశాలయిన జింబాబ్వే, జాంబియా, మాలవి అంతర్జాతీయ క్రిస్టియన్ లీగ్ రిజాల్వ్‌డ్ ఆర్గనైజ్ లీడర్‌షిప్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ సమస్త మహిమ ఘనత ప్రభావము దేవునికి చెందునని, ఆఫ్రికా దేశాలలో సువార్త ప్రకటించడానికి అవకాశాలను కల్పించిన దేవునికి డాక్టర్ జాన్ వెస్లీ ధన్యవాదములు తెలిపారు.

ఇంటింటా ఇన్నోవేటర్ దరఖాస్తులకు గడువు పొడిగింపు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 4 (మనం ప్రతినిధి) : ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలను దరఖాస్తు చేయుటకు ఈ నెల 10వ తేదీ వరకు.పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ డా ప్రియాంక తెలిపారు. గడువు పొడిగింపుపై శుక్రవారం కలెక్టర్ ఒక ప్రకటన జారీ చేశారు. ఈ నెల 5 వతేది వరకు ఉన్న గడువును 10వ తేదీ వరకు పొడిగించిందినట్లు చెప్పారు. ఇంటింటా ఇన్నోవేషన్‌లో వినూత్న ఆవిష్కరణలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతఐదేళ్లుగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు ఆవిష్కరణల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు తదితర అంశాలు దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. ప్రదర్శన యొక్క అవిష్కరణపై రెండు నిమిషాల నిడివిగల వీడియో, ఆవిష్కరణ నాలుగు ఫోటో లు, ఆరు వాక్యాలతో ఆసక్తిగల ఔత్సాహికులు 9100678 543నెంబర్కు వాట్సప్ ద్వారా వృత్తి, ఊరి పేరు, జిల్లా పేరుతో వివరాలను పంపించాలన్నారు. అన్నిశాఖల అధికారులు ఆయా శాఖల పరిధిలో దరఖాస్తు చేయుటపై సమాచారం క్షేత్రస్థాయి వరకు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వాగులు దాటిన వైద్యం

- ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

కరకగూడెం, ఆగస్టు 4 (మనం న్యూస్): కరకగూడెం మండలం బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల చిరుమళ్ల యందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కరకగూడెం వైద్యాధికారి డాక్టర్ కారం మధు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని పిల్లలందరికి వైద్య పరీక్షలు నిర్వహించి, జ్వరం, జలుబు, దగ్గు, దురదలు, దద్దుర్లు, కండ్లకలక ఉన్న వారిని గుర్తించి మందులు అందజేసినట్లు తెలిపారు. పిల్లలుకు వ్యాధులకు గురికాకుండా వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. పాఠశాల ఆవరణలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని పాఠశాల ప్రధానోపాధ్యాయులకి సూచించారు.అలాగే పాఠశాల లోని భోజనశాల, వాటర్ ట్యాంక్, మరుగుదొడ్లు, మురుగు నీటి కాలువలు పరిశీలించి బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలి అని సూచించారు.అనంతరం కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ,కాలనీలో డ్రై డే-ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్, పంచాయతీ కార్యదర్శి శ్యాం సుందర్ రెడ్డి, ఏఎన్ఎమ్ పద్మ, హెల్త్ అసిస్టెంట్స్, ఆశావర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- అసెంబ్లీలో తీర్మాణం చేయాలి
- జిపి రాష్ట్ర జెఎసి కన్వీనర్ దాసు డిమాండ్

ఆర్మూర్ రూరల్. ఆగస్టు 4 (మనం న్యూస్): ఆగస్టు 4 ఆర్మూర్ పట్టణంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మికుల వేతనాలు పెంచి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర జేఏసీ కన్వీనర్ ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్‌ను డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించి ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరిని వెంటనే విడనాడి, తక్షణమే ఆర్టీసీ కార్మికుల మాదిరిగానే,గ్రామ పంచాయతీ ఉద్యోగ ,కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,లేనిచో సఫాయి కార్మికుల కోపానికి బలి కావడం కావడం ఖాయమన్నారు. నెల రోజుల నుండి సమ్మె చేస్తుంటే, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కమిటీల పేరు తోనే కాలయాపన చేయడం తగదన్నారు. దేశానికే ఆదర్శమంటున్న కెసిఆర్ సఫాయి కార్మికులు నెల రోజులుగా సమ్మె చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని, సఫాయి కార్మికులకు పెట్టిన సెల్యూట్ రాష్ట్రంలో బూటకమేనా అని ప్రశ్నించారు. ఎర్రబెల్లి దయాకర్రావు, గంగుల కమలా కర్, వినోద్ కుమార్ నాయకత్వంలో సబ్ కమిటీ వేసిన చర్చలకు పిలువకపోవడం అర్థం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, పంచాయతీ ఉద్యోగ, కార్మికుల వేతనాలు భూమి మీదనే ఉన్నాయని ఆయన తెలి పారు. ఎమ్మెల్యేల వేతనాలు మీరు దేశంలో ఎక్కడ లేని విధంగా పెంచుకొని, అతి తక్కువ వేతనాలతో మా కార్మికుల బతుకులును అంధ కారంగా మార్చడంలో మర్మమేమిటని ఆయన అన్నారు. ఎనిమిది గంట ల పని విధానాన్ని యధా విధంగా కొనసాగించాలని, నరేంద్ర మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తెలంగాణలో అమలు సాధ్యము కాదని రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేయాలని ఆయన కోరారు. టి.జి.కే.యస్. యు జిల్లా అధ్యక్షులు గుర్రపు రాజేశ్వర్ మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానాన్ని జీవో నెంబర్ 51 వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి.ఖాజా మొయినోద్దీన్, సిఐటియు ఆర్మూరు మండల అధ్యక్షులు కుతాడి ఎల్లయ్య, జేఏసీ నాయ కులు సవీన్, భానుచందర్, శ్రీపాద బాలయ్య, వెంకటాపూర్ గంగారాం, నంబూరి ప్రసాద్,సదానంద్, సొప్పరి గంగా ధర్, చింతలూరు సాయ న్న, రాంపూర్ పోసాని, బాల్కొండ సంజీవ్, గోపి, ఐఎఫ్టియు సాయి బాబా, సిఐటియు నాయకులు వెంకటేష్ తది తరులు పాల్గొన్నారు.

కార్మిక గర్జనకు తరలిన బీడీ కార్మికులు

బోధన్, ఆగస్టు 4 (మనం న్యూస్):డిమాండ్ల సాధన కోసం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న కార్మిక గర్జనకు బోధన్ నుండి బీడీ కార్మికులు శుక్రవారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూని యన్, ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి మల్లేష్, నాయకులు ఏ వెంకటి, ఆర్ ఎల్లయ్య, శ్రీను, సాయిలు, భీమయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

ఆర్మూర్ ఆగస్టు 4 (మనం న్యూస్): మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సావెల్ గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాల పరిధిలో తల్లి పాల వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు ముర్రు పాల విశిష్టతను వివరించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకో వాల్సిన పౌష్టికాహారం, పిల్లలకు పాలందించే విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, ఏసీడీపీఓ జ్యోతి, సూపర్వైజర్ అనురాధ, హెల్త్ సూపర్వైజర్, గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, ఆశ, ఏఎన్ ఎంలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

బ్లేడ్ ట్రాక్టర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

ఆర్మూర్ రూరల్, ఆగస్టు 4 (మనం న్యూస్): స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా నూతనంగా కొనుగోలు చేసిన బ్లేడ్ ట్రాక్టర్ ను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్ ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ,కౌన్సిలర్స్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కు అందజేత

ఆర్మూర్, ఆగస్టు 4 (మనం న్యూస్):స్థానిక ఐదవ వార్డుకు చెందిన దాసరి శోభకు కౌన్సిలర్ బండారి ప్రసాద్ చేతుల మీదు గా శుక్రవారం లక్షా పదహారు రూపాయల విలువ చేసే కళ్యాణ లక్ష్మిచెక్కును అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడు తూ నిరుపేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం కెసిఆర్ అమలు చేస్తోన్న కళ్యాణ లక్ష్మి పథకం యావత్ దేశంలోనే ఆద ర్శంగా నిలుస్తోందన్నారు. ఇప్పటివరకు తమ వార్డులో వందల సంఖ్యలో సీఎం రిలీఫ్ ఫండ్ , కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఎల్ఓసిలను అందించినట్లు తెలిపారు.

కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ మహారాష్ట్రకు ఈవిఎంల తరలింపు

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (మనం న్యూస్)ః రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్లలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ శుక్రవారం మహారాష్ట్రకు తరలించారు. త్వరలో జరగను న్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎలక్షన్ కమిషన్ సూచనల తో మహారాష్ట్ర లోని నాందేడ్ జిల్లాకు ఈవీఎంలను పంపించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్వయంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ పి యాదిరెడ్డిలు ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. 238 బ్యాలెట్ యూనిట్లు, 238 కంట్రోల్ యూనిట్లు, 71 వీ.వీ ప్యాట్ లను నాందేడ్ నుండి హాజరైన అధికారులకు అప్పగించారు. గత ఎన్నికలలో వినియోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యం త్రాలను ప్రస్తుతం నాందేడ్ కు తరలించగా, నిజామాబాద్ జిల్లాకు ఇటీవలే ఇతర ప్రాంతాల నుండి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూ నిట్లు, వీ.వీ ప్యాట్లు కేటాయించడం జరిగింది. వీటి పనితీరుకు సంబం ధించి ప్రాథమిక పరిశీలన కూడా పూర్తయ్యిందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది సాత్విక్, సంతోష్ తదితరులు ఉన్నారు.

తెయూకు చేరిన టిఎస్ పొలిటికల్ జాక్ బృందం

డిచ్‌పల్లి, ఆగస్టు 4 (మనం న్యూస్):తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ బృందం శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీకి చేరుకుంది. క్షేత్ర సాయి పర్యటనలో భాగంగా ఉత్తర తెలంగాణలో ఉన్న కేయూ, శాత వాహన యూనివర్సిటీ పర్యటన ముగించుకొని మూడవరోజు తెలంగాణ యూనివర్సిటీ కి చేరుకున్నారు. ఈ సందర్భంగా బృందంలోని సభ్యులు యూనివర్సిటీ విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో వివిధ అంశాలపైన చర్చించారు. యూనివర్సిటీ లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో యూనివర్సిటీ విద్యార్థులు ఎన్నికల్లో భాగస్వామ్యం కావాలని, ఓటు ప్రాధాన్యతను ప్రతి గ్రామానికి చేరవేయాలని సూచించారు. టిఎస్‌పి జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహం మాట్లాడుతూ ఇక్కడ చర్చించిన ప్రతి అంశాన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పెట్టి అమలయ్యేంత వరకు విద్యార్థుల పక్షాన ఉస్మానియా యూనివర్సిటీ పెద్ద అన్న లాగా ఉంటామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు అనిల్ మాట్లాడు తూ ముఖ్యంగా ఉన్నత విద్యపైన అభిప్రాయాలను వారి సమస్యల గూర్చి వారి రక్షణ సంబందించిన అంశాలను లేవనేత్తారు. స్టేట్ జనరల్ సెక్రెటరీ బోడ వంశి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థులు చర్చను సమన్వయం చేస్తూ ప్రతి విద్యార్థి ప్రజాస్వామ్యం, ప్రజల శక్తిని, రాజకీయాల్లో అవినీతికి తావులేని ప్రభుత్వాల ఏర్పాటులో యూనివర్సిటీ విద్యార్థులే కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ జేఏసీ చైర్మన్లు, వివిధ సంఘాల విద్యార్థి నేతలు సాయి వర్మ, సాయి కుమార్, నందు, మునిగంటి సంజయ్, రీసర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో పర్యటించిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

బోధన్, ఆగస్టు 04, (మనం న్యూస్) : టిపిసిసి కోశాధికారి, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి శుక్రవారం బోధన్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఏడపల్లి మండలం, ఆచన్ పల్లి, రాకాసిపేట్ , పోస్ట్ ఆఫీస్, సాలూర మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. రెంజల్ గ్రామంలో గంగా మాత రోడ్డు మరమ్మత్తులు చేయించాలని కిసాన్ సెల్ ఆధ్వర్యంలో గత 38 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. రెంజల్ మండలం సాటాపూర్‌లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బోధన్ నియోజకవర్గంలోని వివిధ మండ లాలు మరియు గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయ కులు, కార్యకర్తలు, యువకులు సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కార్యకర్తలతో ముఖా ముఖి కార్యక్రమంలోసుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికి వివరించి రాబోయే ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజక వర్గ నాయ కులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

హరిత తెలంగాణాను ఆవిష్కరించాలి

- డిఆర్డిఏ పిడి చందర్ నాయక్

భీంగల్, ఆగస్టు 4 (మనం న్యూస్) : ప్రతి ఒక్కరు హరితహారం కార్యక్ర మంలో భాగంగా మొక్కలు నాటి హరిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని డిఆర్‌డిఎపిడి గ్రామీణ అభివృద్ధి అధికారి చందర్ నాయక్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలో జరుగుతున్న హరితహారం పనులను ఆయన పర్యవేక్షించినారు. బడా భీంగల్ గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం భీంగల్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, వరా లు తగ్గినందున హరితహారం, ఉపాధి హామీ లేబర్ ను పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీఓ గంగ మోహన్, ఏపీఓ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

తడి-పొడి విధానంపై రైతులకు అవగాహన

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు04(మనం న్యూస్)ః అధిక దిగుబడులు తడి, పొడి సాగు విధానంతో సాధ్యమవుతుందని సిపిఎక్స్ అసోసియేట్‌డే ఐస్ ప్రెసిడెంట్ ఎస్ నర్సింహారెడ్డి, స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గొస్కి యలు అన్నారు. శుక్రవారం అర్వపల్లి మండల పరిధిలోని అడివెంల గ్రామంలో రైతులకు తడి, పొడి విధానంలో వరి సాగుపై కోర్ కార్బన్ ఎక్స్పోల్యూషన్ ప్రైవేట్ లిమిటేడ్ వారి నేతృత్వంలో స్వామి వివేకనందా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నీటి వినియోగం శాతం 17 నుండి 30వరకు తగ్గుతుందని అన్నారు. రైతులు కోఆర్డినేటర్లకు సహకరించి సాగు విధానాన్ని పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో స్వామి వివేకానంద, గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ జీషాన్ అలి, పాండు, యాకూబ్‌నాయక్, పిట్టల జానయ్య, వివిధ మండలాల కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పలువురు నాయకుల పరామర్శ

నాగారం, ఆగస్టు04(మనం న్యూస్)ః మండల కేంద్రానికి చెందిన శీలం రాములు, రామక్క, శ్రీను బుధవారం రాత్రి ఇంటి గోడ కూలి ఒకే కుటుంబానికి ముగ్గురు మృతి చెందారు. వారి భౌతికఖాయాలకు శుక్రవారం పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. ఆనంతరం పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం వారి పిల్లల భవిష్యత్తుకు 50లక్షల రూపాయాలు ఫిక్స్‌డ్ డిపాజిటివ్ చేసి విద్యా భవిష్యత్తుకు ప్రభుత్వమే బాద్యత తీసుకోవాలన్నారు. యుద్ధ ప్రాతిపది కన ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని సూచించారు. ఆనంతరం కుటుం బ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సానుభూతి వ్యక్తం చేసిన వారిలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, కడియం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేసిన ఉద్యోగికి గుర్తింపు ఉంటుంది

నాగారం, ఆగస్టు 4(మనం న్యూస్)ః కష్టపడి పనిచేసిన ఉద్యోగికి ఎల్లప్పుడు గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో తహసిల్దార్ హరిచంద్రప్రసాద్ ఆత్మీయ వీడ్కోల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇంకా ఉన్నత పదువులు పొంది ప్రజలకు మరింత సేవ చేయాలని భగవంతుని కోరుకున్నట్లు తెలి పారు. మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో ఉండి అభివృద్ధి పదం వైపు నడిపించి కృషి చేసినందుకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నూతన తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో జి. శోభారాణి, ఎస్ఐ ముత్తయ్య, ఏవో గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన వైస్ ఎంపీపీ

నాగారం, ఆగస్టు 4(మనం న్యూస్)ః మండల కేంద్రానికి చెందిన శీలం రాములు, రామక్క, శ్రీను బుధవారం రాత్రి గోడ కూలి మృతి చెందగా వారి భౌతికఖాయానికి శుక్రవారం వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల కుటుంబ సభ్యులతో సహా వచ్చి భౌతిఖకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని అంబయ్య గౌడ్, మండల నాయకులు చిప్పలపల్లి సోమయ్య తదితరులు ఉన్నారు.

పగిడిమర్రి రాజు కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేత

జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 4(మనం న్యూస్)ః ప్రజానాణ్యమండలి కళాకారుడు పగిడిమర్రి రాజు ఇటీవల చెరువులో పడి మృతి చెంద డంతో వారి కుటుంబానికి జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మి నర్సయ్య యాదవ్ రూ. 10వేల ఆర్థిక సాయంను కుటుంబ సభ్యులను అందజేశారు. పార్టీ పరంగా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుం టామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, పెద్ది శ్రీనివాస్, కుంభం నాగరాజు, తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, వార్డు సభ్యులు చెనగాని యాగానందం, చింతల దీపికసురేష్, బొబ్బలి లింగమల్లు,

ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ల మార్పులు చేర్పులపై అభ్యంతరాలుంటే చెప్పాలి

● జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : ఎన్నికల ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ల మార్పు, చేర్పులపై అభ్యంతరాలు ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులను కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ కె. సీతారామ రావుతో కలిసి పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో 2వ స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఎన్నికలు సమీపంలో ఉన్నందున ఇదే చివరి సమ్మరీ రివిజన్ ఉంటుందని, అక్టోబర్ 1వ. తేదీ నాటికి 18ఏళ్లు పూర్తి చేసుకుంటున్న యువత ఇప్పుడే ఓటరు జాబితాలో పేరు నమోదుకు దరఖాస్తు చేసుకునేలా చూడాలని పార్టీల ప్రతినిధులకు సూచించారు. డబుల్ ఓటర్లు ఉన్నట్లు లేదా మరణించిన వారి పేర్లు తొలగించాల్సిన ఉందని గమనిస్తే ఫారం-7 ద్వారా దరఖాస్తులు బిఎల్ఓలకు ఇవ్వాల్సిందిగా తెలిపారు. ఆగస్టు 21న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం, ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటని సెప్టెంబర్ 19లోగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం-81లో 259 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అచ్చంపేట నియోజకవర్గం-82లో 265 పోలింగ్ కేంద్రాలు, కొల్లాపూర్ నియోజకవర్గం-85లో 268 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. కొల్లాపూర్‌లో కొత్తగా మరో పోలింగ్ స్టేషన్‌కు ప్రతిపాదనలు వచ్చాయని, ఇంకా ఏమైనా మార్పులు, చేర్పులు లేదా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు అవసరమని భావిస్తే నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏర్పాటు చేసే సమావేశంలో ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1300 ఓటర్లు కలిగి ఉంటారని, 6 నెలల నుండి కొత్త కోటర్లు ఎక్కడైనా పెరిగినట్లు గుర్తిస్తే ప్రతిపాదనలు పెట్టాలన్నారు. ప్రస్తుతం 1300 దాటినవి జిల్లాలో 6 పోలింగ్ కేంద్రాలు గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో నాగర్ కర్నూల్-3, అచ్చంపేటలో-2, కొల్లాపూర్‌లో-1 గుర్తించినట్లు తెలిపారు. 1300లకు మించి కొత్తగా మరో 50-60 ఓటర్లు నమోదు అయితే అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు. తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు పొలిటికల్ పార్టీలు తమ పోలింగ్ బూత్ ఏజెంట్లను నియమించి వారి పేర్లు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామ రావు, ఆర్డీఓలు కె వెంకట్ రెడ్డి, గోపి రామ్, నాగయ్య, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సిపిఐ ఎం. శవ శంకర్, వైఎస్ఆర్‌టిపి మొహ్మద్ హుస్సేన్, లక్ష్మయ్య, టిడిపి బాలకృష్ణ, కాంగ్రెస్ అర్ధం రవి, బిఆర్‌ఎస్ వెంకటయ్య, బిజెపి చందు, బా.స.పసి కళ్యాణ్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకోవాలి

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ ఎం.డి షర్ఫుద్దీన్, స్టాటిస్టికల్ కో-ఆర్డినేటర్ మురళీధర్ రెడ్డిలు ఉపాధ్యాయులకు సూచించారు. తాడూరు మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ మేడిపూర్‌లో ఎఫ్ఎల్ఎన్ మండల శిక్షణా కేంద్రాన్ని వారు శుక్రవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు గణితంపై నిర్వహించే శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాలకు తరగతి వారీగా తెలుగు, ఇంగ్లీష్, గణితం విషయాలకు సంబంధించిన లెసన్ ప్లాన్లను ఆధారంగా చేసుకొని తరగతి గదిలో బోధిస్తూ విద్యార్థులకు ఇచ్చిన వర్క్ బుక్కుల్లో మూలాకనం చేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాటశాలకు ఇచ్చిన ట్యాబ్‌ల సహాయంతో విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఐఎస్ఎంఎస్, యూ డేస్ పల్స్ వెబ్‌సైట్లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ నోడల్ అధికారి తిరుపతయ్య, అసిస్టెంట్ కోర్స్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి జిహెచ్ఎం, రిసోర్స్ పర్సన్స్ అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ

● జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దీన్

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : జిల్లాలోని 67 మద్యం షాపులకు 2023-25 సంవత్సరానికి సం బంధించిన లైసెన్స్ కోసం నోటిఫికేషన్ వి డుదల అయ్యిందని, దరఖాస్తు చేసుకున్న వాటికి ఈ నెల 21న లాటరీ ద్వారా ఎం పిక చేయనున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దీన్ శుక్రవారం తెలిపా రు. నేటి నుండి ఈ నెల 18 వరకు ఉద యం 11 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయా పని దినాల రోజు ల్లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. 18 చివరి తేదీన సా యంత్రం 6గంటల వరకు దరఖాస్తులను స్వీకరణ ఉంటుందన్నారు. దరఖాస్తులను జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని మొదటి అంతస్తులో గల జిల్లా మద్య నిషేదం, ఎక్సైజ్ కార్యాలయం రూం నెం. ఎఫ్ 16, ఎఫ్-17లో అందజేయాలని సూచించారు. ఈ నెల 20న దరఖాస్తులను పరిశీలించి 21న సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కో దుకాణానికి దరఖాస్తు ఫీజు రూ. 2ల క్షలు ఉంటుందన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా, ఎన్ని షాపులైనా తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎస్టీలకు-4, ఎస్సీలకు-9, గౌడ కు లస్తులకు-9 దకాణాలను రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, మిగతా 45 షాపులకు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు దారులు రూ. 2లక్షల డిడిని డిపిఇఓ నాగర్ కర్నూల్ పేరు మీద తీయాలన్నారు. ఈ నెల 21న ఉదయం 11 గంటలకు కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాల కేటాయింపులపై డ్రా ఉంటుందన్నారు. షాప్ నెం-38పై ఒక దరఖాస్తు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.

టిఎంఆర్ యువ సేన ఆధ్వర్యంలో

● దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : టిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో దహన సంస్కారాల కోసం బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలోని 7వ. వార్డుకు చెందిన నందిమల్ల అలివేల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న టిఎంఆర్ యువసేన నాయకులు ఎంపిపి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేఘారెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా పరామర్శించారు. తక్షణ ఆర్థిక సాయంగా రూ. 5వేలు పంపించడంతో బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు టిఎంఆర్ నాయకులు డి శ్రీనివాస్ యాదవ్, నందిపేట తిరుపతయ్య, ఎన్ రఘు, విష్ణువర్ధన్, గొల్ల మనెమ్మ, గొల్ల అలివేల తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతిని తెలిపారు. అలాగే పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో కొత్త కోట గజ్జల రామయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని దహన సంస్కారాల కోసం రూ. 5వేలను తూడి మేఘారెడ్డి తరపున ఉప సర్పంచు సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతిని కుటుంబానికి అందజేశారు. వీరితోపాటు లక్ష్మీకాంతరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కె. వెంకట్రెడ్డి, రాజవర్ధన్, అరవింద్, మైబు తదితరులు ఉన్నారు.

మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : వనపర్తి నియోజకవర్గ ప్రజా నాయకుడు తూడి మేఘారెడ్డి సమక్షంలో వేలాది మంది కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరి హైదరాబాద్ నుండి వచ్చిన తూడి మేఘారెడ్డి బృందం ఆధ్వర్యంలో ఖిల్లా ఘణపురం మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేఘా రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతామని వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి పార్టీలో చేరిన వారందరికీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మధు, శ్రీశైలం, రాములు, మన్నెం, రామచంద్రయ్య, రజిని, దామోదర్, భాస్కర్ రెడ్డి, ఆనంద్, తూడి భాస్కర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మేఘారెడ్డి, రామకృష్ణా, భగవంతు, ఆంజనేయులుతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు.

విమానాశ్రయంలో మేఘారెడ్డికి ఘన స్వాగతం

ప్రజా సమస్యలపై నిత్యం ఆలోచిస్తూ నిరుపేద ప్రజల ఆశాజ్యోతి, వనపర్తి నియోజకవర్గంలో అనతి కాలంలోనే పేరు ప్రఖ్యాతలు గడించిన మేఘారెడ్డికి పార్టీ యువకులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ అధిష్టానం జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఢిల్లీ నుండి వనపర్తికి వస్తున్న సందర్భంగా విమానాశ్రయంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అన్న వెంటనే నేనున్నానంటూ... పలికే అన్న వెంటనే ఉంటూ తన అడుగుజాడల్లో నడిచేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పేందుకు సంతోషంగా ఉందన్నారు.

బిఆర్ఎస్ బిజెపికి ఓటేస్తే గోతిలో పడ్డట్టే

● మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : బిఆర్ఎస్, బిజెపికి ఓటు వేస్తే మనగోతి మనమే తవ్వుకున్నట్లు ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో హాత్ సేహాత్ జోడు పాదయాత్ర అంబేద్కర్ చౌక్ నుండి భగత్ సింగ్ నగర్ 22 వ వార్డు వరకు శుక్రవారం నిర్వహించారు. బాలరాజు నాయుడు, గాంధీల ఆధ్వర్యంలో 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడారు. దళిత, గిరిజనులకు మూడెకరాల భూమి ఇస్తానని, దళితున్ని సిఎం చేస్తానని, పేదలకు డబుల్ బెడ్ రూం హామీ ఊసే ఎత్తడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ అమరవీరుల కుటుంబాలను సాయం అందించడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే మీ అమూల్యమైన ఓటుతో గెలిపించి బిఆర్ఎస్, బిజెపి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పాదయాత్రలో ప్రజలకు వివరించారు. 22, 6, 7వ వార్డుల్లో మాజీ మంత్రి చిన్నారెడ్డి పాదయాత్ర సందర్భంగా నందిమల్ల యాదయ్య కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశవారు. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో బాలరాజు నాయుడు గాంధీ, చింతకాలయ కృష్ణ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, వాజీద్ అలీఖాన్ సమ్మి ముజాత్ బహీద్, బాలపీరు, వడ్డేబాల పీరు, వడ్డేమణ్యం, వడ్డే నరసింహ, కొల్లాపూర్ కృష్ణ, మూవీస్ అలివేలమ్మ, వడ్డే చిన్నమ్మ, కాంతమ్మ, వెంకటమ్మ, దశరథంలు చేరారు. మోడీ ఇంటి పేరు వ్యాఖ్యల నేపథ్యంలో సూరత్ కోర్టు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి మధ్యంతర ఉత్తర్వులు జారీచేసి ఊరట లభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బాణ సంచాల కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీర్లచందర్, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, ఎస్ఎస్ఎల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్‌మియా, వనపర్తి మండల అధ్యక్షులు వెంకట్ నారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, మీడియా కో-ఆర్డినేటర్ డి. వెంకటేష్, ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, మాజీ సర్పంచు సురేష్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధనా కార్యదర్శి నరసింహ, గోపాల్‌పేట ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంటపల్లి రాములు, నాగరాజు, వెంకటేశ్వర రెడ్డి, విజయ్, రవి గంధం లక్ష్మయ్య, మియా అల్తా నసీర్, నాగార్జున, కురటి నరేష్, జి. తిరుపతయ్య, ముఖీద్ బిక్కు మియా, డి. గోపి సాగర్ రాంబాబు, జె లీలావతి, ఇంద్ర, నాగన్న, శివ, కే. శివ, శ్రీనివాసులు, జి రాములు, బషీర్, మోహరాజ్, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు రాములు యాదవ్, గోవర్ధన్, ధర్మారెడ్డి, యాపర్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవస్థల్లో అప్పాయిపల్లి డబుల్ బెడ్‌రూం వాసులు

● బిజెపి రాష్ట్ర నాయకులు కృష్ణ, సబిరెడ్డి వెంకట్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : వనపర్తి రూరల్ మండలం అప్పాయపల్లి శివారులోని డబుల్ బెడ్ రూం వాసులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు కృష్ణ, సబిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. అప్పాయిపల్లి శివారులోని డబుల్ బెడ్ రూం ఇళ్లను వారు శుక్రవారం పరిశీలించారు. వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి అప్పాయిపల్లి శివారులో డబుల్ బెడ్‌రూం ఇళ్లను ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పాయిపల్లి శివారులో ప్రభుత్వం 160 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తే అందులో 30 కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటున్నాయని తెలిపారు. శివారులోని డబుల్ బెడ్ రూం ఇళ్లు వాగుకు పక్కనే ఉండడంతో వర్షాలకు మొదటి ఫ్లోర్‌లోకి నీళ్లు రావడంతో బాధితులు ఇబ్బందులకు గురౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రహరీ సౌకర్యం లేనందున అడవిలోని విషపురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని అన్నారు. అలాగే తాగునీటి పైపులైన్లు, డ్రెయినేజీ లైన్లు ఒకే వరుసలో వేయడం వల్ల తాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారని తెలిపారు. రోడ్ల విస్తరణలో తమ విలువైన కోట్ల రూపాయల ఆస్తి కోల్పోయి డబుల్ బెడ్ రూం పేరుతో అడవిలో వచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రహదారుల విస్తరణ కోసం ప్రభుత్వ నిధులు మంజూరు చేసుకొని నష్టపరిహారం చెల్లించకుండా బాధితులను అడవిలో కట్టిన ఇళ్లకు పంపడం దారుణమన్నారు. వెంటనే మంత్రి, జిల్లా కలెక్టర్ అప్పాయిపల్లి శివారులోని డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించి బాధితులకు వసతులు మెరుగు పర్చాలని కోరారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి డి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎ. సీతారాములు, జిల్లా అధికార ప్రతినిధి బచ్చు రాము, జిల్లా కార్యదర్శి బి పరుశరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాములు, నాయకులు బలేమోని రాములు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ స్వాగత ర్యాలీని జయప్రదం చేయండి

● తూడి మేఘారెడ్డి యువసేన

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : నియోజవర్గ నేత తూడి మేఘారెడ్డి ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం మొదటి సారిగా నియోజకవర్గానికి వస్తున్నందున నిర్వహించున్న స్వాగత ర్యాలీని విజయవంతం చేయాలని తూడి మేఘారెడ్డి యువసేన నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సలికెలాపురం గ్రామం ఖిల్లా ఘనపూర్ మండలం నుండి గోపాల్‌పేట, వనపర్తి, పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల మీదుగా వనపర్తి మండలం సవాయి గూండెం గ్రామంలో ర్యాలీ ముగుస్తుందని తెలిపారు. స్వాగతి ర్యాలీలో కార్లు, బైక్‌లతో ఉదయం 8గంటలకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టిఎంఆర్ యువసేన నాయకులు తెలిపారు.

21న లాటరీ ద్వారా మద్యం దుకాణాల ఎంపిక

● జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ప్రభు కుమార్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 04 (మనం న్యూస్) : జిల్లాలోని మద్యందుకాణాలకు టెండర్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయ్యిందని, జిల్లాలోని మొత్తం 37 ఎ -4 షాపులకు 2023- 25 కు సంబంధించిన లైసెన్స్ కోసం ఈ నెల 21న లాటరీ ద్వారా దుకాణాల ఎంపిన నిర్వహించనున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ప్రభు కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగష్టు 4 నుండి 18వ. తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ఉం టుందన్నారు. స్వీకరించిన దరఖాస్తులను జిల్లా ఐడిఓసిలని మొదటి అంతస్తు రూమ్ నెం. 111లో అందజేయాలన్నారు. ఆగష్టు 20 న దరఖాస్తుల పరిశీలన చేసి 21న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని గ్రౌండ్ ఫ్లోర్, రూమ్ నెం. 3 సమావేశ హాల్‌లో లక్కీ డీప్ ద్వారా షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఒక్కో దుకాణానికి దరఖాస్తు ఫీజు రూ. 2 లక్షలు ఉంటుందన్నారు. రూ.2 లక్షల డిడిని డిపిఇఓ వనపర్తి పేరు మీద తీయాలన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా, ఎన్ని షాపులైన తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని 37 మద్యం దుకాణాలకు ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా దుకాణాల కేటాయింపుపై రిజర్వేషన్లను అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

మాసిపూసి మారేడు కాయ చేయడం కేసీఆర్‌కు అలవాటే

● వంచ వెంకట్ రెడ్డి

బచ్చన్నపేట, ఆగస్టు 04, మనం న్యూస్ : మాటల గారడితో ప్రజలను పక్కదోవ పట్టించి మాసిపూసి మారేడుగాయ చేయడం కేసీఆర్‌కు అలవాటేకదా అని బచ్చన్నపేట కాంగ్రెస్ మండల పార్టి అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ టీపీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి కిసాన్ స్టేట్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డిలతో కలిసి తమ్మడపల్లి గ్రామంలో మాట్లాడుతూ రైతు రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మసి పూసి మారేడు కాయ చేయడం ఆయనకు అలవాటయిందని అన్నారు. ఎలక్షన్స్ దష్టిలో పెట్టుకొని మొదటగా ఆర్టీసీ విషయంలో విలీనం చేయనని మీడియా ముందు కుండబద్దలు కొట్టిన కేసీఆర్ ఇవాళ కేవలం ఎలక్షన్లను దష్టిలో పెట్టుకొని దాన్ని విలీనం చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఇప్పుడు రైతు రుణమాఫీ విషయంలో ఏది క్లారిటీ ఇవ్వకుండా రుణమాఫీ అనిచెప్పడం ప్రజలను అవహేళన చేయడమే, ఎందుకంటే 2018 వరకే లక్ష రుణాలు లక్ష రూపాయలు రుణమాఫీఅని అన్నారు, దాని వడ్డీ అసలంతా య్యిందన్నారు, ఇది ఎట్లా మాఫీ చేస్తారో స్పష్టత ఇవ్వకుండా కేవలం రుణమాఫీ అని చెప్పేసి ప్రజలను వంచించడమే అన్నారు. 2014 లో, 18 లో మీరు బ్యాంకు రుణాలు కట్టొద్దు నేనే మాఫీ చేస్తా అని చెప్పడం వల్ల ఎంతోమంది వాటిని ముట్టుకోలేదని బాధ్యత కేసీఆర్ తీసుకోవాలన్నారు. బీసీ రుణాల పేరుతో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వాళ్లకు, బీసీలలో ఆర్థికంగా ఉన్నవాళ్ళకె ఇవ్వడం సరి కాదన్నారు. ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు అని అని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు స్థానిక రాజు కోడూరి మహాత్మాచారి జిల్లా ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చెరుకూరు శ్రీనివాస్ జిల్లా ఓబీసీ సెక్రెటరీ నర్మెట్ట ఆంజనేయులు గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి మండల ప్రచార కార్యదర్శి జంగిలి స్వామి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రాజేష్ ఖన్నా మండల కార్యదర్శి దాచారం కిష్టయ్య బచ్చన్నపేట టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఆలువల రమేష్ సినియర్ నాయకులు మూల రాజిరెడ్డి దేవి ఎల్లారెడ్డి ఎనుగుల రాంరెడ్డి నక్కవాని గూడెం, గ్రామ శాఖ అధ్యక్షుడు బోధ బట్ల ఐలెయ్య మల్లా సిద్ధులు ఇమ్మడి భూపాల్ రెడ్డి,అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్‌తో చరిత్ర సృష్టించిన

భారత మహిళా ఆర్చర్లు

భారత మహిళా ఆర్చర్లు వరల్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో చరిత్ర సృష్టించారు. బెర్లిన్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ పోటీల్లో ఏ కేటగిరీలోనైనా బంగారు పతకం గెలిచిన మొదటి భారత ఆర్చర్లుగా రికార్డుల్లోకి ఎక్కారు. జ్యోతి సురేఖ వెన్నం, పర్నీత్ కౌర్, అదితీ గోపించంద్ స్వామితో కూడిన మహిళల కాంపౌండ్ ఆర్చరీ బృందం ఫైనల్లో మెక్సికో ఆర్చర్లను ఓడించింది. ఫైనల్ రౌండ్‌లో గురి తప్పకుండా బాణం విసిరిన ఈ ముగ్గురు 235-229తో విజేతగా నిలిచారు. అనంతరం పోడియంపై భారత జాతీయ పతాకాన్ని రెపరెపలాడించారు. 'మాకు చాలా సంతోషంగా ఉంది. మేము ఈ పోటీల్లో భారతదేశానికి మొదటి పతకం అందించాం. టోర్నీ ఆరంభం నుంచి ఫైనల్ ఫైట్ వరకూ మేము ఆటపైనే ఎక్కువ దృష్టి పెట్టాం. కచ్చితంగా పసిడి పతకం గెలుస్తామనే నమ్మకంతో బరిలోకి దిగాం' అని అదితీ తెలిపింది. డిఫెండింగ్ చాంపియన్‌పై భారత మహిళా ఆర్చర్లకు మొదటి రౌండ్‌లోనే బై లభించింది. ఆ తర్వాతి రౌండ్‌లో జ్యోతి సురేఖ, పర్నీత్, అదితీలు చైనీస్ తైపీ, టర్కీకి చెందిన ఆర్చర్లను ఓడించి క్వార్టర్స్‌లో అడుగు పెట్టారు. అయితే.. సెమీస్‌లో వీళ్లకు డిఫెండింగ్ చాంపియన్ కొలంబియా జట్టుతో గట్టి పోటీ ఎదురైంది. హోరాహోరీగా జరిగిన ఆ పోటీలో భారత ఆర్చర్లు 220-216 తో అద్భుత విజయం సాధించారు. ఫైనల్లో కూడా ఈ ముగ్గురు జోరు కొనసాగించి గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ టోర్నీ నుంచి భారత పురుషుల జట్టు ఓటమితో నిష్క్రమించిన విషయం తెలిసిందే. దాంతో, వచ్చే ఏడాది పారిస్ ఆతిథ్యం ఇస్తున్న ఒలింపిక్స్ పోటీలకు అర్హత సాధించలేకపోయింది.

భారత్, వెస్టిండీస్ జట్లకు జరిమానా.. ఎందుకంటే..?

భారత్, వెస్టిండీస్ జట్లకు ఐసీసీ షాకిచ్చింది. తొలి టీ20లో స్లో ఓవర్ రేటు కారణంగా రెండు టీమ్లకు జరిమానా విధించింది. బ్రియాన్ లారా స్టేడియంలో నిన్న జరిగిన మొదటి టీ20లో టీమిండియా, విండీస్ నిర్ణీత సమయంలో ఓవర్ల కోటా పూర్తి చేయలేకపోయాయి. ఈ విషయాన్ని మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ఐసీసీ దృష్టికి తీసుకెళ్లాడు. అంతే కాదు భారత కెప్టెన్ హార్దిక్ పాండ్యా, విండీస్ సారథి రొవ్మన్ పావెల్ తమ తప్పును అంగీకరించారు. దాంతో, ఒక్క ఓవర్ ఆలస్యంగా వేసిన భారత్కు మ్యాచ్ ఫీజులో 5 శాతం, రెండు ఓవర్లు ఆలస్యంగా వేసిన కరీబియన్ జట్టుకు 10 శాతం కోత పడింది. నిన్నటి విజయంతో ఆతిథ్య విండీస్ ఐదు టీ20ల సిరీస్లో1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. వన్డే సిరీస్లో దుమ్ము రేపిన హార్దిక్ పాండ్యా సారథ్యంలోని భారత జట్టు టీ20 సిరీసును ఓటమితో ఆరంభించింది. టాస్ గెలిచి మొదట ఆడిన విండీస్ 6 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. కెప్టెన్ పావెల్(48), నికోలస్ పూరన్(41) దంచి కొట్టారు. 150 టార్గెట్‌తో బ్యాటింగుకు దిగిన భారత్ అనూహ్యంగా 4 పరగులు తేడాతో ఓడిపోయింది. తిలక్ వర్మ(39) అరంగేట్రంలోనే అద్భుత ఇన్నింగ్స్ ఆడినా.. స్టార్ ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్(21), సంజూ శాంసన్(12) తీవ్రంగా నిరాశపరిచారు. అయితే.. ఆఖరి ఓవర్లో 10 పరుగులు అవసరం కాగా.. షెపర్డ్ కేవలం 6 రన్స్ ఇచ్చాడంతో. దాంతో, పావెల్ సేన విజయం సాధించింది. రెండో టీ20 గయానాలోని ప్రొవిడెన్స్ స్టేడియంలో ఆగస్టు 6న జరుగనుంది.

భారత్‌తో టీ20 సిరీస్..

- యువ లెగ్ స్పిన్నర్, ఆల్‌రౌండర్‌కు చోటిచ్చిన ఐర్లాండ్

భారత్తో టీ20 సిరీస్‌కు ఐర్లాండ్ సిద్ధమవుతోంది. ఈ దేశ క్రికెట్ బోర్డు 15మందితో కూడిన స్క్వాడును ప్రకటించింది. మణికట్టు గాయం నుంచి కోలుకున్న లెగ్ స్పిన్నర్ గరెత్ డెలాని, ఆల్‌రౌండర్ ఫియోన్ హ్యాండ్‌లను సెలెక్టర్లు ఎంపిక చేశారు. టీ20 వరల్ కప్ పోటీలకు అర్హత సాధించిన తర్వాత ఐర్లాండ్ ఆడుతున్న తొలి సిరీస్ ఇదే కావడం విశేషం.'పొట్టి ప్రపంచ కప్ సన్నాహకాల్లో ఉన్న మాకు ఇది తొలి సిరీస్. మెగా టోర్నీ సమయానికి మేము 15 టీ20లు ఆడుతాం. అందుకని ప్రతి మ్యాచును సీరియస్‌గా తీసుకుంటాం. జట్టులో అవసరమైన మార్పులు, మెరుగుపడాల్సిన అంశాలపై దృష్టి సారించాలని అనుకుంటున్నాం' అని ఐర్లాండ్ సెలెక్టర్ ఆండ్రూ వైట్ ఓ ప్రకటనలో తెలిపాడు.

ఐర్లాండ్ స్క్వాడ్ : పాల్ స్టిర్లింగ్(కెప్టెన్), ఆండ్రూ బల్బిర్నీ, మార్క్ అడెయర్, రాస్ అడెర్, కర్టిస్ చాంఫర్, గరెత్ డెలాని, జార్జ్ డాక్రెల్, ఫియోన్ హ్యాండ్, జోష్ లిటిల్, బ్యారీ మెక్కార్తీ, హ్యారీ టెక్టర్, లొర్కాన్ టక్కర్, థియో వాన్ వొర్కమ్, బెన్ వైట్, క్రేగ్ యంగ్.

ఆగస్టు 1న భారత్, ఐర్లాండ్ మధ్య మూడు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈమధ్యే ఫిట్‌నెస్ సాధించిన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌తో పునరాగమనం చేస్తున్నాడు. దాదాపు ఏడాది తర్వాత అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న ఈ యార్కర్ కింగ్ ఐర్లాండ్ పర్యటనలో భారత జట్టును నడిపించనున్నాడు. నిరుడు ఆసియా కప్‌లో వెన్నెముక గాయం తిరగబెట్టడంతో బుమ్రా ఆటకు దూరమయ్యాడు. న్యూజిలాండ్‌లో సర్జరీ చేయించుకున్న అతను బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో కోలుకున్నాడు. ఫిట్‌నెస్ కోసం రోజుకు గంటల కొద్దీ బౌలింగ్ ప్రాక్టీస్ చేశాడు. వన్డే వరల్ కప్‌లోపు బుమ్రా రాటుదేలడం కోసం బీసీసీఐ ఈ సిరస్ ప్లాన్ చేసింది. ఇప్పటికే అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్టర్లు టీమిండియా స్క్వాడును ప్రకటించారు.

20 ఏండ్లకుపైగా జర్నీ..

త్రిషలా నిలదొక్కుకోవడం చాలా కష్టం : ఖుష్బూ సుందర్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో లీడింగ్ హీరోయిన్‌గా రెండు దశాబ్దాలకుపైగా సక్సెస్‌ఫుల్‌గా కెరీర్ సాగించడం అంత చిన్న విషయం ఏం కాదు. అలాంటి అరుదైన ట్రాంపై వెళ్తోంది చెన్నై చంద్రం త్రిష . తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ రెండు దశాబ్దాలకుపైగా మూవీ లవర్సును ఫిదా చేస్తోంది. త్రిష ప్రయాణంపై నటి ఖుష్బూ సుందర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారాయి. ఓ చిట్ చాట్లో ఖుష్బూ మాట్లాడుతూ.. నటీమణులు 20 ఏండ్లుగా పరిశ్రమలో నిలదొక్కుకోవడం చాలా కష్టం. కానీ త్రిష 20ఏళ్లకుపైగా లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతూ నంబర్వన్ నటిగా నిలబడింది. త్రిష మేల్ సూపర్ స్టార్ లాగా క్రౌడ్ పుల్లర్.. అంటూ కితాబిచ్చింది ఖుష్బూ సుందర్. అలనాటి అందాల తార ఖుష్బూ ఇలా త్రిషను ఆకాశానికెత్తేస్తూ చేసిన కామెంట్స్ ఇప్పుడు ట్రెండింగ్ అవుతున్నాయి.

ఈ ఏడాది మణిరత్నం భారీ మల్టీస్టారర్ పొన్నియన్ సెల్వన్-2తో మంచి సక్సెస్ అందుకుంది త్రిష. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీయెస్ట్ హీరోయిన్‌గా మారిపోయింది. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి విజయ్‌తో కలిసి నటిస్తున్న లియో. మరోవైపు మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ నటిస్తోన్న రామ్.. పార్టు 1 ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

త్రిష తమిళంలో ది రోడ్, సథురంగ వెట్టై 2 సినిమాలు ఏచస్తోంది. అంతేకాకుండా లోకనాయకుడు కమల్ హాసన్-మణిరత్నం కాంబినేషన్లో రాబోతున్న కమల్ హాసన్ 234లో త్రిష ఫైనల్ అయినట్టు ఇన్‌సైడ్ టాక్. అజిత్ కుమార్, మగిజ్ తిరుమేని కాంబోలో వస్తున్న విదాముయార్చిలో కూడా త్రిష పేరునే పరిశీలిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీనిపై రానున్న రోజుల్లో క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది.

మాళవిక మోహనన్ సోయగానికి నెటిజన్లు ఫిదా..

మంత్రముగ్ధులను చేసే అందం, క్యూట్ క్యూట్ ఎక్స్ ప్రెషన్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేసే భామలు ఇండస్ట్రీలో చాలా మందే ఉన్నారు. ఈ జాబితాలో టాప్ ప్లేస్లో ఉంటుంది మలబార్ సోయగం మాళవిక మోహ నన్. పొట్టి డ్రెస్లో, చీరకట్టులో, ట్రెండీ కాస్ట్యూమ్‌లో.. ఇలా ఏ లుక్లోనైనా అందరినీ ఇంప్రెస్ చేయాలంటే మాళవిక తర్వాతే ఎవరైనా అని ఆమె సోషల్ మీడియా ఫాలోయింగ్ చూస్తే తెలిసిపోతుంది. విజయ్ నటించిన మాస్టర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. తమిళం, మలయాళం, హిందీతోపాటు తెలుగులో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న మాళవిక మోహనన్ నెట్టింట పోస్ట్ పెట్టిందంటే చాలు.. నెటిజన్లు నిద్రపోవడం కష్టమే. ఎప్పటికప్పుడూ మెస్మిరైజింగ్ లుక్‌తో మెరిసిపోతూ.. అందరినీ ఫిదా చేస్తున్న మాళవిక మోహనన్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా నెటిజన్లు, మూవీ లవర్స్, ఫాలోవర్లు, అభిమానులు మలబార్ భామకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా క్వీన్, అందాల మల్లు కుట్టీకి పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ ఫొటోలు, వీడియోలను షేర్ చేస్తున్నారు నెటిజన్లు. బర్త్ డే విషెస్ అందిస్తూ తంగలాన్ నుంచి మాళ వికా మోహనన్ లుక్ విడుదల చేశారు. మాళవిక ఇదివరకెన్నడూ చూడని విధంగా డీగ్లామరైజ్‌డ్‌గా కనిపించబోతున్నట్టు స్టన్నింగ్ స్టిల్‌తో క్లారిటీ ఇచ్చేశాడు.

మనం సినిమా

manamcinema

షాకింగ్ లుక్‌లో మోహన్ లాల్ భారీ చిత్రం ఫస్ట్ లుక్

మోలీవుడ్ సినిమా మెగాస్టార్ మోహన్ లాల్ హీరోగా ఇప్పుడు పలు భారీ చిత్రాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రాల్లో తన స్వీయ దర్శకత్వంలో ప్లాన్ చేస్తున్న బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌నే బరోజ్. మరి ఈ చిత్రం నుంచి మేకర్స్ ఓ సాలిడ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. మరి ఇందులో అయితే మోహన్‌లాల్ ఊహించని లుక్‌లో గుండుతో ఓ రాజ సింహాసనం మీద కూర్చుని కనిపిస్తున్నారు. ఇది మాత్రం ఊహించనిది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి బరోజ్ అనే టైటిల్ ని కూడా దీనితోనే అనౌన్స్ చేయగా ఈ భారీ చిత్రం పాన్ ఇండియా లెవెల్లో అందులోని 3డి లో రిలీజ్ చేస్తున్నట్టుగా ప్లాన్ చేస్తున్నారని కన్ఫర్మ్ అయ్యింది. అయితే ఈ చిత్రం డి గామా నిధి సంరక్షకుడు జీవిత చరిత్ర ఆధారంగా అయితే తెర కెక్కిస్తుండగా ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేసే ప్లాన్ చేస్తున్నారు.



అంచనాలకు మించి గేమ్ ఛేంజర్..

కియారా అద్వానీ కామెంట్స్ వైరల్

బాలీవుడ్ భామ కియారా అద్వానీ ప్రస్తుతం తెలుగులో రాంచరణ్‌తో గేమ్ ఛేంజర్‌లో నటిస్తోన్న విషయం తెలిసిందే. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి కియారా అద్వానీ ఇటీవలే ఓ ఇంట్రెస్టింగ్ చెప్పి.. మూవీ లవర్స్‌లో జోష్ నింపింది. టీం అంతా కలిసి ఈ సినిమాను రెండేళ్ల నుంచి షూట్ చేస్తుంది. 2023 చివరికల్లా సినిమా పూర్తవుతుందని చిత్రయూనిట్ ఆశిస్తోంది. రాంచరణ్ తనకు ప్రియమైన స్నేహితుడని, శంకర్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పింది. గేమ్ ఛేంజర్ చాలా బాగా డిజైన్ చేశారు. ఈ సినిమా కోసం నా వేళ్లు వంకర పోయాయంటే అర్థం చేసుకోండి. ప్రతీ ఒక్కరి అంచనాలకు మించి సినిమా ఉంటుంది. మేమంతా అహర్నిశలు చెమటోడ్చి పని చేశామంటూ చెప్పుకొచ్చింది. ఈ ఒక్క అప్‌డేట్‌తో సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు బొనాంజా గిఫ్ట్ అందబోతుందని క్లారిటీ ఇచ్చేసింది కియారా అద్వానీ. రాంచరణ్ 15 ప్రాజెక్టుగా వస్తోన్న గేమ్ ఛేంజర్ ఫస్ట్ లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్లో తెరకెక్కుతున్న గేమ్ ఛేంజర్లో బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్ విలన్‌గా నటిస్తుండగా.. రాజోలు బ్యూటీ అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఎస్జే సూర్య, శ్రీకాంత్, సముద్రఖని, నవీన్ చంద్ర, జయరాయ్, సునీల్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యాన్ప దిల్ రాజు అత్యంత భారీ బడ్జెట్తో తెరకెక్కిస్తున్నారు. గేమ్ ఛేంజర్ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.